



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు






సంపుటి : 11 సంచిక :62 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం గురువారం 7 నవంబర్ 2024 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE :62 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM THU 7 NOVEMBER 2024 PRICE : 5/- RS

*Simultaneously Published form Visakhapatnam, Kakinada, Ongole Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur*


# ఏపీ డ్రోన్ పాలసీకి కేబినెట్ ఆమోదం...

## రూ.1000 కోట్ల పెట్టుబడులు, రూ.3 వేల కోట్ల రాబడే లక్ష్యం

- సీఎం చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ సమావేశం
- మీడియాకు వివరాలు తెలిపిన మంత్రి పార్థసారథి
- వరల్డ్ డ్రోన్ డెస్టినేషన్ గా ఏపీ... డ్రోన్ హబ్ గా ఓర్వకల్లు
- రూ.3 వేల కోట్ల రాబడే లక్ష్యంగా చర్యలు






**పెన్ పవర్ డెస్క్:**ఏపీ సీఎం చంద్రబాబు అధ్యక్షతన నేడు రాష్ట్ర కేబినెట్ సమావేశం జరిగింది. కేబినెట్ సమావేశం ముగిసిన అనంతరం, మంత్రి పార్థసారథి మీడియా సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. ఏపీ డ్రోన్ పాలసీకి కేబినెట్ ఆమోదం తెలిపిందని అన్నారు. రూ.1000 కోట్ల పెట్టుబడుల సాధనే లక్ష్యంగా డ్రోన్ పాలసీకి రూపకల్పన చేసినట్టు తెలిపారు. డ్రోన్ రంగంలో రూ.3 వేల కోట్ల రాబడి సాధ్యమవుతుందని, 40 వేల ఉద్యోగాల కల్పన జరుగుతుందని భావిస్తున్నామని పేర్కొన్నారు. ప్రపంచ డ్రోన్ గమ్యస్థానంగా ఏపీ... డ్రోన్ హబ్ గా ఓర్వకల్లును తీర్చిదిద్దుతామని మంత్రి పార్థసారథి వివరించారు. 300 ఎకరాల్లో డ్రోన్ తయారీ, టెస్టింగ్, ఆర్ అండ్ డి ఫెసిలిటీ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని... రాష్ట్రంలో 50 డ్రోన్ నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఏపీలో 20 రిమోట్ పైలట్ ట్రైనింగ్ కేంద్రాలు నెలకొల్పుతామని, 25 వేల మందికి డ్రోన్ పైలెట్లుగా శిక్షణ ఇస్తామని చెప్పారు. డ్రోన్ రంగంలో పరిశోధన చేసే విద్యాసంస్థలకు రూ.20 లక్షల ప్రోత్సాహకం అందిస్తామని మంత్రి వివరించారు. ఇక, 2014-18 మధ్య నీరు-చెట్టు పెండింగ్ బిల్లుల చెల్లింపులకు ఆమోదం లభించిందని వెల్లడించారు. ఈ కేబినెట్ సమావేశంలోనే ఏపీ డేటా సెంటర్ పాలసీ 4.0ని కూడా ఆమోదించారని తెలిపారు. డేటా సెంటర్లు అనేది అతి పెద్ద మార్కెట్ గా ఉందని... ముంబయి, చెన్నై, హైదరాబాద్ వంటి నగరాల్లో డేటా సెంటర్లు నెలకొల్పుతున్నారని... హైదరాబాద్ కంటే భూముల విలువ చౌకగా ఉన్నప్పటికీ పెట్టుబడిదారులు మన రాష్ట్రానికి రావడంలేదని మంత్రి పేర్కొన్నారు. ఈ మార్కెట్ ను దృష్టిలో ఉంచుకుని ఏపీ డేటా సెంటర్ పాలసీ 4.0కి ఆమోదం తెలిపినట్టు స్పష్టం చేశారు.

# ట్రంప్ గెలిచేశాడు.. 47వ అమెరికా అధ్యక్షుడిగా ఎన్నిక

- అమెరికన్లకు స్వర్ణ యుగం రాబోతోంది.. విజయంపై ట్రంప్ ఫస్ట్ రియాక్షన్
- ఆ రోజు దేవుడు నన్ను కాపాడింది ఇందుకే.. విజయోత్సవ ప్రసంగంలో ట్రంప్ భావోద్వేగం
- అమెరికా రాజకీయాల్లో కొత్త స్టార్ ఎలన్ మస్క్.. నా గెలుపులో అతడిదే కీ రోల్: ట్రంప్





- అమెరికాకు మంచి రోజులు వచ్చాయంటూ ట్రంప్ వ్యాఖ్య
- ఫ్లోరిడాలోని తన పామ్ బీచ్ లో ప్రసంగించిన కాబోయే అధ్యక్షుడు
- అందరికీ ధన్యవాదాలు అంటూ స్పీచ్ ప్రారంభించిన ట్రంప్
- గెలుపు తర్వాత ట్రంప్ తొలి ప్రసంగం... ఐ లవ్యూ అంటూ ఎలాన్ మస్క్ పై ప్రశంసల జల్లు
- అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ విజయం
- తన గెలుపులో మస్క్ దే కీలకపాత్ర అన్న ట్రంప్
- మస్క్ వంటి జీనియస్ లు అమెరికాకు అవసరమని వ్యాఖ్య

**పెన్ పవర్ డెస్క్:**అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ నుంచి పోటీ చేసిన డోనాల్డ్ ట్రంప్ గెలిచేశాడు.. కమలా హారిస్ ను చిత్తు చేసి.. రెండో సారి అధ్యక్ష పీఠం ఎక్కనున్నాడు ట్రంప్. అమెరికాకు 47వ అధ్యక్షుడిగా త్వరలో బాధ్యతలు స్వీకరించనున్నాడు ట్రంప్.అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ 277 సీట్లలో విజయం సాధించగా.. కమలా హారిస్ 226 సీట్లలో గెలుపొందారు. మ్యాజిక్ ఫిగర్ 270. మొత్తం స్థానాలు 538.. ఇంకా 35 స్థానాల్లో ఫలితాలను ప్రకటించాల్సి ఉంది. ఇప్పటి వరకు ప్రకటించిన రిజల్ట్స్ తోనే.. ట్రంప్ మ్యాజిక్ ఫిగర్ దాటి.. అదనంగా ఏడు స్థానాల్లో గెలుపొందాడు. ట్రంప్ గెలుపుతో రిపబ్లికన్ పార్టీలో సంబరాలు అంబరాన్ని అంటాయి. గతం కంటే భిన్నంగా ఈసారి అమెరికా అధ్యక్ష ఎన్నికలు చాలా హోరాహోరీగా సాగాయి. రెండోసారి అధ్యక్ష పీఠంపై

వివరాలు 2లో..

# కడప జిల్లా ఎస్పీపై బదిలీ వేటు



- పవన్, లోకేశ్, అనితలపై వర్రా రవీంద్రారెడ్డి అసభ్యకర పోస్టులు
- రవీంద్రారెడ్డిపై చర్యలు తీసుకోకపోవడంపై ప్రభుత్వం ఆగ్రహం
- కడప జిల్లాలో సీఐ సస్పెన్షన్

**పెన్ పవర్ డెస్క్:**కడప జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజుపై ఏపీ ప్ర భుత్వం బదిలీ వేటు వేసింది. సోషల్ మీడి యాలో వైసీపీ నేత వర్రా రవీంద్రారెడ్డి చేసిన పోస్టులపై

వివరాలు 2లో..

# మాజీ ఎంపీ నందిగం సురేశ్ కు హైకోర్టులో ఎదురుదెబ్బ



- 2020లో వెలగపూడిలో రెండు సామాజికవర్గాల మధ్య ఘర్షణ
- ఈ ఘటనలో మరియమ్మ అనే మహిళ మృతి
- సురేశ్ ను 78వ నిందితుడిగా చేర్చిన పోలీసులు
- బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించిన నందిగం సురేశ్
- బెయిల్ పిటిషన్ ను కొట్టివేసిన హైకోర్టు

వివరాలు 2లో..

# అమెరికా ఉపాధ్యక్షుడు ఆంధ్ర అల్లుడే!

- అమెరికా ఉపాధ్యక్ష అభ్యర్థి జేడీ వాన్స్ భార్య ఉష తెలుగు సంతతి మహిళ
- ఉషా చిలుకూరికి విశాఖ వాసులతో బంధుత్వం
- ప్రొఫెసర్ శాంతమ్మకు ఉష మనవరాలి వరుస



**పెన్ పవర్ డెస్క్:**అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ విజయం దాదాపు ఖరారైంది. దాంతో రెండోసారి అగ్రరాజ్యం అధ్యక్షుడిగా ట్రంప్ బాధ్యతలు చేపట్టనున్నారు. ఇక రిపబ్లికన్ పార్టీ తమ ఉపాధ్యక్షుడిగా జేడీ వాన్స్‌ను ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. ఇక తాజాగా విజయోత్సవ ప్రసంగంలోనూ ట్రంప్.. వాన్స్‌ను ప్రశంసలతో ముంచెత్తారు కూడా. అయితే, ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ తెలుగింటి అల్లుడు. ఆయన భార్య ఉష తెలుగు సంతతికి చెందిన వారు. ఉషా చిలుకూరి విశాఖపట్నం వాసులకు బంధువు అవుతారు. గతేడాది వరకూ విశాఖలోని ఆంధ్ర యూనివర్సిటీ ప్రొఫెసర్‌గా పనిచేసిన శాంతమ్మ మనుమరాలు ఉషా చిలుకూరి. దీంతో ఆంధ్ర అల్లుడు అమెరికా ఉపాధ్యక్షుడు కానున్నారు.

వివరాలు 2లో..

# వైసీపీ కార్యకర్త రవీంద్రారెడ్డిని అదుపులోకి తీసుకుని వదిలేసిన పోలీసులు...

## సీఎం చంద్రబాబు ఫైర్

- 41-ఏ కింద నోటీసులు ఇచ్చి బుధవారం తెల్లవారుజామున పంపించిన పోలీసులు
- మరో కేసు విషయమై ఇంటికి వెళ్లగా రవీంద్రారెడ్డి పరారైనట్టు గుర్తింపు
- పోలీసుల తీరుపై ముఖ్యమంత్రితో పాటు డీజీపీ ద్వారకా తిరుమల రావు ఆగ్రహం
- గతంలో చంద్రబాబు, పవన్, లోకేశ్‌పై అసభ్యకరమైన పోస్టులు పెట్టిన వర్రా

**పెన్ పవర్ డెస్క్:** వైఎస్సార్‌సీపీ అధికారంలో ఉన్న సమ యంలో నాటి విపక్ష నాయకులు చంద్రబాబు, పవన్ కల్యాణ్‌తో పాటు లోకేశ్, వంగలపూడి అనితలపై సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టులు

వివరాలు 2లో..



# వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా అప్పలనాయుడు పేరును ప్రకటించిన జగన్

- విజయనగరం జిల్లా నేతలతో జగన్ భేటీ
- సమావేశంలో అప్పలనాయుడు పేరు ప్రకటించిన జగన్
- అప్పలనాయుడు అనుభవం ఉన్న నాయకుడన్న వైసీపీ అధినేత

**పెన్ పవర్ డెస్క్:**విజయనగరం జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనా యుడు పేరును వైసీపీ అధినేత జగన్ ప్రకటించారు. విజయ నగరం జిల్లా పార్టీ నేతలతో జగన్ ఈరోజు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలోనే అప్పలనాయుడు పేరును ప్రకటించారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ...

వివరాలు 2లో..



# మంత్రి నారా లోకేశ్ ను అభినందించిన ఇతర మంత్రులు

### ఇటీవల అమెరికాలో లోకేశ్ పర్యటన

### లోకేశ్ టూర్ గ్రాండ్ సక్సెస్ అయిందన్న మంత్రులు

### లోకేశ్ అలుపెరుగని కృషి చేశారని కితాబు

**పెన్ పవర్ డెస్క్:**ఏపీ మంత్రి నారా లోకేశ్ కు ఇవాళ ఇతర మంత్రులు అభి నందనలు తెలియజేశారు. ఏపీ కేబినెట్ మంత్రులు ఉం డవల్లిలోని లోకేశ్ నివాసానికి వచ్చారు. లోకేశ్ ను కలిసి పుష్పగుచ్ఛం అందించారు. అమెరికాలో వారం రోజుల పాటు సాగించిన పెట్టుబడుల యాత్రను లోకేశ్ గ్రాండ్ సక్సెస్ చేశారని మంత్రులు కొనియాడారు. ఏపీకి పెట్టుబడులు రాబట్టేందుకు, పారిశ్రామికవేత్తల్లో



వివరాలు 2లో..

# ఎల్ఎంవీ డ్రైవింగ్ లైసెన్స్ కలిగిన వారికి సుప్రీంకోర్టులో భారీ ఊరట



- 7,500 కేజీల లోపున్న రవాణా వాహనాలను ఎల్ఎంవీ లైసెన్స్ హోల్డర్లు నడపొచ్చన్న సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసం
- వారు వాహనాలు నడపడానికి, రోడ్డు ప్రమాదాలకు సంబంధం లేదన్న ధర్మాసనం
- మోటారు వాహనాల చట్టం 1988లో పేర్కొన్న నియమాలు దీనికి వర్తించవని స్పష్టీకరణ

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# 1931 జనాభా లెక్కలేనా..

దేశంలో సామాజిక, ఆర్థిక సమానత్వం సాధించాలన్నా.. వెనుకబడిన వర్గాలు ముందుకు వెళ్లాలన్నా.. కులగణన ఒకటే మందు అని చాలా మంది నమ్ముతున్నారు. జమానా లెక్కలు కాకుండా లేటెస్ట్ సెన్సెస్ తోనే అసలైన పేదల గుర్తింపు సాధ్యమవుతుందన్నారు. ఈ విషయంలో తెలంగాణ ప్రభుత్వం చేయబోతున్న సర్వే దేశానికే రోల్ మోడల్ గా ఉంటుందంటున్నారుబీసీలకు రిజర్వేషన్లు, వారి జనగణన ఇష్యూ దేశవ్యాప్తంగా మరోసారి హాట్ టాపిక్ అవుతోంది. దేశంలో బీసీల జనాభా లెక్కలు తీయాలన్న డిమాండ్లు ఈనాటివి కావు. అయితే కేంద్రంలోని మోడీ ప్రభుత్వం మాత్రం ఈ లెక్కలు తీసేందుకు ముందుకు రావడం లేదంటున్నాయి విపక్షాలు. అసలు బీసీల్లో ఏయే కులాల్లో ఎంత మంది ఉన్నారన్న విషయం తెలిస్తే వారి సమగ్ర సంక్షేమానికి వీలవుతుందని బీసీ సంఘాల ఆలోచన. అందుకోసం బీసీ జనగణన ఒక్కటే మార్గమంటున్నారు.దేశ జనాభాలో ఎక్కువ శాతం బీసీలే ఉన్నారు. బీసీల సంఖ్య 70 కోట్ల ఉన్నట్లు ఓ అంచనా ఉంది. ఆ లెక్కన ఇది 56 శాతం. 90 ఏళ్ల నాటి డేటా ఆధారంగానే ఇప్పటికీ బీసీ రిజర్వేషన్లు కొనసాగుతున్నాయంటున్నారు. పదేళ్లకోసారి దేశంలో జనాభాను లెక్కిస్తున్నా.. అందులో దళితులు, గిరిజనుల సంఖ్యపై మాత్రమే స్పష్టమైన సమాచారాన్ని సేకరిస్తున్నారు. అయితే జనాభాలో ఓబీసీతో పాటు ఏ ఏ కులాల వారు ఎంతమంది ఉన్నారన్న సమగ్ర సమాచారం సేకరించడం లేదు. దేశంలో 1931లో చేసిన జనాభా లెక్కలే సంపూర్ణంగా కులగణనలతో చేసిన సమగ్ర లెక్కలుగా ఉన్నాయంటున్నారు.ఇప్పటికీ అవే ఆధారంగా మారాయి. 1979లో బీపీ మండల్ నేతృత్వంలో రెండో బీసీ కమిషన్ ను ఏర్పాటు చేశారు. ఈ కమిషన్ బీసీల జనాభాను 52 శాతంగా లెక్కగట్టి వీరికి విద్య, ఉద్యోగాల్లో 27 శాతం రిజర్వేషన్లు కల్పించాలని 1980లో రిపోర్ట్ ఇచ్చింది. ఈ సిఫార్సులు 1992 నుంచి అమల్లోకి వచ్చాయి. దేశంలో 3,743 కులాలను బీసీలుగా మండల్ కమిషన్ తేల్చింది. అయితే కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ లిస్టులో 2,479 కులాలు మాత్రమే ఉన్నాయి. సర్వే చేస్తేనే బీసీల్లో ఉన్న కులాల లెక్క తేలే ఛాన్స్ ఉందంటున్నారు.2017లో జస్టిస్ రోహిణి నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక కమిషన్ ను నియమించింది. ఓబీసీ జాబితాను వర్గీకరించడం ఈ కమిషన్ పని. ఇప్పటికి ఈ కమిషన్ గడువును 13సార్లు పొడగించారు. ప్రస్తుతం బీసీల జనగణనపై కాంగ్రెస్, జేడీయూ, సమాజ్ వాదీ సహా మరికొన్ని పార్టీలు అగ్రెసివ్ గా వెళు న్నాయి. వీలైన ప్రతిసారీ మోడీ సర్కార్ పై ఒత్తిడి పెంచుతున్నాయి. బీసీ కుల గణనతో చాలా లాభాలు ఉన్నాయని బీసీ సంఘాలు, విపక్షాలు అంటున్నాయి. వెనుకబడిన మెజార్టీ ప్రజలకు ప్రభుత్వ పథకాలు సమర్థంగా అమలు చేయడం, జనాభాకు తగ్గట్లుగా విద్యా, ఉద్యోగాల్లో తగినంత ప్రాతినిథ్యం దొరకడం, బీసీల్లోని పేదలకు రిలీఫ్ లభిస్తుందని అంటున్నారు.సీన్ కట్ చేస్తే బీసీల లెక్కలు తీసేందుకు మోడీ ప్రభుత్వం ఎందుకు వెనకడుగు వేస్తోందన్న ప్రశ్నలు వస్తున్నాయి. కులగణనపై సుప్రీంకోర్టు అడిగిన ప్రశ్నకు కేంద్ర ప్రభుత్వం కులాల వారీగా వెనుకబడిన తరగతుల జనగణన చేపట్టడం పాలనాపరంగా కష్టమని తెలిపింది. అయితే దీన్ని విపక్షాలు, బీసీ సంఘాలు తప్పు బట్టాయి. బీసీ కులాల వారీ లెక్కలు తీస్తే అందరికీ రిజర్వేషన్లు కల్పించడం కష్టమన్న ఆలోచనతో ఉన్నారా అన్న డౌట్లు వస్తున్నాయి. ఇప్పటికే రిజర్వేషన్ల కోటా 50 శాతం దాటొద్దని సుప్రీం తీర్పు ఉంది. ఆ లెక్కన చూసినా ఈ సబ్జెక్ట్ ముట్టుకుంటే మొదటికే ఇబ్బంది వస్తుందన్న ఆలోచనతో కేంద్ర ప్రభుత్వం ఉందా అన్నది కీలకంగా మారింది.నిజానికి 2010లో యూపీఏ అధికారంలో ఉన్నప్పుడు.. ఇదే బీజేపీ నాయకులు.. బీసీ కులాల వారిగా లెక్కలు తీయాలని పార్లమెంటులో డిమాండ్ చేశారు. ఇప్పుడు అదే బీజేపీ కేంద్రంలో అధికారంలో ఉంది. అటు బీసీల కులాల వారీ జనాభా లెక్కలు తీయడంతో పాటే పార్లమెంట్ లో బీసీ బిల్లు పెట్టి చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలని ఆర్.కృష్ణయ్య వంటి నేతలు డిమాండ్ చేస్తున్నారు. లోకల్ బాడీ ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు తేలాలంటే, బీసీల లెక్కలు తప్పనిసరిగా ఉండాలని గతంలో సుప్రీం ఆదేశించింది. లేకపోతే రిజర్వేషన్లు లేకుండానే ఎన్నికలు జరపాలని గతంలో తీర్పు ఇచ్చింది. దీంతో చాలా రాష్ట్రాల్లో కన్ఫ్యూజన్ మొదలైంది. కొన్ని రాష్ట్రాలు సొంతంగా బీసీల లెక్కలు తీసే పనిలో పడ్డాయి. ఇక తెలంగాణలో ప్రతి ఇంటిలోని కుటుంబ సభ్యులను సర్వే చేసేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. ఆయా ప్రాంతాలలోని జనాభాను బట్టి అక్కడ సిబ్బందిని నియమించారు. ఎన్యూమరేటర్ రోజువారీగా తనకిచ్చిన షెడ్యూల్ ప్రకారం సర్వే పూర్తయ్యే వరకు పనిచేస్తారు. నేటి నుంచి జరిగే ఈ సర్వేలో ప్రతి కుటుంబ యజమానిని నేరుగా ఎన్యూమరేటర్ కలిసి వివరాలు సేకరిస్తారు. యజమాని లేకుంటే తగిన ఆధారాలు చెప్పే ఏ కుటుంబ సభ్యుడున్నా సరిపోతుంది. ఇలా సేకరించిన సమాచారం మొత్తం ఈ నెల చివరి నాటికి ఆన్‌లైన్‌లో అప్లోడ్చేస్తారు. సర్వేలో భాగంగా సామాజిక, ఆర్థిక, రాజకీయ, కుల, విద్య, ఉపాధి వంటి అంశాలను సేకరించనున్నారు. వివరాల సేకరణ అనంతరం సంబంధిత ఇళ్లకు స్టిక్కర్లు అంటించనున్నారు. ఏ రోజు.. ఏ గ్రామంలో.. ఏ వార్డులో.. ఏ సమయంలో.. సర్వే చేయపట్టనున్నారనే సమాచారాన్ని ముందే ఆయా ప్రాంతాల్లోని వారికి చాటింపు, మైకుల్లో ప్రచారం ద్వారా తెలియజేస్తారు. సర్వేలో భాగంగా ఎలాంటి ఫోటోలు, గుర్తింపు పత్రాలు స్వీకరించారు.

# ట్రంప్ గెలిచేశాడు.. 47వ అమెరికా అధ్యక్షుడిగా ఎన్నిక

- మొదటి పేజీ తరువాయి

ఎలాగైనా కుర్చోవాలన్న కసితో ట్రంప్ చేసిన ప్రచారం ఎట్టకేలకు ఫలించింది. ట్రంప్ కు ధీటుగానే అధికార డెమొక్రటిక్ పార్టీ శక్తివంచన లేకుండా ప్రయత్నించింది. ప్రస్తుత అధ్యక్షుడు బైడెన్ ను కాదని.. వైస్ ప్రెసిడెంట్ కమలా హారిస్ ను అధ్యక్షురాలిగా బరిలోకి దింపింది డెమొక్రటిక్ పార్టీ. కమలాహారిస్ వర్సెస్ ట్రంప్ మధ్య ప్రచారం జోరుగా సాగింది. ముఖ్యంగా వలసలు, ఫ్రీడం ఆఫ్ స్పీచ్, ఆర్థిక వ్యవస్థ, ధరల పెరుగుదల, ఆయా దేశాల్లో జరుగుతున్న యుద్ధాలకు అమెరికా జోక్యం వంటి అంశాలను ప్రధానంగా ప్రచార అస్త్రాలు అయ్యాయి. డెమొక్రటిక్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అమెరికాలోకి అక్రమ వలసలు భారీగా ఉన్నాయని.. దేశ భద్రతకు ఇది ముప్పు అనేది ట్రంప్ మొదటి నుంచి చెబుతూ వస్తున్నారు. ఇదే సమయంలో ధరల పెరుగుదల అంశం కీలకంగా మారింది. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు, ఆర్థిక వ్యవస్థ కుదేలు వంటి అంశాలు ప్రచారంలో కీలకంగా మారాయి. ట్రంప్ లేవనెత్తిన ప్రతి అంశాన్ని డెమొక్రటిక్ తరఫున కమలాహారిస్ తీవ్రంగా తిప్పికొట్టినా.. మెజార్టీ ప్రజలు మాత్రం మళ్లీ ట్రంప్ వైపే మొగ్గు చూపారు. ట్రంప్ వస్తేనే అన్ని సెట్ రైట్ అవుతాయని బలంగా భావించారు. అందుకు తగ్గట్టుగానే రిపబ్లికన్ పార్టీకి పట్టం కట్టారు.

**అమెరికా రాజకీయాల్లో కొత్త స్టార్ ఎలన్ మస్క్.. నా గెలుపులో అతడిదే కీ రోల్: ట్రంప్**

స్పేస్ ఎక్స్, టెస్లా, ఎక్స్ అధినేత, ప్రపంచ కుబేరుడు ఎలన్ మస్క్‌పై అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రశంసల వర్షం కురిపించాడు. స్టార్ షిప్‌ను తిరిగి బేబీ చేతుల్లో పెట్టినట్టు పెట్టాడని.. ప్రపంచంలో ఎవరికీ సాధ్యం కానిది ఎలన్ మస్క్ చేసి చూపించాడని కొనియాడారు. స్టార్ లింక్ ద్వారా ప్రపంచానికి ఇంటర్నెట్ కొత్త టెక్నాలజీని పరిచయం చేశాడని పొగిడారు. ఫ్రీడం ఆఫ్ స్పీచ్ కు నిర్వచనం ఎలన్ మస్క్ అని అభివర్ణించిన ట్రంప్.. ఎలన్ మస్క్ లాంటి జీనియస్ లు అమెరికాకు అవసరమని.. అలాంటి వారిని కాపాడుకుంటామని పేర్కొన్నారు. అమెరికా రాజకీయాల్లో కొత్త స్టార్ ఎలన్ మస్క్ అని పొగిడిన ట్రంప్.. నా విజయంలో ఎలన్ మస్క్‌దే కీలక పాత్ర అని చెప్పారు. కాగా, అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ ఘన విజయం సాధించారు. అమెరికా అధ్యక్షుడిగా ఎన్నిక అయ్యేందుకు కావాల్సిన 270 ఎలక్టోరల్ సీట్ల మ్యాజిక్ ఫిగర్ ను ట్రంప్ రీచ్ అయ్యారు. దీంతో ట్రంప్ విజయం ఖరార్ అయ్యింది. రెండో సారి అమెరికా అధ్యక్షుడిగా గెలుపొందటంతో 2024, నవంబర్ 6 బుధవారం ఫ్లోరిడాలో ట్రంప్ జాతినుద్దేశించి ప్రసగించారు. ఈ సందర్భంగానే మస్క్‌ను ట్రంప్ ప్రశంసలతో ముంచెత్తారు. అమెరికాలో కీలకమైన స్వింగ్ స్టేట్లలో విజయంపై ట్రంప్ ఆనందం వ్యక్తం చేశారు. అమెరికా ప్రజలు గొప్ప విజయాన్ని అందించారని..

మరోసారి వారి కోసం కోసం పనిచేస్తానని అన్నారు. అమెరికా ప్రజలు పవర్‌ఫుల్ తీర్పు ఇచ్చారని.. ఎవరూ ఊహించని విజయాన్ని అందుకున్నామని పేర్కొన్నారు. ప్రజలకు సేవ చేసేందుకు దేవుడు తన ప్రాణాలను కాపాడాడని అన్నారు.ఘన విజయం అందించిన అమెరికన్లకు ఈ సందర్భంగా ట్రంప్ ధన్యవాదాలు తెలిపారు. ఇది అమెరికన్లు సాధించిన గొప్ప విజయమని అన్నారు. ఆర్థికంగా అమెరికా తిరిగి కోలుకునేందుకు ఈ విజయం దోహదం చేస్తోందని ఆశాభావం వ్యక్తం చేశారు. కాగా, అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ కు ఎలన్ మస్క్ బహిరంగా మద్దతు ప్రకటించిన విషయం తెలిసిందే. మద్దతు ప్రకటించడమే కాకుండా ట్రంప్ తరుపున మస్క్ ప్రచారం సైతం చేశారు.

# అమెరికా ఉపాధ్యక్షుడు ఆంధ్ర అల్లుడే!

- మొదటి పేజీ తరువాయి

90 ఏళ్ల వయస్సులోనూ విద్యార్థులకు పాఠాలు చెప్పడంతో పాటు పరిశోధనలు చేస్తున్న ప్రొఫెసర్ శాంతమ్మకు ఉష మనవరాలి వరుస అవుతారు. తెలుగు ప్రొఫెసర్‌గా పనిచేసిన శాంతమ్మ భర్త చిలుకూరి సుబ్రహ్మణ్యశాస్త్రి కొన్నేళ్ల కిందట కాలంచేశారు. సుబ్రహ్మణ్యశాస్త్రి సోదరుడు రామశాస్త్రి కుమారుడైన రాధాకృష్ణ కుమార్తెనే ఉషా చిలుకూరి. ఉష పేరెంట్స్ ఎప్పుడో అమెరికాలో స్థిరపడ్డారని ఆమె అక్కడే పుట్టి పెరిగిన నేపథ్యంలో అంతగా పరిచయం లేదని శాంతమ్మ తెలిపారు. వాన్స్ అభ్యర్థిత్వం, తమ బంధుత్వం గురించి తెలిశాక పలువురు ఫోన్ చేసి అభినందించినట్టు శాంతమ్మ చెప్పారు.అమెరికా ఉపాధ్యక్షుడిగా జేడీ వాన్స్ ఎన్నికైన నేపథ్యంలో ఆయన భార్య ఉషా చిలుకూరి పేరు ఇప్పుడు ఒక్కసారిగా మళ్లీ మార్మోగిపోతోంది.

# ఎల్ఎంవీ డ్రైవింగ్ లైసెన్స్ కలిగిన వారికి సుప్రీంకోర్టులో భారీ ఊరట

**పెన్ పవర్ డెస్క్:**లైట్ మోటార్ వెహికల్ (ఎల్ఎంవీ) లైసెన్స్ కలిగిన డ్రైవర్లకు సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. ఎల్ఎంవీ కేటగిరీలోని ట్రాన్స్‌పోర్టు వాహనాలను డ్రైవ్ చేసేందుకు వారికి ప్రత్యేకంగా ఎలాంటి ఆమోదం అవసరం లేదని చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం స్పష్టం చేసింది. 7,500 కేజీల లోపు బరువున్న వాహనాలను ఎల్ఎంవీ లైసెన్స్ కలిగిన డ్రైవర్లు నడపవచ్చని పేర్కొంది. దేశంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలకు ఎల్ఎంవీ డ్రైవింగ్ లైసెన్స్ హోల్డర్లు ట్రాన్స్‌పోర్టు వాహనాలను నడపడం కారణమని నిరూపించేందుకు ఎలాంటి ఆధారాలు లేవని ధర్మాసనం స్పష్టం చేసింది. మోటారు వాహనాల చట్టం 1988లో పేర్కొన్న అదనపు అర్హత ప్రమాణాలు, దాని కింద రూపొందించిన నియమాలు మధ్యస్థ/భారీ రవాణా వాహనాలు 7,500 కేజీల కంటే ఎక్కువ స్థూల బరువు కలిగిన ప్రయాణికుల వాహనాలకు మాత్రమే వర్తిస్తుందని పేర్కొంది.

# మాజీ ఎంపీ నందిగం సురేశ్ కు హైకోర్టులో ఎదురుదెబ్బ

**పెన్ పవర్ డెస్క్:**వైసీపీ మాజీ ఎంపీ నందిగం సురేశ్ కు ఏపీ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. మరియమ్మ అనే మహిళ హత్య కేసులో బెయిల్ కోరుతూ పిటిషన్ వేసిన ఆయనకు నిరాశ ఎదురయింది. ఆయనకు బెయిల్ ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరించింది. బెయిల్ పిటిషన్ ను కొట్టివేసింది. కేసు వివరాల్లోకి వెళితే... 2020లో తుళ్లూరు మండలం వెలగపూడిలో రెండు సామాజికవర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఇరు వర్గాలు రాళ్లు రువ్వుకున్నాయి. ఈ ఘటనలో వెలగపూడికి చెందిన మరియమ్మ మృతి చెందింది. ఆమె కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు తుళ్లూరు పోలీస్ స్టేషన్ లో కేసు నమోదయింది. ఈ కేసులో నందిగం సురేశ్ ను పోలీసులు 78వ నిందితుడిగా చేర్చారు. తనకు బెయిల్ మంజూరు చేయాలని ఆయన తొలుత గుంటూరు కోర్టును ఆశ్రయించారు. అయితే, ఆయన అభ్యర్థనను గుంటూరు కోర్టు తిరస్కరించింది. దీంతో, ఆయన హైకోర్టులో పిటిషన్ వేశారు. పిటిషన్ ను విచారించిన హైకోర్టు ఈరోజు బెయిల్ పిటిషన్ ను కొట్టివేసింది.

# వైసీపీ కార్యకర్త రవీంద్రారెడ్డిని అదుపులోకి తీసుకుని వదిలేసిన పోలీసులు...

- మొదటి పేజీ తరువాయి

పెట్టిన పులివెందులకు చెందిన వైసీపీ కార్యకర్త వర్రా రవీంద్రారెడ్డిని పోలీసులు మంగళవారం అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే.

అయితే బుధవారం తెల్లవారుజామున రవీందర్ రెడ్డిని వదిలేశారు. కడప తాలుకా పోలీసులు 41-ఏ నోటీసు ఇచ్చి అతడిని ఇంటికి పంపించి వేశారు. పిలిచినప్పుడు విచారణకు హాజరు కావాలని చెప్పి విడిచిపెట్టారు. అయితే మరో కేసు విషయమై వర్రా రవీంద్రారెడ్డిని అరెస్ట్ చేసేందుకు పోలీసులు ఇంటికి వెళ్లగా అతడు పరారయ్యాడని గుర్తించారు. దీంతో రవీంద్రారెడ్డిని పట్టుకునేందుకు పోలీసులు గాలింపు మొదలుపెట్టారు.ఆచూకీ కోసం అతడి కుటుంబసభ్యులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారిని చింతకొమ్మదిన్నె పోలీస్ స్టేషన్‌లో విచారిస్తున్నట్టు తెలుస్తోంది. వర్రా రవీంద్రారెడ్డిపై మంగళగిరితో పాటు హైదరాబాద్‌లో కూడా పలు కేసులు ఉన్నాయి. నిన్న (మంగళవారం) పులివెందులలో అరెస్ట్ చేసి అక్కడి నుంచి కడప తీసుకెళ్లి రహస్యంగా విచారించారు. అయితే అనూహ్యంగా వదిలిపెట్టడం చర్చనీయాంశంగా మారింది.

**సీఎం చంద్రబాబు సీరియస్**

వైసీపీ సోషల్ మీడియా కార్యకర్త వర్రా రవీంద్రారెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్టే తీసుకుని వదిలేయడంపై సీఎం చంద్రబాబు, డీజీపీ ద్వారకా తిరుమలరావు సీరియస్ అయినట్టు తెలుస్తోంది. దీంతో కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ రంగంలోకి దిగారు. ఇవాళ (బుధవారం) కడపలోని ఎస్పీ కార్యాలయానికి వెళ్లారు. వర్రా రవీంద్రారెడ్డి కేసుపై ఆరా తీశారు. ఎస్పీ హర్షవర్ధన్ రాజుతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.

# 131 ఏళ్ల తర్వాత... డొనాల్డ్ ట్రంప్ అరుదైన రికార్డ్

అమెరికా ఎన్నికల చరిత్రలో.. ఓ అధ్యక్షుడు తర్వాతి ఎన్నికల్లో ఓడిపోయి... ఆ తర్వాత శ్వేతసౌధాన్ని తిరిగి గెలుచుకోవడం ఇది రెండోసారి. 131 ఏళ్ల తర్వాత డొనాల్డ్ ట్రంప్ అరుదైన రికార్డ్‌ను సృష్టించాడు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో వరుసగా రెండోసారి గెలిచిన వారు ఉన్నారు. కానీ ఓసారి పదవిని చేపట్టాక... రెండోసారి ఓడిపోయి... మూడో ఎన్నికల్లో గెలవడం రెండోసారి.

2020లో జోబైడెన్ చేతిలో ఓడిపోయిన ట్రంప్ ఇప్పుడు డెమొక్రటిక్ అభ్యర్థి కమలాహారిస్‌పై ఘన విజయం సాధించారు. ట్రంప్ మొదటిసారి హిల్లరీ క్లింటన్‌పై గెలిచి అమెరికా అధ్యక్షుడు అయ్యాడు.

డొనాల్డ్ ట్రంప్ కంటే ముందు గ్రోవర్ క్లీవ్‌లాండ్ మాత్రమే ఇలా రెండుసార్లు అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. తొలుత 1884లో గెలిచిన ఆయన 1888లో ఓటమి చెందారు. ఆ తర్వాత 1892 ఎన్నికల్లో గెలుపొందారు. ఇన్నాళ్ల తర్వాత మళ్లీ ట్రంప్ ఆ రికార్డ్ సృష్టించారు.



# కడప జిల్లా ఎస్పీపై బదిలీ వేటు

- మొదటి పేజీ తరువాయి

ఫిర్యాదులు వచ్చినా సరైన చర్యలు తీసుకోకపోవడాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది. కేవలం నోటీసులు మాత్రమే ఇచ్చి ఆయనను వదిలేయడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. హర్షవర్ధన్ బదిలీపై అధికారికంగా ఉత్తర్వులు వెలువడాల్సి ఉంది. కడప జిల్లాలో మరో సీఐను కూడా ప్రభుత్వం సస్పెండ్ చేసింది. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు లోకేశ్, అనితలపై రవీంద్రారెడ్డి గతంలో అసభ్యకర పోస్టులు పెట్టిన సంగతి తెలిసిందే.

# వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా అప్పలనాయుడు పేరును ప్రకటించిన జగన్

- మొదటి పేజీ తరువాయి

విశాఖ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తూర్పుకాపు సామాజికవర్గానికి చెందిన బొత్స సత్యనారాయణకు అవకాశం ఇచ్చామని తెలిపారు. ఈసారి వెలమ సామాజికవర్గానికి చెందిన అప్పలనాయుడు పేరును పార్టీ నేతలు బలపరిచినందున ఆయన పేరు ఖరారు చేశామని చెప్పారు.

అప్పలనాయుడు సీనియర్ నాయకుడని, ఎంతో అనుభవం ఉన్న వ్యక్తి అని జగన్ అన్నారు. సమష్టి కృషితో విశాఖ ఎమ్మెల్సీ స్థానాన్ని చేజిక్కించుకున్నామని... ఇప్పుడు అదే స్ఫూర్తితో విజయనగరం స్థానిక సంస్థల ఎమ్మెల్సీని గెలిపించుకోవాలని నేతలకు సూచించారు.

అప్పలనాయుడు నాలుగు దశాబ్దాలుగా ప్రజాజీవితంలో కొనసాగుతున్నారు. బొబ్బిలి నుంచి నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2019లో ప్రొటెం స్పీకర్ గా పనిచేశారు.

# మంత్రి నారా లోకేశ్ ను అభినందించిన ఇతర మంత్రులు

- మొదటి పేజీ తరువాయి

నమ్మకం కలిగించేందుకు లోకేశ్ అలుపెరుగని కృషి చేశారని అభినందించారు.నారా లోకేశ్ అమెరికా పర్యటనలో వరుస భేటీలతో ఫుల్ బిజీగా గడిపారు. దాదాపు 100 కంపెనీల ప్రతినిధులతో సమావేశమై ఏపీలో పెట్టుబడులకు గల అవకాశాలను వారికి వివరించారు. ఏపీలో ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలో ఉందని, పరిశ్రమల స్థాపనకు అత్యంత అనువైన వాతావరణం ఉందని లోకేశ్ వారికి తెలియజేశారు. భారత్ లోనే బెస్ట్ ఇండస్ట్రియల్ పాలసీని ఏపీలో అమలు చేస్తున్నామని వారికి స్పష్టం చేశారు.

# అమెరికా ఎన్నికల్లో ఆరుగురు భారత సంతతి వ్యక్తుల విజయం

### గతంలో గెలిచిన ఐదుగురు ఇండియన్ అమెరికన్లు

### కొత్తగా ఎన్నికైన సువాస్ సుబ్రహ్మణ్యం

### ఆరుగు పెరిగిన సమోసా కాకస్ ప్రతినిధుల సంఖ్య

అమెరికా ఎన్నికల్లో భారతీయులు సత్తా చాటారు. హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్‌కు ఈసారి ఆరుగురు సభ్యులు ఎన్నికయ్యారు. గతంలో ఈ సంఖ్య ఐదుగా ఉంది. ఈసారి శ్రీ తానేదార్, రాజా కృష్ణమూర్తి, రో ఖన్నా, డాక్టర్ అమిబెరా, ప్రమీలా జయపాల్ మరోసారి గెలుపొందారు. వారితో పాటు న్యాయవాది సుహాస్ సుబ్రహ్మణ్యం వర్జీనియా 10వ కాంగ్రెషనల్ డిస్ట్రిక్ట్ నుంచి డెమొక్రటిక్ పార్టీ తరఫున విజయం సాధించారు.దీంతో సమోసా కాకస్ (ప్రతినిధుల సభ, సెనెట్‌కు ప్రాతినిథ్యం వహించే ఇండియన్ అమెరికన్ల గ్రూప్)లో సభ్యుల సంఖ్య ఆరుకు చేరుకుంది.

అమిబేరా కాలిఫోర్నియాలోని 6వ కాంగ్రెషనల్ డిస్ట్రిక్ట్ నుంచి మరోసారి గెలిచారు. 59 ఏళ్ల అమిబేరా 2013 నుంచి ఈ స్థానం నుంచి గెలుస్తున్నారు. రాజా కృష్ణమూర్తి ఇల్లినాయ్ 8వ కాంగ్రెషనల్ డిస్ట్రిక్ట్ నుంచి గెలిచారు. 2016లో తొలిసారి ఆయన ఇక్కడి నుంచి విజయం సాధించారు.ప్రమీలా జయపాల్ వాషింగ్టన్‌లోని 7వ కాంగ్రెషనల్ డిస్ట్రిక్ట్ నుంచి గెలుపొందారు. 2017 నుంచి ఆమె ఇక్కడి నుంచి గెలుస్తూ వస్తున్నారు. రో ఖన్నా కాలిఫోర్నియాలోని 7వ కాంగ్రెషనల్ డిస్ట్రిక్ట్ నుంచి విజయం సాధించారు. మిచిగాన్‌లోని 13వ కాంగ్రెషనల్ డిస్ట్రిక్ట్ నుంచి శ్రీ తానేదార్ విజయం సాధించారు.

## వైయస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన అరకు ఎంపీ



**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు,పెన్ పవర్,నవంబర్ 6:** మాజీ ముఖ్యమంత్రి వైసిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డిని అరకు పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ గుమ్మ తనూజ రాణి తన తండ్రి గారైన అడ్డుమండ సర్పంచ్ గుమ్మ శ్యామ్ సుందర్ తో కలిసి తాడేపల్లి వైసిపి పార్టీ కేంద్ర కార్యాలయానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జాతీయ ఇతర వెనుకబడిన తరగతుల(ఓబిసి) సంక్షేమ కమిటీ సభ్యురాలిగా ఉంటూ ఇటీవల రోడ్డు రవాణా మంత్రిత్వ శాఖ కమిటీ సభ్యురాలుగా నియమితులైనందుకు జగన్మోహన్ రెడ్డి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. వైసిపి కార్యకర్తలకు సోషల్ మీడియా యాక్టివిస్టులకు అండగా ఉంటూ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని సూచించారు. ఎంపీ తో పాటు విద్యార్థి విభాగం కార్యదర్శి అనంత పద్మనాభం మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని కలిసిన వారిలో ఉన్నారు.

10 YEAR ANNIVERSARY 2014 - 2024
# పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# జల సంరక్షణ బాధ్యత అందరి పైన ఉంది





- జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎం.జె అభిషేక్ గౌడ

**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు,పెన్ పవర్,అక్టోబర్ 6:**జల సంరక్షణ బాధ్యత అందరి పైన ఉందని జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎం.జె. అభిషేక్ గౌడ పేర్కొన్నారు.జల ఉత్సవాన్ని పురస్కరించుకొని పాడేరులో బుధవారం ఉదయం భారీ ర్యాలీ నిర్వహించారు.స్థానిక ఎంపీడీవో కార్యాలయం నుండి అంబేద్కర్ కూడలి వరకు, కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి అంబేద్కర్ కూడలి వరకు తలారి సింగి నుండి అంబేద్కర్ కూడలి వరకు ప్లకార్డులు చేత పట్టుకుని భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జల వనరులను క్లోరినేషన్ చేయాలని చెప్పారు. మంచినీటి ట్యాంకులను ఎప్పుడు శుభ్రం చేసింది తేదీని నమోదు చేయాలని చెప్పారు. నీటిని వృధా చేయకుండా ప్రతి ఒక్కరూ రక్షించాలని స్పష్టం చేశారు.ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి వి.అభిషేక్ మాట్లాడుతూ జల సంరక్షణ చేసి భావితరాలకు మంచినీటిని అందించాలన్నారు.నీటి వినియోగంపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని చెప్పారు.గ్రామీణ నీటి సరఫరా విభాగం ఆధ్వర్యంలో తాగునీటి పరీక్షలు నిర్వహించాలని చెప్పారు. ఏజెన్సీలో తాగునీటి సమస్య లేకుండా పటిష్టమైన చర్యలు చేపడుతున్నామని చెప్పారు. జల వనరులను,లభ్యతను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరి పైన ఉందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామీణ నీటి సరఫరా విభాగం ఈ ఈ జవహర్ కుమార్, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ శివయ్య, జిల్లా పంచాయతీ అధికారి బి. లవ రాజు, డివిజనల్ పంచాయతీ అధికారి పిఎస్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.బి. ఎస్ నంద్, గిరిజన సంక్షేమ శాఖ ఇన్చార్జ్ ఉపసంచాలకులు ఎల్.రజిని , వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## మోడల్ ప్రవర్తనా నియమావళి నవంబర్ నాలుగు నుంచి అమలు

### జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్

**స్టాప్ రిపోర్టర్,పాడేరు,పెన్ పవర్,నవంబర్ 6:** తూర్పు-పశ్చిమ గోదావరి ఉపాధ్యాయ నియోజకవర్గం నుండి ఆంధ్ర ప్రదేశ్ శాసనమండలికి ఉప ఎన్నికల సందర్భంగా మోడల్ ప్రవర్తనా నియమావళి రంపచోడవరం మరియు చింతూరు డివిజన్లకు నవంబర్ నలుగు నుంచి అమలు లో వుంది అని జిల్లా కలెక్టర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపేరు. మండల స్థాయి బృందాలను ఎంసీసీ మరియు బహిరంగ ప్రదేశాల్లో రాజకీయ సమావేశాల వీడియో కవరేజీ కోసం మరియు సందర్శనలను రికార్డ్ చేయడానికి ప్రత్యేక వీడియో బృందాలను పర్యవేక్షించడానికి నియమించబడ్డారు అని తెలిపారు. మంత్రులు మరియు ఇతర ముఖ్యమైన రాజకీయ కార్యదర్శులు మరియు అదే రోజు సాయంత్రం వీడియో రికార్డింగ్‌ని చూసి, ఏదైనా ఉల్లంఘన జరిగితే ఉన్నత ఆర్ఓ/ఏఆర్ఓ మరియు ఇతర సంబంధిత అధికారులకు నివేదించాలిని తెలిపారు.



## గత ఐదేళ్లలో గిరిజన ప్రాంతంలో వైసీపీ ప్రభుత్వం చేసింది శున్యం

- జిఓ నెం.3 పై వైసీపీ కి మాట్లాడే నైతిక హక్కు లేదు
- మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్

**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు,పెన్ పవర్,నవంబర్ 6:** తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి, టీడీపీ అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ జిఓ నెం3 పై వైసీపీ నాయకులు టీడీపీ ప్రభుత్వంపై విమర్శించే నైతిక హక్కు లేదని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ వైసీపీ పార్టీపై ఘాటు విమర్శలు చేశారు వైసీపీ నాయకులు మంగళవారం మీడియాతో మాట్లాడుతూ జీవో నెం. 3 వెంటనే అమలు చేయాలనీ టీడీపీ ప్రభుత్వంపై ఘాటు విమర్శలు చేయడంతో మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ఐదేళ్లు నాలుగేళ్లు వైసీపీ ప్రభుత్వంలో జీవో నెం 3పై కనీసం రివ్యూ పిటిషన్ వేయలేదని కనీసం ట్రైబల్ అడ్వైసర్ కమిటీలో జీవో నె.3 పై ఒక చర్చ కూడా జరగలేదని కనీసం జీవో నెం 3 పున్నరుద్ధరణ చేయాలనీ జగన్ ప్రభుత్వంలో టీ.ఏ.సి లో ఒక తీర్మానం కూడా చేయలేని దౌర్భాగ్య పరిస్థితి నాడు జగన్ ప్రభుత్వంలో ఏర్పడిందని కనీసం నాడు రాష్ట్ర అసెంబ్లీలో జీవో నెం 3పై చర్చ జరుపలేని మీకు టీడీపీని విమర్శించే నైతిక హక్కు లేదు అన్నారు.తెలుగుదేశం పార్టీ హయాంలో స్వర్గీయ నందమూరి తారకరామారావు 275 జీవో తెచ్చి ఆదివాసీ ప్రాంతంలో నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు వచ్చే విధంగా చేసిన ఘనత తెలుగుదేశం పార్టీదేనని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హయాంలో జీవో నెం. 3 తెచ్చి ఆదివాసీ ప్రాంతంలో ఆదివాసులకే ఉద్యోగలు కల్పించిన ఘనత తెలుగుదేశం పార్టీదేనని నాడు గత వైసీపీ ప్రభుత్వంలో కనీసం ఒక్క డీఎస్సీ కూడా తీయలేని దౌర్భాగ్యమైన పార్టీ వైసీపీ పార్టీ అని, నిరుద్యోగులకు మోసం చేసిందే వైసీపీ గత వైసీపీ జగన్ ప్రభుత్వంలో అభివృద్ధి శున్యం కాబట్టి రాష్ట్ర ప్రజలు 11 సిట్లకే పరిమితం చేశారని,గిరిజన ప్రాంత అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కోట్ల రూపాయలు అభివృద్ధికి నిధులు విడుదల చేస్తునందని వైసీపీ ప్రభుత్వంలో కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు నిరుద్యోగులకు,భవన,కార్మికులకు ఉపాధ్యాయులకు పూర్తిగా అన్యాయం చేశారు.కాబట్టే వైసీపీకి ప్రజలు గుణ పాఠం చెప్పారని ఎన్నికలో ప్రజలకు ఇచ్చిన హమిలు పూర్తిగా నెరవేరుష్టమని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు.ఈ కార్యక్రమంలో బాకూరు సర్పంచ్ బాకూరు వెంకటరమణ రాజు, దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి,అండీభ సర్పంచ్ తామర్ల సత్యనారాయణ,శోభకోట సర్పంచ్ పలసీ శశి భూషణంనాయుడు,లక్ష్మిపేట మాజీ సర్పంచ్ నరంజి ప్రసాద్,అరకు అసెంబ్లీ ఆర్గనైజషన్ సెక్రటరీ కర్ణ అచ్చిబాబు,క్లస్టర్ ఇంచార్జి త్రినాధ్,టీడీపీ నాయకులు జంపరంగి తిరుపతి,అశోక్,బుక్క జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్ల నిర్మాణాల పనుల్లో జోరు పెంచాలి





- ఇళ్ల నిర్మాణాల్లో మరింత పురోగతి సాధించాలని
- అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్,విశాఖపట్టణం నవంబర్ 06 :** ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకంలో భాగంగా చేపట్టిన ఇళ్ల నిర్మాణాల్లో మరింత పురోగతి సాధించాలని, రోజుకు 150 నిర్మాణాలు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదే శించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ మీటింగు హాలులో ఇళ్ల నిర్మాణాల పురోగతి, ఇసుక సరఫరా, మౌలిక వసతుల కల్పన తదితర అంశాల పై సమీక్షా సమావేశం నిర్వహించారు. లేఅవుట్ల వారీగా సమీక్షించిన కలెక్టర్ అక్కడ చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. నిర్దేశిత లక్ష్యాలకు మేరకు స్టేజ్ కన్వెర్షన్ జరగా లని, నిర్మాణాలు పూర్తి చేయాలని చెప్పారు. మండల ప్రత్యేక అధికారులు, లేఅవుట్ ఇన్ ఛార్జి అధికారులు పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని క్షేత్ర స్థాయి అధికారులకు తగిన సహకారం అందించాలని సూచించారు. లబ్ధిదారులను ప్రోత్సహిస్తూ.. గుత్తేదార్లను అప్ర మత్తం చేస్తూ పనుల్లో జోరు పెంచాల న్నారు. క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను సమన్వయం తో పరిష్కరించుకొని ముందుకెళ్లాలని, మరింత పురోగతి సాధించాలని సూచించారు.

ఈ సమావేశంలో హౌసింగ్ పీడీ ఆళ్ల శ్రీనివాసు, ఈఈ, డీఈలు, మండల ప్రత్యేక అధికారులు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

## పెదముషిడివాడ హౌసింగ్ లేఅవుట్ ను సందర్శించిన విశాఖ జిల్లా కలెక్టర్









**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్ విశాఖపట్టణం, పరవాడ, నవంబర్ 06** :అనకాపల్లి జిల్లా పరవాడ మండలం పెదముషి డివాడ హౌసింగ్ లేఅవుట్ ను విశాఖపట్టణం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ బుధవా రం ఉదయం సందర్శించారు. ఈ క్రమంలో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకంలో భాగం గా చేపడుతున్న ఇళ్ల నిర్మాణాల పురోగతిని పరిశీలించారు. అక్కడ స్థితిగతులను అధికా రులను అడిగి తెలుసుకున్నారు. గత కొన్ని రోజులుగా అక్కడ పనులకు స్థానిక ప్రజల నుంచి ఆటంకం కలిగిన నేపథ్యంలో బుధవారం సంబంధిత లేఅవుట్ ను సందర్శించి అక్కడి పరిస్థితులను గమనించారు. పనులకు ఆటంకం కలిగిస్తున్న స్థానిక ప్రజలతో మాట్లాడిన ఆయన దానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నా రు. లే అవుట్ ఏర్పాటు చేసేందుకు భూ సమీక రణ చేశారని, దానికి బదులుగా స్థానికులకు వేరే చోట స్థలం కేటాయించారని అయితే వాటికి ఇంకా రిజిస్ట్రేషన్ కాలేదని కలెక్టర్ కు వివరించా రు. వీలైనంత త్వరగా తమ భూములకు రిజిస్ట్రే షన్ ప్రక్రియ పూర్తి చేయాలని విన్నవించుకున్నా రు. సావధానంగా విన్న కలెక్టర్ హరేంధిర ప్రసాద్ సమస్య పరిష్కారానికి త్వరితగతిన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. అక్కడి నుంచే అనకాపల్లి జిల్లా కలెక్టర్ తో ఫోన్ లో మాట్లాడిన ఆయన సంబంధిత సమస్యను ఆమె దృష్టికి తీసుకెళ్లారు. స్థానిక ప్రజలతో కాసేపు మాట్లాడి న విశాఖపట్టణం జిల్లా కలెక్టర్ ఇళ్ల నిర్మాణాల పనులకు ఆటంకం కలిగించవద్దని, అందరికీ న్యాయం చేస్తామని చేప్పారు.

ఈ పర్యటనలో ఆయన వెంట విశాఖపట్టణం గృహ నిర్మాణ శాఖ పీడీ ఆళ్ల శ్రీనివాసరావు, పరవాడ తహశీల్దార్, హౌసింగ్ ఏఈలు, జేఈలు తదితరులు ఉన్నారు.

# గతానికి నేటికీ మధ్య వారధులే వృద్ధులు

- వృద్ధులకు సమాజంలో గుర్తింపు, గౌరవం కల్పించాలి
- యువతరం ఈ బాధ్యతను స్వీకరించాలి
- ఆత్మగౌరవంతో కూడిన వృద్ధాప్యం అవసరం




**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం నవంబర్ 06 :**సమాజంలో వృద్ధుల ఆవశ్యకతను ప్రాధాన్య తను గుర్తించడం ఎంతో అవసరమని హెరిటేజ్ ఫౌండేషన్ ఇండియా చైర్మన్ డాక్టర్ కె.ఆర్ గంగా ధరన్ అన్నారు. హెరిటేజ్ ఫౌండేషన్ ఆర్.ఆర్. టి.సి, కేంద్ర ప్రభుత్వ సామాజిక న్యాయం-సాధి కారత మంత్రిత్వ శాఖ, ఏయూ జాతీయ సేవా పథకం సంయుక్తంగా బుధవారం ఉదయం బీచ్ రోడ్ లో కాళీమాత ఆలయం నుంచి వైఎంసిఏ వరకు అవగాహన నడక కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా గంగాధరన్ మాట్లాడుతూ సమాజంలో వృద్ధులకు తగిన గౌరవాన్ని కల్పించడం వారికి భద్రతను ఇవ్వడం ఎంతో అవసరమని చెప్పారు. నేడు సమాజం లో వృద్ధులకు, యువతకు మధ్య కొంత దూరం ఏర్పడుతోందని ఇది ఎంత మాత్రం సరికాదన్నా రు. దేశవ్యాప్తంగా వృద్ధులు ఎదుర్కొంటున్న విభిన్న సమస్యలకు పరిష్కారాల చూపడం, వాటికి సమాధానం ఇవ్వడం మనందరి బాధ్య తగా నిలుస్తుంది అన్నారు. సమాజంలోని అన్ని తరగతుల, అన్ని వర్గాల్లో వృద్ధులకు సరైన పోషణ, వసతి, గౌరవం కల్పించాల్సిన అవసరం ఉందని చట్టాలు సైతం స్పష్టం చేస్తున్నాయని ఈ సందర్భంగా తెలిపారు. సమాజంలో వృద్ధు లు ఎదుర్కొంటున్న సమస్యలు, సవాళ్లను తెలియజేస్తూ వారి ఆవశ్యకతను సమాజానికి తెలియజెప్పే విధంగా ఈ అవగాహన నడకను విశాఖలో నిర్వహిస్తున్నామని అన్నారు. గతాని కి ప్రస్తుతానికి మధ్య వారధులుగా వృద్ధులు నిలుస్తారని వారి అనుభవాన్ని, జ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవడం ఎంత అవసరమని చెప్పారు. ఏ.యు జాతీయ సేవా పథకం సమన్వయకర్త ఆచార్య ఎస్.హరనాథ్ మాట్లాడుతూ గతంలో భారత దేశంలో ఉమ్మడి కుటుంబాల సంఖ్య అధికంగా ఉండేదని, అప్పుడు వృద్ధులకు తగిన భద్రత, గౌరవం, హోదా సైతం లభించేవని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో యాంత్రిక జీవనంలో వృద్ధులకు సమాజంలో తగిన గుర్తింపు గౌరవం లభించడం లేదు అనేది వాస్తవం అన్నారు. ప్రధానంగా యువతకు వృద్ధుల పట్ల అవగాహన కల్పిస్తూ సన్నిహిత అనుబంధాన్ని పెంపొందించే విధంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. ఆత్మగౌరవంతో కూడిన వృద్ధాప్యం ఎంతో అవసరమని, సంతోషకర జీవనం, ఆరోగ్యకర వృద్ధాప్యం అందించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ప్రపంచవ్యాప్తంగా వృద్ధుల జనాభా పెరుగుతుండడం పెద్ద సవాలుగా మారుతోందని చెప్పారు. జీవన ప్రమాణాలు పెరగడం కూడా దీనికి కారణం అన్నారు. అదే సమయంలో యువత జనాభా తగ్గిపోవడం జరుగుతోందని చెప్పారు. ఈ వ్యత్యాసాన్ని పూడ్చడం ఎంతో అవసరమని దీని ప్రాధాన్యతను ప్రజల గుర్తించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో హెరిటేజ్ ఫౌండేషన్ ప్రతినిధులు జాతీయ సేవా పథకం వాలంటీర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పుర్రి దుర్గాప్రసాద్ కుటుంబాన్ని పరామర్శించిన వాసుపల్లి



**విశాఖ దక్షిణం, పెన్ పవర్ నవంబర్ 06. :**దక్షిణ పేద ప్రజలకు తానున్నానంటూ దక్షిణ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, వైసిపి సమన్వ యకర్త వాసుపల్లి గణేష్ కుమార్ చెయ్యందిస్తు న్నారు. అధికారంలో లేకున్నా ఆగని సాయం దక్షిణ ప్రజలకు అండగా నిలుస్తున్నాయి. వారికి కష్టమైనా, పండగ అయినా, శుభకార్యమైన దక్షిణ ప్రజలకు ముందుగా గుర్తొచ్చేది వాసుపల్లి గణేష్ కుమార్ మాత్రమే. వారి ఆహ్వానం మేర కు కార్యక్రమానికి హాజరై భరోసాగా నిలబడుతు న్నారు. 35 వార్డులో ఇటీవల చనిపోయిన పుర్రి దుర్గాప్రసాద్ పెద్దకర్మ కార్యక్రమానికి హాజరై ఆ కుటుంబాన్ని ఓదార్చారు. అలాగే తన వంతు సాయంగా రూ.10,000 లు అందజేశారు. అందువచ్చిన కొడుకు దూరం కావడం చాలా బాధాకరమన్నారు. పుర్రి దుర్గాప్రసాద్ ఆత్మకు శాంతి కలగాలని, ఆ కుటుంబానికి మనోధైర్యం కల్పించాలని వాసుపల్లి గణేష్ కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో దక్షిణ నియోజకవర్గ వైసీపీ శ్రేణులు, కార్యకర్తలు, మృతుడి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పాత బాలరంలో అగ్నిప్రమాదం

రెండు పూరిళ్ళు దగ్ధం.. బాధిత కుటుంబాలకు సర్పంచ్ ఆర్థిక సాయం





**కొయ్యూరు,పెన్ పవర్ నవంబర్ 6:** మండలంలోని పాత బాలారంలో ఈ మంగళవారం రాత్రి జరిగిన ఓ అగ్ని ప్రమాదంలో గ్రామానికి చెందిన నాగులపల్లి అర్జున్, నాగులపల్లికొండబాబు కుటుంబాలకు చెందిన రెండు పూరిళ్ళు పూర్తిగా దగ్ధమయ్యాయి. దీనితో ఇంట్లో సమస్త సామాగ్రి కాలి బూడిదవడంతో రెండు బాధిత కుటుంబీకులు కట్టుబట్టలతో మిగిలారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తోనే ఈ ప్రమాదం సంభవించినట్టు ప్రాథమికంగా నిర్ధారణ అయింది. ఇదిలా ఉండగా బాధిత కుటుంబాలను బుధవారం పరామర్శించిన స్థానిక సర్పంచ్ అప్పన అప్పలనరస తక్షణసాయంగా తనవంతుగా పదివేల రూపాయలు అందించారు. అంతేగాక ప్రభుత్వం నుండి తగు నష్టపరిహారం త్వరితగతిన మంజూరయ్యేలా తాసిల్దార్ ఎంపీడీవోలతో మాట్లాడుతానని ఆమె అన్నారు. అంతేగాక దాతల సాయంతో రెండు బాధిత కుటుంబాలకు రేకుల షెడ్ల నిర్మించడానికి తన వంతు కృషి చేస్తానని బాధిత కుటుంబీకులకు భరోసా ఇచ్చారు.

## రహదారి భద్రతపై ర్యాలీ, మానవహారం నిర్వహించిన స్వయం సహాయక సంఘాల సభ్యులు.






**పరవాడ ( పెన్ పవర్) నవంబర్ 6:** మేజర్ పంచాయతీ పరవాడ సంత బయలు వద్ద మండలంలోని స్వయం సహాయక సంఘం సభ్యులు బుధవారం రహదారి భద్రతపై ర్యాలీ మానవహారం నిర్వహించారు. వాహనదారులు విధిగా హెల్మెట్లు ధరించాలని, అతివేగం ప్రమాదకరమని, తదితర నినాదాలతో ప్రచారం నిర్వహించారు. రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో

సిరపురపు అప్పల నాయుడు , వెలుగు ఏపీఎం బి. రంగారావు,పంచాయతీ కార్యదర్శి మండలంలోని పొదుపు సంఘాలకు చెందిన సీసీలు, వివో ఏలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## హెచ్.పి.సి.ఎల్. విశాఖ రిఫైనరీ సామాజిక బాధ్యత స్ఫూర్తిదాయకం.





- జీ.వీ ఎం.సీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ .

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, నవంబర్ 6 :**హెచ్.పి.సి.ఎల్. విశాఖ రిఫైనరీ విశాఖ నగర కాలుష్య నియంత్రణకు సామాజిక బాధ్యత వహించి చాలా కృషి చేస్తుందని జీ.వీ.ఎం.సీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ పేర్కొన్నా రు. బుధవారం ఆయన రెండవ జోన్ ముడస ర్లోవ గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ వద్ద హెచ్.పి. సి.ఎల్. సహకారంతో నగర కాలుష్య నియంత్ర ణ కొరకు 88 లక్షల కార్పొరేట్ సోషల్ రెస్పాన్సి బిలిటి నిధులతో 26,500 మొక్కలు నాటే కార్యక్రమాన్ని హెచ్.పి.సి.ఎల్. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రంగనాథన్ రామకృష్ణన్ తో కలిసి శ్రీకారం చుట్టి ఆ ప్రాంతంలో మొక్కలు నాటారు.

ఈ సందర్భంగా జీ.వీ.ఎం.సీ కమిషనర్ మాట్లా డుతూ కాలుష్య నియంత్రణకు హెచ్.పి.సి.ఎల్. సామాజిక బాధ్యతతో అందిస్తున్న మొక్కలను నగర పరిధిలో కాలుష్య నియంత్రణ మరియు పర్యావరణాన్ని పరిరక్షణ కొరకు లబ్దిదారులను మరియు ప్రజలను కూడా భాగస్వాములను చేస్తూ పలుచోట్ల మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా ముడ సర్లోవ గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ వద్ద హెచ్.పి.సి. ఎల్. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రంగనాథన్ రామకృష్ణ న్ తో కలిసి మొక్కలను నాటారు. ఈ ఆవరణ లో మొక్కలు నాటి ఒక నందనవనంగా తయా రు చేయాలని జీ వీ.ఎం.సీ అదనపు కమీషనర్ ఆర్.సోమనారాయణ ను కమిషనర్ ఆదేశిం చారు. అలాగే హెచ్.పి.సి.ఎల్. ఒక సామాజిక బాధ్యతగా భావించి విశాఖ కాలుష్య నిర్మూలన కు విశేష కృషి చేస్తున్నందుకు గాను హెచ్.పి. సి.ఎల్. విశాఖ రిఫైనరీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కు కమిషనర్ కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం ముడసర్లోవ గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ అభివృ ద్ధికి హెచ్.పి.సి.ఎల్. విశాఖ రిఫైనరీ సామాజిక భాద్యతతో సహకారం అందిస్తున్నందుకు ఆ ప్రాంతాన్ని హెచ్.పి.సి.ఎల్. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, జివిఎంసి కమీషనర్ ఈ సందర్భంగా పరిశీలించారు.అనంతరం హెచ్.పి.సి.ఎల్. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మాట్లాడుతూ విశాఖ నగరాభివృద్ధికి, కాలుష్యం నిర్మూలనకు హెచ్.పి.సి.ఎల్. ఎప్పుడు తన వంతు సామాజిక బాధ్యతగా వహించి సహాయ సహకారాలు అందించుటకు సిద్దంగా ఉన్నదని కమిషనర్ కు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జి.వి.ఎం.సి ప్రధాన ఇంజనీరు పి.శివ ప్రసాద రాజు, పర్యవేక్షక ఇంజనీరు గోవిందరావు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్, కార్యనిర్వాహక ఇంజనీరు దిలీప్, ఎ.ఎం.ఓ.హెచ్. డాక్టర్ ఎన్.కిషోర్ కుమార్, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్లు, సహాయక ఇంజనీర్లు, హెచ్.పి.సి.ఎల్. సీనియర్ మేనేజర్ పి.ఆర్, సి.ఎస్.ఆర్. కాళీ నరసింహం, తదిత రులు పాల్గొని మొక్కలను నాటారు.



## రాంకీ ఫౌండేషన్ ఆర్థిక సహకారంతో రైతులకు సేంద్రియ ఎరవులు పంపిణీ





**పరవాడ (పెన్ పవర్ )నవంబర్ 6**: మండలం, నాయుడుపాలెం గ్రామంలో 97 మంది రైతులతో 100 ఎకరాలలో రామ్ కీ ఫౌండేషన్ ప్రయోగాత్మకంగా చేపడుతున్న సేంద్రీయ వ్యవసాయ ప్రాజెక్టులో భాగంగా సుమారు రెండు లక్షల రూపాయల విలువైన సేంద్రియ ఎరువులను బుధవారం అందజేయడం జరిగినది. పారిశ్రామికీకరణ కారణంగా రోజురోజుకు పర్యావరణంలో పెను మార్పులు సంభవించి మనం తినే ఆహార పదార్థాలు కూడా తీవ్రంగా కలుషితం అయి మానవ ఆరోగ్యం పై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తున్నాయి. ప్రస్తుతం రామ్ కి ఫౌండేషన్ వారు అందజేస్తున్న ఫసల్ అమృత్ ఎరువు ద్వారా 40 % తక్కువ నీటితో 30% తక్కువ ఎరువుతో 30 % అధిక దిగుబడి పొంది రైతు ఆదాయం పెరగడానికి అవకాశం ఉంటుంది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు సీతారామయ్య మాట్లాడుతూ రామ్ కీ ఫౌండేషన్ 97 మంది సన్నా, చిన్నా కారు రైతులకు సేంద్రియ ఎరువుల అందజేయడం సంతోషంగా ఉందన్నారు , ఇటువంటి కార్యక్రమాలు మా గ్రామంలో చేసినందుకు రాంకీ ఫౌండేషన్ వారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రి సస్టైనబులిటీ హెచ్ ఆర్ బాలాజీ , రామ్ కి ఫౌండేషన్ అసిస్టెంట్ మేనేజర్ శ్రీనివాస్, మహిళా కోఆర్డినేటర్ రాజేశ్వరి, సర్పంచ్ వరలక్ష్మి, గ్రామ పెద్దలు సీతారామయ్య, శ్రీరామమూర్తి, ఉప సర్పంచ్ ఆర్ ముత్యాలు, వార్డు మెంబర్ మహాలక్ష్మి, రమాదేవి , గంగరాజు,సన్ని గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## సమస్యలను పరిష్కరించాలి

- ర్యాలీ చేసిన వివో ఏలు



**కొయ్యూరు పెన్ పవర్ నవంబర్ 6:** వెలుగు డిపార్ట్మెంట్లో పనిచేస్తున్న వివో ఏలుకు మూడు సంవత్సరాలకాల పరిమితి సర్కులర్ ను రద్దు చేయాలని ఆరు నెలల వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలో కార్యాలయం వద్ద బయటయించి బుధవారం భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వెలుగు ఏపీఎం సాధన కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు వై అప్పలనాయుడు ఎస్ సూరిబాబు మాట్లాడుతూ... గత 15 సంవత్సరాలుగా ఇదే వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న విఓఏ ల సమస్యను తక్షణమే పరిష్కరించాలని పిఓఏలకు మూడు సంవత్సరాల కాల పరిమితి సర్కులర్ రద్దు చేయాలని, ఆరు నెలల బకాయి వేతనాలు వెంటనే విడుదల చేయాలని, రాజకీయ వేధింపులు తొలగింపులు ఆపాలని, లాంగ్ పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలని, హెచ్ఆర్ పాలసీ కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమం ఉద్రిక్తం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నేత కాళ్ల మల్లేశ్వరరావు, సెక్రటరీ సుర్ల శోభన్ బాబు, కోశాధికారి రవణ బాబు, విఓఏ లు డబ్బా శాంతకుమారి, నత్తూరు జానకి, రూపవతి, భవాని, ప్రవీణ్, పుష్ప, సత్య, మల్లేశ్వరి , వసంత, తదితరులు పాల్గొన్నారు.

## బి.వి.రామారావు అస్తమయం

- మెడికవర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతి
- బుధవారం మధ్యాహ్నం పాతవెంకోజిపాలెం ఎం.వీ.వీ.ప్రెసిడెన్సికి భౌతిక కాయం
- రాజమండ్రిలో గురువారం అంత్యక్రియల నిర్వహణకు ఏర్పాట్లు



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం నవంబర్ 06 :** ప్రముఖ పారిశ్రామికవేత్త బి.వి.రామారావు తుది శ్వాస విడిచారు. ఆరోగ్యం క్షీణించడంతో గడిచి న కొద్ది రోజులుగా మెడికవర్ ఆసుపత్రిలో చికి త్స పొందుతూ మంగళవారం రాత్రి మృతి చెం దారు. ఆయన వయస్సు 80 సంవత్సరాలు. భార్య సతీ సావిత్రి, కుమార్తె వసంతలక్ష్మి, కు మారుడు బి.వి.రామ్ ఉన్నారు. బి.వి.రామా రావు పార్థివ దేహాన్ని పాత వెంకోజీ పాలెం లోని ఎం.వి.వి.ప్రెసిడెన్సీలో బుధవారం మధ్యాహ్నం నుంచి అభిమానులు, శ్రేయోభిలాషుల దర్శనా ర్థం ఉంచారు. బి.వి.రామారావు అంత్యక్రియలు గురువారం రాజమండ్రిలో నిర్వహిస్తామని బి.వి.రామ్ తెలిపారు. బి.వి.రామారావు పార్థివ దేహాన్ని పెద్ద సంఖ్యలో అభిమానులు, మహి ళలు, ప్రముఖులు కడసారి దర్శించుకుని నివా ళులు అర్పించారు. బి.వి.రామారావుతో తమ కు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఆయన వల్ల పారిశ్రామికంగా కూడా ఎంతో ప్రయోజనాలు పొందామని తలంచుకున్నారు.

# ప్రజా ఫిర్యాదుల నిర్వహణ ప్రక్రియపై అవగాహన




● జాయింట్ కలెక్టర్ డాక్టర్.ఎం. జె.అభిషేక్ గౌడ



**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు,పెన్ పవర్,నవంబరు 6 :** ప్రజా ఫిర్యాదుల నిర్వహణ ప్రక్రియపై అధికారులకు పూర్తి స్థాయిలో అవగాహన ఉండాలని జాయింట్ కలెక్టర్ డాక్టర్.ఎం.జె. అభిషేక్ గౌడ అన్నారు. ఐటిడిఏ సమావేశ మందిరంలో జిల్లా అధికారులకు మీకోసం పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టమ్ నిర్వహణపై బుధవారం ఒక రోజు వర్క్షాపు నిర్వహించారు.అర్జీలను ఆన్లైన్ నమోదు, ఎండార్సుమెంటు వేయడం వంటి అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పి.జి.ఆర్.ఎస్. వెబ్సైట్లో నమోదు చేసిన ఫిర్యాదులను మూడు దశలలో ఆడిట్ చేయడం జరుగుతుందన్నారు. వెబ్సైట్ను ప్రతీ రోజు ఉదయం సాయంత్రం అధికారులు పరిశీలించి ఫిర్యాదు తమ శాఖకు చెందినదా లేదా అని పరిశీలించి తగిన పరిష్కారం చేయాలని చెప్పారు.అర్జీలపై సక్రమంగా ఎండార్సుమెంటు వేయాలని స్పష్టం చేసారు. ఫిర్యాదు అందిన తరువాత నిర్దేశించిన అధికారి అర్జీదారుని ఇంటికి వెళ్లి ఆయనతో ఫోటో తీసుకుని వెబ్సైట్లో నమోదు చేయాలన్నారు.సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి వి. అభిషేక్ మాట్లాడుతూ నిర్దిష్టమైన గడువు లోగా ఫిర్యాదులు పరిష్కారం చేయాలని చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెడుతోందన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం నుండి నిరంతరం పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. జాప్యం చేయకుండా తగిన విధంగా ఎండార్సుమెంటు వేసి ఫిర్యాదులను పరిష్కరించాలని సూచించరు. ఆర్థిక పరమైన,ఆర్దికేతర సమస్యలు పరిష్కారం జరిగే విధంగా ఎండార్సుమెంటు వేయాలన్నారు. అర్జీని సమగ్రంగా పరిశీలించి పరిష్కార దిశగా చర్యలు చేపట్టాలని చెప్పారు. పరిష్కారం కాకపోతే ఎందుకు పరిష్కారం కాలేదో అర్జీదారునికి తెలియ జేయాలన్నారు. ఫిర్యాదుల పరిష్కారంలో అంశాలకు అధికారులకు అవగాహన కల్పించారు. ఈ వర్కుషాపులో పాడేరు సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్, డి. ఆర్. ఓ పద్మలత, ఎస్ డిసి భవాని, ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి వి.ఎస్. ప్రభాకర రావు, రహదారులు భవనాల శాఖ ఇఇ బాల సుందరబాబు, జిల్లా పంచాయతీ అధికారి బి. లవరాజు, డివిజనల్ పంచాయతీ అధికారి పి.ఎస్. కుమార్, సిపిఓఎస్.ఎస్.ఆర్. కె.పట్నాయక్, గిరిజన సంక్షేమా శాఖ ఇంచార్జి డి. డి. ఎల్. రజని, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్. జమాల్ భాషా, ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ విశ్వామిత్ర, సెరీ కల్చర్ ఎ.డి.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## ఆటో యూనియన్ తో సమావేశం నిర్వహించిన ఎస్సై రామకృష్ణ



**ముంచంగిపుట్టు, పెన్ పవర్ నవంబర్ 06:**ముంచంగిపుట్టు మండల పరిధిలో గల ఆటో యూనియన్ తో ట్రాఫిక్ నిబంధనలపై సమావేశం ఏర్పాటు చేసినట్లు ముంచంగిపుట్టు ఎస్సై జె రామకృష్ణ తెలిపారు. బుధవారం పాత్రికేయులకు తెలిపిన వివరాల ప్రకారం.. ఆటో నడుపు వాహనదారులందరూ తప్పక బండి కాగితాలు కలిగి ఉండాలని, అధిక లోడుతో వాహనము నడపొద్దని, రేస్ డ్రైవింగ్ చేయొద్దని సూచించమన్నారు. ఇవే కాకుండా మండల కేంద్రంలో శనివారం జరుగు వారపు సంత రోజు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని, వాహనదారులరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారికి చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఆటో యూనియన్ కు ఏ సమస్య వచ్చిన తమ దృష్టికి తీసుకురావాలని, సమస్య పరిష్కారానికి తమ వంతు కృషి చేయుటకు తమ వంతు కృషి చేస్తామని ఆటో యూనియన్ తెలిపినట్లు ఆయన పేర్కొన్నారు. వాహనదారులు పోలీసు శాఖకు సహకరించాలని కోరమన్నారు.

## దాబుగుడ క్వార్ట్జ్ కొండ మైనింగ్ జోలికి వస్తే ఖబడ్దార్. సి.పి.ఎం.



**పేపర్ రిపోర్టర్, పెన్ పవర్, పాడేరు నవంబర్ 06.** :ఆదివాసి గిరిజన సంఘం అరకువేలిమండలం మాదల పంచాయతి లో గల దాబుగుడ క్వార్ట్జ్ మైనింగ్ మాఫియా తరిమికొట్టాలని బుధవారం ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో కొండపై న బహిరంగ సభ నిర్వహించడం జరిగింది. సి.పి.ఎం.పార్టీ మండల కార్యదర్శి కె రామారావు మాట్లాడుతూ 2019 సంవత్సరం నుండి మై నింగ్ తవ్వకాలు చేయాలని ఫ్రోర్జర్ సంతకాలు చేయించి మైనింగ్ తీయాలని ప్రయత్నం చేయ డం జరిగింది ప్రజాపోరాటం వలన వెనక్కి తగ్గిం ది కూటమిప్రభుత్వం వచ్చిన తర్వాత మైనింగ్ తవ్వకాలు చేస్తామని ప్రయత్నం చేయడం అ న్యాయం అన్నారు పీసా చట్టం 1/70 చట్టం ధిక్కరించి మైనింగ్ తవ్వకాలు చేయాలని ప్రయ త్నం ఆదివాసి పోరాటంలో సి.పి.ఎం.పార్టీ అండగా ఉంటుందన్నారు గ్రామసభ నిర్వహిం చకుండా చుట్టుపక్క ప్రజలను తెలియజేయ కుండా దొంగ సంతకాలు చేయించి మైనింగ్ తీయాలని ప్రయత్నం చేస్తే ప్రజా తిరుగుబాటు తప్పదన్నారు 9 ఎకరాలు భూమిలో విస్తరించి ఉన్న క్వార్ట్జ్ మైనింగ్ రద్దు చేయాలని దాబుగు డ,తోట వలస, రత్తగూడ,పొట్టంగి పాడు,, సరుబెడ్డ, రక్త కండి దోమల జోరు తుంగ గడ్డ ఊట గడ్డలు ఇంకిపోయి ఈ ప్రాంతం ఎడారిగా మారుతుందన్నారు దుమ్ము ధూళి వల్ల మూగ

## రాష్ట్ర రహదారి పై ప్రమాదాల నియంత్రణకు చర్యలు చేపట్టాలి





- విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్
- వార్షిక తనిఖీల్లో భాగంగా బొండపల్లి పోలీసు స్టేషను సందర్శించిన జిల్లా ఎస్పీ వకుల్ జిందల్
- పోలీసు స్టేషను పరిసరాలు, ప్రాపర్టీ రూం, లాకప్ సెల్స్, సీజ్డ్ వాహనాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ
- పోలీసు స్టేషను రికార్డులు తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ
- క్రైం చార్ట్, రోడ్డు ప్రమాదాల క్రైం చార్ట్ పరిశీలించిన జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

**క్రైమ్ బ్యూరో పెన్ పవర్ విజయనగరం నవంబర్ 6:** వార్షిక తనిఖీల్లో భాగంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, బుదవారం బొండపల్లి పోలీసు స్టేషను సందర్శించి, స్టేషను పరిసరాలు, లాకప్ సెల్స్, ప్రాపర్టీ రూం పరిశీలించారు. స్టేషన్ ప్రాంగణంలో జిల్లా ఎస్పీ
వకుల్ జిందల్ మొక్కను నాటారు, ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ పోలీసు స్టేషను ప్రాంగణంలో సీజ్ చేసి ఉన్న ద్విచక్ర మరియు ఇతర వాహనాలను పరిశీలించి, ఏ నేరంలో ఏ తరహా వాహనాలను సీజ్ చేసినది, అధికారులను అడిగి
తెలుసు కున్నారు. దొంగతనాల్లో రికవరి చేసిన వాహనాలను ఫిర్యాదుదారులు తీసుకొని వెళ్ళేందుకు కోర్టుల్లో
అనుమతులు కోరుతూ దరఖాస్తు చేసుకొనే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలను
సాధ్యమైనంత వరకు డిస్పోస్ చేసే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు. పోలీసు సిబ్బందితో మాట్లాడి
వారికి దత్తతగా అప్పగించిన గ్రామాలను వారంలో ఒకసారి విధిగా సందర్శించాలని, గ్రామంలో జరుగుతున్న
అసాంఘిక కార్యకలాపాలు, భూతగదాలు, గొడవలు, వివిధ రాజకీయ పార్టీల వైరంలు, పాత నేరస్తులు, హిస్టరీ షీట్లు
కలిగిన వ్యక్తుల, గంజాయి రవాణా, విక్రయాలు, వినియోగం గురించి సమాచారం సేకరించి, ఉన్నతాధికారులకు
అందజేయాలన్నారు. పోలీసు సిబ్బందితో జిల్లా ఎస్పీ మమేకమై, వారి సమస్యలను అడిగి తెలుసుకొని, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టారు.
రాష్ట్రీయ రహదారిపై ప్రమాదాల నియంత్రణకు చర్యలు చేపట్టాలన్నారు. బ్లాక్ స్పాట్స్ వద్ద కాషనరి బోర్డులను,
స్థాపర్స్, లైటింగ్ ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మెయిన్ రోడ్డుకి కలిసే రోడ్ల జంక్షన్స్ వద్ద స్పీడ్
బ్రేకర్స్ ఏర్పాటు చేయాలన్నారు.
అనంతరం, పోలీసు స్టేషనులో నమోదై, దర్యాప్తులో ఉన్న కేసులు, వివిధ
న్యాయ స్థానాల్లో ట్రయల్స్ లో ఉన్న గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల సిడీ ఫైల్స్ ను జిల్లా ఎస్పీ పరిశీలించి, కేసుల దర్యాప్తు పూర్తి చేసేందుకు అధికారులకు దిశా నిర్దేశం చేసారు. కేసుల్లో నిందితులు శిక్షింపబడే విధంగా సాక్ష్యాలను, సాంకేతిక
ఆధారాలను సేకరించి, దర్యాప్తు పూర్తి చేయాలన్నారు. వివిధ స్టేషన్ రికార్డ్స్, జనరల్ డైరీ, పార్టు 1-5 రికార్డ్స్, హిస్టరీ షీట్స్, ప్రాసెస్ రిజిష్టరు, ఎన్ఐఆర్ ఇండెక్స్, కేడి చెక్ రిజిష్టరు, క్రైమ్ చార్ట్, క్రైమ్ అబ్స్ ట్రాక్ట్, బీట్ బుక్స్ లను
జిల్లా ఎస్పీ తనిఖీ చేసారు. స్టేషనులో పాత నేరస్తులపై ఉన్న రౌడీ, కేడి, సస్పెక్ట్స్ వంటి హిస్టరీ షీట్లు కలిగిన వ్యక్తుల
కదలికలపై నిఘా పెట్టాలని, వారిని ప్రతీ శనివారం స్టేషనుకు పిలిపించి, సత్ప్రవర్తన కొరకు కౌన్సెలింగ్ చేయాలని,
వారు జీవనోపాధికి ప్రస్తుతం వారు ఏ పనులు చేస్తున్నది, డబ్బులు ఏవిధంగా ఖర్చు చేస్తున్నది అన్న అంశాల
గురించి విచారణ చెయ్యాలని అధికారులను ఆదేశించారు.
గ్రామ స్థాయిలో గంజాయి విక్రయాలు, వినియోగం, రవాణా చేసున్న వారి సమాచారం సేకరించి, వారిపై
కఠినంగా వ్యవహరించాలన్నారు. గంజాయి రవాణా చేస్తూ పట్టుబడిన నిందితులు శిక్షింపబడే విధంగా సాక్ష్యాలు,
సాంకేతిక ఆధారాలు సేకరించి, కోర్టులో ప్రవేశ పెట్టాలన్నారు.
స్టేషను పరిధిలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు
జరగకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.
నేరాల నియంత్రణకు ఇన్ఫార్మర్ వ్యవస్థను మెరుగుపర్చుకో
వాలని, సమాచార సేకరణకు ఎం.ఎస్.పి, దత్తత గ్రామ పోలీసుల సేవలను సమర్థవంతంగా వినియోగించు
కోవాలన్నారు. సైబరు మోసాలు జరగకుండా చూడాలని, ప్రజలకు సైబరు మోసాలు, డిజిటల్ అరెస్టు, ఏటీఎం
మోసాలు గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని, సైబరు మోసానికి గురైతే 1930 కు లేదా సైబరు క్రైమ్ పోర్టల్
లో ఫిర్యాదు నమోదు అయ్యే విధంగా చూడాలని, బ్యాంకు ఖాతాల్లో ఫ్రీజ్ అయిన నగదు బాధితులకు అందే విధంగా
చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు.
దొంగతనాలు జరగకుండా పెట్రోలింగ్, రాత్రి గస్తీ
ముమ్మరం చేయాలని, నేరాలు, ప్రమాదాలు జరిగేందుకు అవకాశం ఉన్న ప్రాంతాల్లో సీసీ కెమేరాలను ఏర్పాటు
చేయాలన్నారు. దొంగతనాలు, రోడ్డు ప్రమాదాలను, మహిళల భద్రతకు, గంజాయి రవాణా నియంత్రణకు బొండపల్లి
పోలీసులు చేపడుతున్న చర్యలను బొండపల్లి ఎస్సై యు. మహేష్, గజపతినగరం సిఐ జి.ఎ.వి. రమణ, బొబ్బిలి డిఎస్పీపి.
శ్రీనివాసరావు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ కు వివరించారు.
ఈ కార్యక్రమంలో బొబ్బిలి డిఎస్పీ పి.శ్రీనివాసరావు, గజపతినగరం సిఐ జి.ఎ.వి.రమణ, ఎస్బి సిఐ ఎ.వి. లీలా
రావు, బొండపల్లి ఎస్సై యు. మహేష్, గజపతినగరం ఎస్ఐ కే.లక్ష్మణరావు మరియు ఇతర పోలీసు అధికారులు,
ఎం.ఎస్.పిలు, దత్తత పోలీసులు పాల్గొన్నారు.







## వెంకటాపురం శ్రీ నీలకంఠేశ్వర స్వామి ఆలయంలో కార్తీకమాసంలో నిత్య అన్నదానం.

● హర్షం వ్యక్తం చేస్తున్న భక్తులు.





**పరవాడ (పెన్ పవర్) నవంబర్ 6:** అనకాపల్లి జిల్లా మునగపాక మండలం వెంకటాపురం గ్రామంలో స్వయంభుగా వెలసిన శ్రీ శ్రీ నీలకంటేశ్వర స్వామి వారి ఆలయంలో కార్తీక మాసంలో నిర్వహిస్తున్న నిత్య అన్నదానం భక్తులను ఆకట్టుకుంటుంది. ఎన్నో వందల సంవత్సరాల క్రితం పూర్వీకులు సమీపంలో ఉన్న కోనేరులో తవ్వుతుండగా మహా శివలింగం త్రవ్వకాలలో బయట పడింది .అప్పటి గ్రామ పెద్దలు నీలకంఠేశ్వరుని ఈ ప్రదేశంలో ఉంచి పూజలు చేయ నారబించారు .కాలక్రమేనా శివుడు కి పునాదులు తీసి నాలుగు గోడలు నిర్మించి పైన స్లాబు బదులు కమ్మలపాకుతో పూజలు అందుకునే వాడు. తదుపరి నాటి కాలపు పెద్దలు పరమశివునికి ఆలయం నిర్మించదలచే ప్రస్తుత ఉన్న ఆలయము 2022లో పునర్ నిర్మించడం జరిగినది .పునర్ నిర్మించిన అనంతరం మొదటగా వచ్చిన కార్తీక మాసంలో నెల 30 రోజులు కూడా నిత్య అన్నదానము ప్రారంభం జరిగినది. ప్రస్తుతము ద్వితీయ సంవత్సరము కార్తీక్ మాస నిత్య అన్నదానము రెండు 11, 2024 తేదీ నుంచి అత్యంత వైభవంగా గౌరవ కార్పొరేషన్ చైర్మన్ బొడ్డేడ ప్రసాద్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగినది. ఈ కార్యక్రమం 1/ 12 2024 వరకు దిగ్విజయంగా కొనసాగుతుంది. ఈ అన్నదాన కార్యక్రమమునకు ఒకరోజు విరాల దాత 15వేల రూపాయలు చొప్పున ఇరువురు అన్నదానం చేయదలచినచో ఒక్కొక్కరు 7500 చొప్పున శివుని అన్నదానమునకు విరాళములు అందజేయడం జరిగింది .అలాగే ఈ శివుని మహత్యం ఏమిటో గాని అన్న సంతర్పణ కార్యక్రమం అని ప్రకటించిన ఒక్క రోజులోనే 30 రోజులకు సరిపడా దాదాపుగా సుమారు 5 లక్షల రూపాయలను విరాళము దాతలు అందజేయడం జరిగినది. ఇంకా ఎంతోమంది అన్నదాతలు ముందుకు వచ్చినను కాళీ లేకపోవుట గమనార్హం ప్రస్తుతము విరాళము అందజేయి భక్తులకు 2025 కార్తీక మాసంనకు కేటాయించడం జరిగింది. మదిలో తలచుకొని ఏ కార్యక్రమమునకు వెళ్లిన దిగ్విజయం అవుతున్నదని భక్తుల నమ్మకం. ప్రతి సంవత్సరం కార్తీక మాసం అంతా నిత్య అన్నదానం నిర్వహిస్తుండడంతో భక్తుల హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## దగ్గరుండి వీధిలైట్లు వేయిస్తున్న సర్పంచ్ కుందేరి రామకృష్ణ



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, నవంబర్ 6**: అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం దామనాపల్లి పంచాయతీ దొడ్డి కొండ-1 గ్రామంలో స్థానిక సర్పంచ్ కుందేరి రామకృష్ణ దగ్గరుండి వీధిలైట్లు వేయించడం జరిగింది.గత కొన్ని రోజులుగా వీధిలైట్లు లేకపోవడంతో వీధుల్లో మసలటానికి ఇబ్బందిగా ఉన్న విషయాన్ని స్థానిక సర్పంచ్ రామకృష్ణ గ్రహించి దగ్గరుండి వీధిలైట్లు వేయిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గెమ్మెలి చిలకమ్మ,స్థానిక వార్డు సభ్యులు గెమ్మెలి మోహన్రావు, వైసీపీ నాయకులు వంతల చంటిబాబు,సంపరి భాస్కర్, స్థానిక గ్రామ పెద్దలు గోవింద్, కొర్ర అజయ్,కొర్ర ఈశ్వరరావు, సుబ్బారావు,కొర్ర సీతారామ్,వి.దావీదు,గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## నీటి వనరులను పరి రక్షించటం అందరి బాధ్యత...!

- జల్ ఉత్సవ ప్రతిజ్ఞ లో మండల అధికార్లు ర్యాలీ.






**కొయ్యూరు,పెన్ పవర్ నవంబర్ 6:** గ్రామాల్లో నీటి వనరులను పరి రక్షించేందుకు తగిన సంరక్షణతో కూడిన చర్యల్లో పాలుపంచుకోవడం ద్వారా నీటిని ఉపయోగించుకునే అలవాటునుఅలవర్చుకుంటామని మండల స్థాయి అధికారుల ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ చేశారు.నీటి వినియోగం పై అవగాహన కల్పిస్తూ ఎంపిపి.బడుగు రమేష్ బాబు, ఆయా ఇంజినీరింగ్ శాఖల అధికార్లు రామకృష్ణ, సాయి కృష్ణ,మండల పరిపాలన అధికారి బాల సుబ్రమణ్యం స్థానిక సర్పంచ్ పిటా సింహాచలం ల అద్వార్యంలో బుధవారం మండల కార్యాలయం వద్ద జల ఉత్సవ ప్రతిజ్ఞ చేశారు.అనంతరం ఆయా అధికార్లు, 33పంచాయతీలకు చెందిన ఇంజినీరింగ్ అసిస్టెంట్స్ ఇతర సిబ్బంది మండల కేంద్రమైన రాజేంద్రపాలెం లో ప్లే కార్డులు పట్టి నీటి వనరులను కాపాడుద్దాం, తాగునీటి ని వృథా కాకుండా సంరక్షిద్దాం అంటూ అధికార్లు నినాదాలు చేస్తూర్యాలీనిర్వహించారు.అనంతరం ఎంపీపీ రమేష్ బాబు మాట్లాడుతూ... నీటి వనరుల ప్రముఖ్యత,నీటి సంరక్షణ మరియు నీటి పున్వినియోగం పై స్థానిక ప్రజలకు అవగాహన కల్పించాలని అధికార్లు కు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మండల ఇరిగేషన్ ఇంజినీరింగ్ అధికారి రామకృష్ణ, ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారి సాయి కృష్ణ పరిపాలన అధికారి బాల సుబ్రమణ్యం పలువురు ఇంజినీరింగ్ శాఖ సిబ్బంది శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## అనంతగిరిలో “జల ఉత్సవ్” కార్యక్రమం.

- మండల వ్యాప్తంగా 20వ తేదీ వరకు నిర్వహణ.
- నీటి వనరుల సంరక్షణలో స్థానిక సంఘాల భాగస్వామ్యం కీలకం.
- ఎంపీడీవో ఏవివి కుమార్.




**అనంతగిరి, పెన్ పవర్, నవంబర్ 6** : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ఈ నెల 6 నుంచి 20వ తేదీ వరకు జిల్లాలో జల ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని కలెక్టర్ ఏఎస్ దినేశ్‌కుమార్ ఆదేశాల ప్రకారం అనంతగిరి మండల కేంద్రం నందు ఎంపీడీవో ఏవివి కుమార్ ఆధ్వర్యంలో “జల ఉత్సవ్” కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో మాట్లాడుతూ అడుగంటుతున్న నీటి వనరులపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. భూగర్భ జలాలు అడుగంటిపోయి భవిష్యత్తులో తీవ్రమైన నీటి కొరత ఏర్పడితే జరిగే నష్టం గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజలందరూ వాననీటిని ఉడిచి పట్టుకోవాలని నీరుని పొదుపుగా వాడాలని నీటిని ఆదా చేస్తే తప్ప విస్మరిస్తే తగదని,ఇంకుడు గొయ్యి ద్వారా వాననీటిని భూగర్భంలో చేరుకునేలా చూడాలని తద్వారా భూగర్భ జలాల పరిమాణం పెరిగి నీటి కొరతను అధిగమించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో అనంతగిరి గ్రామపంచాయతీ సర్పంచ్ సోమెల రూతు,ఆర్డబ్ల్యూఎస్ జేఈ గౌతమ్ సిబ్బంది, వెలుగు ఏపిఎం భద్రరామ్ సిబ్బంది, ఉపాధి హామీ ఏపీఓ సన్యాసినాయుడు సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి దేవా, ఇంజనీరింగ్ అసిస్టెంట్ సంధ్య సచివాలయ సిబ్బంది స్థానిక బాలికల పాఠశాల విద్యార్థినిలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## శ్రీ గౌరీ పరమేశ్వరుల 35 వ వార్షికమహోత్సవం



**గాజువాక: పెన్ పవర్, నవంబర్ 06:**గౌరీ సేవా సంఘం ఆధ్వర్యంలో శ్రీ గౌరీ ప్రతిభా పురస్కారాలు విద్యార్థులకు అందజేశారు.
అకడమిక్ సంవత్సరంలో 2023-2024 పబ్లిక్ ఎగ్జామ్స్ 10 తరగతి, ఇంటర్, డిగ్రీ, ఎంయస్సి, ఎంబిఎ , ఇంజినీరింగ్, మెడిసిన్ లలో 80 శాతం మార్కులు పైబడి మరియు ఎంట్రన్స్, పోటీ పరీక్షల్లో మంచి ర్యాంక్ , రీసెంట్ గా ఉన్నత ఉద్యోగం పొందిన విద్యార్థులకు యువతకు గౌరీ ప్రతిభ అవార్డులను ప్రధానం చేసారు.
కార్యక్రమంలో 74 వ వార్డు కార్పొరేటర్ తిప్పల వంశీ రెడ్డి పాల్గొని బహుమతులను ప్రధానం చేశారు .వారికి కమిటీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులు, పిల్లలచే ప్రదర్శించబడిన నృత్య ప్రదర్శన పలువురిని ఆకట్టుకుంది.
గౌరీ సేవా సంఘం పెద్దలకు, మహిళలకు, అమ్మవారి మహిళా సేవకులకు, శ్రీ వెంకట పద్మావతి కోలాటం గ్రూపు ,ఎబియస్ ట్యూషన్స్ పిల్లల తల్లిదండ్రులకు,గ్రామ ప్రజలకు,శ్రీరామ యూత్, శ్రీ యువసేన యంగ్ బాయ్స్, శ్రీ బాల గణేష్ యూత్, ఆర్కా ట్రస్ట్ వారికి మరియు పిల్లలకు పేరు పేరున గౌరీ సేవా సంఘం కమిటీ నుండి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# సోనోవిజన్ షో రూంలను ముట్టడిస్తాం





- రాధా రంగ సాయి సంఘం అధ్యక్షుడు బాలాజీ

**స్టాప్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం నవంబర్ 06 :**కూల్ జోన్ షాపు ఓనర్ సాయి గణేష్ ఆత్మహ త్యకు సంబంధించిన వివరాలు తెలియచేయు టకు సాయి గణేష్ కుటుంబ సభ్యులుతో రాధా రంగా రాయల్ అసోసియేషన్ అధ్యక్షులు గాదె బాలాజీ ఆధ్వర్యంలో బుధవారం డైమండ్ పార్క్ వద్ద ఉన్న కూల్ జోన్ వద్ద విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడమైనది. విశాఖలో సోనో విజన్ వాళ్ళు చెప్పినట్టే మేము వినాలి అన్నట్టుగా ఉంటుంది. రెండేళ్ళ లో సెటిల్ మెంట్ చెయ్యాలి. పవన్ కళ్యాణ్ పిల్లలకు జీవితాతంతం బతుకు తెరువు భరోసా ఇచ్చేలా చూడాలి. గణేష్ భార్య కొవ్వూరు విజయ కుమారీ మాట్లాడుతూ,తమ కుటుంబం అన్యా యం అయిపోయింది అన్నారు.బాలాజీ మాట్లాడుతూ, కొవ్వూరు గణేష్ ఏ.సి టెక్నీషియ న్ గా జీవితం ప్రారంభించి 14 స్టోర్లు ఏర్పాటు చేసే స్థాయికి ఎదిగారు అని గుర్తు చేశారు. డీలర్స్ ద్వారా ఇబ్బందులకు గురి చేశారు. సోనో విజన్ ప్రకటనలో తప్పులు వున్నాయి.
సి.ఎం చంద్ర బాబు నాయుడు, పవన్ కల్యాణ్ న్యాయం చేయాలి అని కోరారు. గణేష్ ను కాపు నా కొడకా.అని సో నో విజన్ ఎం.డి. భాస్కర్ మూర్తి దూషించారు అన్నారు. కాపు సంఘాల సత్తా చూపుతాం అని, రాష్ట్ర వ్యా ప్తంగా సోనో విజన్ షో రూంలను కాపు సంఘా లు ముట్టడిస్తాయి అని హెచ్చరించారు. రాష్ట్ర వ్యాప్తంగా సోనో విజన్ షోరూంలును ముట్టడి స్తామని హెచ్చరించారు,ఇద్దరు కుమార్తెలు భవిష్యత్ దృష్ట్యా గణేష్ కుటుంబాన్ని ఆదుకో వాలని కోరారు. పోలీసులు వారితో కుమ్మక్క యి పోయారు, పోలీసులు ఎంతకూ అమ్ముడు పోయారు అని ప్రశ్నించారు. భాస్కర్ మూర్తి వేధింపులతో ఇంకెందరు గణేష్ లు చనిపోయా రు అన్నది బయట పడాలి అన్నారు. చనిపోయే ముందు గణేష్ తీసుకున్న వీడియో పోలీసులు ఎందుకు పరిగణనలోకి తీసుకోవడం లేదు అని ప్రశ్నించారు. కూల్ పాయింట్ సిబ్బంది మాట్లా డుతూ, తమ యజమాని గణేష్ తమ ను కూడా కుటుంబ సభ్యులు గానే చూసుకునే వారు అన్నారు. సోనో విజన్ ఎం డి భాస్కర్ మూర్తి వేధింపులు వల్లనే గణేష్ చనిపోయారు అని విచారం వ్యక్తం చేశారు.పెద్ద కుమార్తె సరిత మాట్లాడుతూ, ఐదేళ్లుగా తాను పడుతున్న ఇబ్బందులు గురించి చెబుతున్నారు. ఇంతలో నే ఇలా అవుతుంది అని ఊహించలేదు. నాన్న పవన్ కల్యాణ్ వీరాభిమాని అన్నారు. మీరే న్యాయం చేయలని కోరారు. అనంతరం కుటుంబ సభ్యులు సహా కొంత మంది సిబ్బంది రోడ్డు మీద బై టాయించారు. దీంతో పోలీసులు, గణేష్ కుటుంబ సభ్యులు మద్య వాగ్వాదం జరిగింది. కొంత సేపు ట్రాఫిక్ నిలిచిపోయింది. ద్వారకా పోలీసులు ఆందోళన కారులకు అదుపులోకి తీసుకున్నారు. కూల్ పాయింట్ సిబ్బంది మాట్లాడుతూ, తమ యజమాని గణేష్ తమను కూడా స్వంత కుటుంబ సభ్య లు మాదిరిగా చూసుకునేవారు అన్నారు. నాలుగవ పట్టణ సీ.ఐ.ఎస్.విజయ కుమార్ ఆద్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహిం చారు.

## ఆదివాసీల ఆవేదన దీక్షకు పలువురు సంఘీభావం







**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, నవంబర్ 6:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం రింతాడ కేంద్రం వద్ద ఆదివాసి నిరుద్యోగులు రెండవ రోజు నిర్వహించిన ఆదివాసీల ఆవేదన దీక్షకు వివిధ పార్టీలకు చెందిన నాయకులు,ప్రజా ప్రతినిధులు ఉద్యోగులు ఉపాధ్యాయ సంఘాలు సంఘీభావం ప్రకటించాయి. గిరిజన ప్రాంతంలో ఉపాధ్యాయ ఉద్యోగాల సాధన కోసం ఆదివాసి నిరుద్యోగులు, అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం లో మండలంలోని పలువురు గిరిజన నిరుద్యోగులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియామకాల చట్టం చేయటం ద్వారా లోకల్ క్యాడర్( ఉపాధ్యాయ) పోస్టులని స్థానిక ఆదివాసి అభ్యర్థులతో భర్తీ చేయాలని, ఉద్యోగ ఉపాధ్యాయ నియామకాల్లో ఆదివాసీల ఉద్యోగాలు ఆదివాసుల కేటాయించాలని, జీవో నెంబర్ 3 ని పునరుద్ధరించాలని ఆదివాసుల ఆవేదన దీక్షలో నిరుద్యోగులు డిమాండ్ చేశారు. దేవరపల్లి సర్పంచ్ సిరి బాల బుజ్జి బాబుఈ కార్యక్రమంలో పాల్గొని సంఘీభావం ప్రకటించారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు చిరంజీవి, అన్ని పార్టీల నాయకులు పాల్గొని నిరుద్యోగులు నిర్వహిస్తున్న ఆవేదన దీక్షకు సంఘీభావం ప్రకటించారు. అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం ఉద్యోగులు,ఉపాధ్యాయులు నిరుద్యోగులు నిర్వహించిన దీక్షకు సంఘీభావం ప్రకటించి, సహాయ సహకారాలు అందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ముర్ల వెంకటరమణ, ఐటిఐ ఉద్యోగులు కోడా ఆనంద్ , మన్యపుత్ర యువజన సంఘం అధ్యక్షులు రింతాడ ఉపసర్పంచ్ సోమేశ్ కుమార్, వంతల సిమోను,ఏ గాబ్రియల్, వంతల రాజు బాబు,కే.గోపాలరావు, అరడ రవి వర్మ,అరడ చిన్నబ్బాయి, సాగిన ధారబాబు,మర్రి అప్పారావు,వంతల వెంకటేశ్వర్లు,వంతల జోగేశ్వరరావు,వంతల రాజబాబు, పూజారి సత్తిబాబు, ముర్ల భూపతి, బౌడ అప్పారావు, గుంట కృష్ణ, అరడ విజయరాజు, విష్ణుమూర్తి, పూజారి నారాయణమూర్తి,ముర్ల బాలకృష్ణ, తమర్భ ఏసన్న తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ కార్యకర్తలదే ఈ చారిత్రకమైన విజయం టిడిపి అధ్యక్షుడు : పల్లా





**గాజువాక:పెన్ పవర్, నవంబర్ 06:**వై.సి.పి. ప్రభుత్వం చేసిన అరాచకాలపై అలుపెరగని పోరాటాలు చేసి కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర వహించిన టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్ర బాబు నాయుడు , జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అభినందనీయులు అన్నారు. పార్టీ ప్రతిష్టకు లోకేష్ సారథ్యంలో పలు కార్యక్రమాలు చేపట్టారని పార్టీకి కార్యకర్తలు ముఖ్యమని వారి తెగ యోగక్షేమాలు పుట్టిన గా తన పార్టీ అధినేత భావించారని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు పల్లా శ్రీనివా సరావు కార్యకర్తల ఆత్మీయ సమా వేశంలో అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జ్ చట్టి గోపి, పోర్టు అధ్యక్షుడు శంకర్రావు ప్రత్యేక కార్యదర్శి శ్రీనివాస్, పార్టీ సీనియర్ నాయకుడు బోడ్డేటి రమణ, బండారు అప్పారావు చట్ట వెంకటరమణ తదితరులు పాల్గోన్నారు .సుమారుగా 4000 సభ్యత్వాలు నమోదు చేయిం చాలని సమావేశంలో తీర్మానించారు ..

# 87 వార్డు లో తెలుగు దేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం





**గాజువాక:పెన్ పవర్, నవంబర్ 06:**గాజువాక నియోజకవర్గం 87వ వార్డ్ పరిధి తెలుకుల వీధిలో సభ్యత నమోదు కార్యక్రమంకు గండేపల్లి రాము అధ్యక్షన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక నియోజకవర్గం శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ దువ్వరపు రామారావు, రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్నాథం పాల్గొన్నారు.ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర అధ్యక్షులు గాజువాక నియోజకవర్గం శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ప్రారంభించారు. 100 రూపాయల సభ్యత్వంతో రూ.5 లక్షల మేర బీమా సౌకర్యం కల్పించేలా టీడీపీ సభ్యత్వ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది అని అన్నారు.ఈ నేపథ్యంలో సభ్యత్వ నమోదును ప్రతిష్మాత్మకంగా తీసుకొని నేతలు, కార్యకర్తలు రికార్డు స్థాయిలో నిర్వహించాలని సూచించారు. ఎమ్మెల్సీ దువ్వరపు రామారావు గారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వం రుసుము ఒక రూపాయి నుంచి ఆరంభమై నేడు 100 రూపాయలకు చేరిందని . టీడీపీ మెంబర్ షిప్ తీసుకోవడం సమాజంలో ఒక గౌరవం, గుర్తింపుగా మారిందన్నారు.రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్ మాట్లాడుతూ టీడీపీ సభ్యత్వం నమోదులో రూ.లక్ష కట్టిన వారికి శాశ్వత సభ్యత్వం అందించనున్నారు. రూ.100 చెల్లించి సభ్యత్వం తీసుకొన్న వారికి.. గతంలో రూ.2 లక్షలుగా ఉన్న ప్రమాద బీమా సదుపాయాన్ని రూ.5 లక్షలకు పెంచారు. అలాగే టీడీపీ సభ్యత్వ కార్డు ఉన్న వ్యక్తి మరణించిన రోజే అంత్యక్రియలకు రూ.10 వేలు అందించనున్నారు. దీంతో పాటు కార్యకర్తల కుటుంబాలకు విద్య, వైద్యం, ఉపాధి కోసం పార్టీ సాయం అందిస్తుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు రాజన్ రాజ్, అభివృద్ధి కమిటీ చైర్మన్ విజయరామరాజు, జిల్లా నాయకులు కళ్ళేపల్లి శ్రీనివాస్ వర్మ సీనియర్ నాయకులు రమణమూర్తి, బొడ్డా సన్యాసి, డివి సూరిబాబు, జాన్ రమేష్, నూకరాజు,దాలయ్య,చక్రవర్తి,సాయి వర్మ,పెబ్బిలి రవికుమార్. పేరూరి గణేశ్వర రావు, చిత్రాడ సన్యాసిరావు, చిత్రాడ మాధవ రావు, గండేపల్లి సతీష్, ఇంజరపు రాము, ఇంజరపు లక్ష్మణ్, చింతల లక్ష్మణ్, చిత్రాడ గంగరాజు మహిళలు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జీకేవీధిలో జల ఉత్సవం కార్యక్రమం

నీటి వినియోగంపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ




**గూడెంకొత్తవీధి,పెన్ పవర్, నవంబర్ 6:**నీటి వినియోగం పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అప్పుడే నీటి ఎద్దడిని అరికట్టవచ్చని గూడెం కొత్తవీధి ఇన్చార్జి ఎంపీడీవో ఇమ్మానుయేలు అన్నారు. బుధవారం అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండల కేంద్రంలో విద్యార్థులతో కలిసి జల ఉత్సవ కార్యక్రమం నిర్వహించారు.విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి నీటి వినియోగం,దుర్వినియోగంపై స్థానిక ప్రజలకు అవగాహన కల్పించారు.ప్రతి ఒక్కరూ నీటి వినియోగంపై అవగాహన కలిగి ఉండాలని అప్పుడే ఎద్దడిని అరికట్టే అవకాశం ఉందన్నారు.అవసరమైన మోతాదులోనే నీటిని వినియోగించాలని నీటి శుద్ధి నీటి నిలువ విలువల గురించి సూచనలిచ్చారు.అనంతరం జల ఉత్సవ్ ప్రతిజ్ఞ చేశారు. ఈవోపీఆర్డీ పాపారావు, ఆర్డబ్ల్యూఎస్ జేఈ కళ్యాణ్, ఏపీవో అప్పలరాజు, ప్లాంటేషన్ అధికారి రాంప్రసాద్,పంచాయితీ కార్యదర్శి బాలకృష్ణ, ఎంజిఎన్ఆర్ఇజిఎస్ ఈసి శ్రీనివాస్ సచివాలయ సిబ్బంది, ఏకలవ్య పాఠశాల సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామ పంచయతీ విధులకు ఆటంకం కలిగించారని సర్పంచ్ ఫిర్యాదు.

**పరవాడ (పెన్ పవర్) నవంబర్ 6:** గ్రామపంచాయతీ విధులకు ఆటంక%శీ% కలిగించిన వ్యక్తిపై వెన్నెల పాలెం సర్పంచ్ వెన్నెల అప్పారావు బుధవారం స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. గ్రామంలో ప్రతి ఏటా నవంబర్లో వచ్చే పండుగకు సంబంధించి దండోరా వేసే క్రమంలో గ్రామానికి చెందిన వ్యక్తి అడ్డుకోవడంతో పాటు దాడికి ప్రయత్నించాడని ఫిర్యాదు చేసినట్లు సర్పంచ్ పత్రికా ప్రకటనలో తెలిపారు.

# జంగంసరియా, బాకుబెడలో కాఫీ రైతులకు అవగాహన సదస్సు





● పాడేరు కాఫీ డిపార్ట్మెంట్ డిడి ఎస్ రమేష్, ఏడి ఎన్ అశోక్

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, నవంబర్ 06.** ముంచంగిపుట్టు మండల పరిధిలో గల ఏనుగురాయి పంచాయతీకి చెందిన జంగంసరియ, పెదగూడ పంచాయతీ బాకుబేడ గ్రామాలలో ఐటీడీఏ, జిసిసి సంయుక్తంగా కాఫీ రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు పాడేరు కాఫీ డిపార్ట్ మెంట్ డిడి ఎస్ రమేష్, ఏడి ఎన్ అశోక్ అన్నారు. కాఫీ రైతులకు కాఫీ తోటలలో పండ్లు సేకరించే విధానంపై, పార్చ్మెంట్ కాఫీ, చెర్రీ కాఫీ తయారు విధానం పై బుధవారం కాఫీ రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కాఫీ ఎర్రగా మంచి పక్వానికి వచ్చిన పళ్ళను మాత్రమే సేకరించాలని, నవంబర్ నుండి జనవరి నెలల వరకు ఐదు నుంచి ఆరు దఫాలుగా పండిన పండ్లను కోసి గ్రామస్థాయిలో కాఫీ లైజాన్ వర్కర్ ద్వారా కొనుగోలు చేసి ఐటీడీఏకు విక్రయించాలని వారు అన్నారు. మంచిగా పండిన పళ్ళతో మాత్రమే నాణ్యముగా కాఫీ తయారు చేయబడుతుందని, పచ్చికాయలు కోయరాదని, పచ్చి కాయలు సేకరించడం వల్ల నాణ్యమైన కాఫీ తయారవదని రైతులకు సూచించారు. బాగా పండిన నాణ్యమైన కాఫీ పళ్ళు కేజీ 44 రూపాయలు, పార్చ్మెంట్ కాఫీ కేజీ 285 రూపాయలు, చెర్రీ కాఫీ 150 రూపాయలతో ఐటీడీఏ, జిసిసి సంయుక్తంగా కొనుగోలు చేస్తుందన్నారు. ఈ సందర్భంగా కాఫీ డిపార్ట్మెంట్ పాడేరు డిడి ఎస్ రమేష్ కిలగాడ పంచాయతీ, చిప్పపుట్ గ్రామంలో కాఫీ తోటలను సందర్శించి కాఫీ రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కాఫీ ఏఈఓ శ్రీరాములు, సేల్స్ మెన్లు, హనుమంతరావు, ఏం రామ్మూర్తి, ఎల్ హనుమంతు, లతోపాటు కాఫీ లైజన్ వర్కర్లు వంతాల నర్సింగ్, పి యుగంధర్, జగన్నాథం, ఈశ్వరరావు, పి హరికృష్ణ, రామచందర్ వివిధ పంచాయతీల కాపీలు లైజన్ వర్కర్ల లతో పాటు కాఫీ రైతులు పాల్గొన్నారు.

# వెలుగు వివోఏల మూడు సంవత్సరాల కాల పరిమితి సర్క్యులర్ రద్దు చేయాలి

● ఆరు నెలల బకాయి వేతనాలు చెల్లించాలి

● ఆక్రమ తొలగింపులు వేధింపులు ఆపాలి



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, నవంబర్ 6:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం లో వెలుగు కార్యాలయం వద్ద వెలుగు వివోఏల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వివోఏలు దీక్ష చేపట్టారు. తమ సమస్యలను పరిష్కరించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు తమ సమస్యలను వివరిస్తూ వెలుగు డిపార్ట్మెంట్ లో పనిచేస్తున్న డ్వాక్రా వివోఏలకు మూడు సంవత్సరాల కాలపరిమితి సర్క్యులర్ను గత వైసిపి ప్రభుత్వం 2019లో తెచ్చింది. దీని వలన గత 15 సంవత్సరాలకు పైగా ఇదే ఉపాధిపై ఆధారపడి ఉన్న వివోఏల కుటుబాలు రోడ్డున పడతాయని, ఈ వయసులో వేరే ఉపాధి దొరకడం కష్టమని గత ప్రభుత్వానికి అనేకసార్లు విన్నపాలు, నిరసనలు చేసిన నేపథ్యంలో దీని అమలు నిలుపుదల చేసింది అని,దీనిపై ఎన్నికల ముందు విజయవాడ ధర్నాచౌక్లో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తున్న సమయంలో నేటి ప్రభుత్వంలో ఉన్న తెలుగుదేశం పార్టీ తరపున వర్ల రామయ్య హాజరై తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఈ సర్క్యులర్ రద్దు చేస్తామని హామీనిచ్చారు. కానీ ఇటీవలె రాష్ట్ర గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మూడు సంవత్సరాల కాలపరిమితి సర్క్యులర్ ఆధారంగా 3 సంవత్సరాలు పూర్తి అయిన వి.వో. ఎలను మార్చుకోవచ్చని ప్రకటన చేశారు.దీంతో రాష్ట్ర వ్యాప్తంగా అనేక చోట్ల వి.వో.ఏలను తొలగింపులు చేస్తున్నారు. టి.డి.పి పార్టీ హామీ మేరకు ఈ సర్క్యులర్ను రద్దు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతున్నాం అని పేర్కొన్నారు.వి.ఓ. ఏలకు ప్రతి నెలా వేతనాలు రాక చాలా ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. నేటికి 6 నెలల వేతనం అందలేదు. అత్యధిక మంది రోజు వారీ వర్క్ చేసుకోవడానికి మొబైల్ యాప్స్ నిర్వహణకు మొబైల్ రీచార్జ్ కూడా చేసుకోలేక పోతున్నాము. ప్రభుత్వం ఇప్పటికైనా తక్షణమే సంప్రదించి బకాయి వేతనాలు చెల్లించాలని ఆర్థిక ఇబ్బందుల నుండి వివోఏ కుటుంబాలను ఆదుకోవాలని కోరుతున్నాం అని పేర్కొన్నారు.రాష్ట్రంలో నూతనంగా ప్రభుత్వం ఏర్పడిన తరువాత రాష్ట్రవ్యాప్తంగా వివోఏలు రాజకీయ వేధింపులు, అక్రమ తొలగింపులకు గురవుతున్నారు. అనేక జిల్లాల్లో వందలాది మందిని తొలగించారు. మరి కొంతమందిని తొలగించడానికి లిస్టులు తయారు చేసి, ఉద్యోగం నుండి తొలగిపోవాలని రాజకీయంగా వేధిస్తున్నారు. పై సమస్యలు పరిష్కారానికై తగు చర్యలు తీసుకోవాలని వినయపూర్వకంగా కోరుతున్నాము అని పేర్కొన్నారు.

# పద్మాపురంలో నూతన రచ్చబండ

● ప్రారంభం చేసిన ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం





**అరకులోయ పెన్ పవర్6:** పద్మాపురం గ్రామ పంచాయితీలో స్థానిక పంచాయితీ సర్పంచ్ ఆధ్వర్యంలో రూ. 3 లక్షలు 15వ ఆర్థిక నిధులతో నూతనంగా నిర్మించిన రచ్చబండను రిబ్బన్ కట్ చేసి ప్రారంభం చేసిన అరకు నియోజకవర్గం ఎమ్మెల్యేరేగంమత్స్యలిగం ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో సభ సమావేశాలు నిర్వహించుటకు ప్రజలకు ఉపయోగ పడుతుందని అన్నారు. ఈ రచ్చబండ నిర్మించుటకు కృషి చేసిన పద్మపురం గ్రామ పంచాయితీ సర్పంచ్ పెట్టెలీ సుస్మితా ప్రత్యేక అభినందించారు.ఈ కార్యక్రమంలో గౌరవ అతిథిలుగా పద్మాపురం సెగ్మెంట్ ఎంపీటీసీ ఓల్లేసి కుమారి,అరకు పార్లమెంట్ వైసీపీ నాయకులు అరకువేలి సూపర్ జెడ్పీటీసికమ్మిడి అశోక్ మరియు పంచాయితీ వార్డు సభ్యులు, అధికారులు, పంచాయితీ ప్రజలు పాల్గొన్నారు.బి

# ప్రజా దర్బార్ కు విశేష స్పందన

జీ.వీ ఎం.సీ 58 వార్డు పరిధి శ్రీనివాస్%జ%నగర్ లో ప్రజాదర్బార్ ఎమ్మెల్యే గణబాబు





**ములగాడ, పెన్ పవర్, నవంబర్ 06 :** జీ.వీ.ఎం.సీ పరిధి పశ్చిమ నియోజకవర్గం 58 వ వార్డు శ్రీనివాస్ నగర్ లో బుధవారం ప్రజాదర్బా ర్ కార్యక్రమాన్ని పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు నిర్వహించారు, ప్రజా దర్బార్ కు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. సామాజిక పింఛన్లు, ఇళ్ల స్థలాలు మంజూరు, కొత్త రేషన్ కార్డులు మంజూరు. ఇంటి పనుల పేరు మార్పుల కొరకు పెద్ద సంఖ్య లో దరఖా స్తులు వచ్చాయి. అప్పటి కప్పుడు అధికారుల సమక్షంలో ఎమ్మెల్యే గణ బాబు పరిష్కారానికి చొరవ చూపారు, ప్రజా ప్రతినిధు లు ఉన్నతా ధికారులతో త్వరతిగతన సమస్య ల పరిష్కారంలాంటి మంచి కార్యక్రమా న్ని నిర్వహించడం స్థానిక ప్రజలు ఎంతో సంతో%బ%షాన్ని వ్యక్తపరిచారు.

ఈ కార్యక్రమంలో జోన్-5, జోనల్ కమిషనర్ బి.రాము,ములగాడ ఎమ్మార్వో భుజంగరావు , విద్యుత్ అధికారులు ఏ.డి.జీ.వీ.ఎం.సీ అధికా రులు, రెవెన్యూ, సివిల్ సప్లయర్స్, హౌసింగ్ అధికారులు, సచివాలయం ఉద్యోగులు మరి యు, తెదేపా,జనసేన పార్టీ నాయకులు పాల్గొ న్నారు





# ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటించి అధిక దిగుబడులు పొందాలి

మండల వ్యవసాయ అధికారి మధుసూదన్ రావు




**గూడెం కొత్తవీధి,పెన్ పవర్ నవంబర్ 6:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం దామనపల్లి పంచాయతీ కట్టుపల్లి గ్రామంలో స్థానిక సర్పంచ్ కుందేరి రామకృష్ణ ఆధ్వర్యంలో మండల వ్యవసాయ శాఖ అధికారి మధుసూదన్ రావు పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా రైతులకు అవగాహన కల్పిస్తూ ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటించటం వలన రైతుల ఆరోగ్యాలు బాగుంటాయని, భూమి సారాన్ని కోల్పోకుండా ఉంటుందని, రైతులకు ఖర్చులు తగ్గుతాయని వివరించారు. అలాగే ప్రభుత్వం అందించే రాయతీ పనిముట్లను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వ్యవసాయంలో ఏదైనా సలహాలు సూచనలు కావాల్సి వస్తే నేరుగా తమను కానీ, సచివాలయంలోని అగ్రికల్చర్ అసిస్టెంట్లను కానీ సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కుందేరి రామకృష్ణ, మండల వ్యవసాయ అధికారి మధుసూదన్ రావు, ఏపీసిఎన్ఎఫ్ డివిజన్ ఎం.టీ వెంకట్, వెటర్నరీ అసిస్టెంట్ బాలయ్య, అగ్రికల్చర్ అసిస్టెంట్ జోసెఫ్, మాజీ చింతపల్లి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ అరకు ఇర్మియ, ఏపీసిఎన్ఎఫ్ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# 1/70 చట్టం గిరిజన హక్కులు చట్టాలు కాపాడండి.

ఏపీ కాంగ్రెస్ పార్టీ నాయకుడు డిమాండ్.



**అరకులో పెన్ పవర్ 6 :** అరకులోయ మండలం మాదాల పంచాయితీ దాబు గూడ కొండపైన మైనింగ్ తవ్వకాలు వ్యతిరేకంగా బుదవారం గిరిజన సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన బహిరంగ సభ పోరాటానికి కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. చిన్నస్వామి

మాట్లాడుతూ అరకు మండలము మాదల పంచాయతీ దాబుగూడ గ్రామంలో 1/ 70 చట్టం పిసా చట్టానికి వ్యతిరేకంగా ఐదో షెడ్యూల్ ప్రాంతంలో గత రాష్ట్ర ప్రభుత్వము మైనింగ్ తవ్వకాలు అనుమతులు ఇచ్చింది. దీనిని పంచాయతీ గిరిజన ప్రజలు చాలాసార్లు అనేక పోరాటాలు చేయడం ద్వారా కొన్ని రోజులు మైనింగ్ తవ్వకాలు చేపట్టకుండా నిలిపివేశారు. కూటమి రాష్ట్ర ప్రభుత్వము దీనిమీద కన్ను వేసి అదే రీతిలో మైనింగ్ తవ్వకాలు జరపడానికి పూనుకుంది.కూటమి రాష్ట్ర ప్రభుత్వము అనుమతులు మంజూరు చేసింది. దీనిని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తు మైనింగ్ తవ్వకాలు జరపకుండా కూటమి రాష్ట్ర ప్రభుత్వము ఉపసంహరించుకోవాలని. కూటమి రాష్ట్ర ప్రభుత్వము మైనింగ్ తవ్వకాలకు అనుమతులు తక్షణమే రద్దు చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్. అల్లూరి జిల్లా కలెక్టర్ పాడేరు ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి.రాజకీయ నాయకులు కూటమి తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీ గిరిజన నాయకులు సమస్య పైన స్పందించాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు జంపరంగి వెంకట బాబు సమ్మరెడ్డి బంగారు రాజు మజ్జి శ్రీకాంత్ సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కిండంగి రామారావు గిరిజన సంఘం నాయకులు రామన్న రమేష్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎస్సైను మర్యాద పూర్వకంగా కలిసిన మండల టిడిపి నాయకులు



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, నవంబర్ 06.** ముంచంగిపుట్టు మండలంలో బదిలీపై వచ్చిన నూతన ఎస్సై జే రామకృష్ణను మండల టిడిపి కూటమి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి దుస్సాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా మండల ప్రధాన కార్యదర్శి కొంతేరి జగత్ రాయ్ మాట్లాడుతూ.. మండలంలోని శాంతి భద్రతలను కాపాడాలని, ప్రజా సమస్యలను పరిష్కరించేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల ఉపాధ్యక్షులు ఎస్ బాబూజీ, ప్రధాన వనబసింగి సర్పంచ్ వి లక్ష్మణ్, కిలగడ సర్పంచ్ కె శివశంకర్, క్లస్టర్ ఇంచార్జి ఎం చిన్నిబాబు, యూనిట్ ఇంచార్జి ఎం ప్రభాకర్, చిరంజీవి పడాల్ తదితరులు పాల్గొన్నారు.

# నాటు పడవ మునిగి ఒకరు గల్లంతు





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, నవంబర్ 06.** మండలంలో గల సుజనకోట పంచాయతీ, గొడుగుల పుట్టు గ్రామానికి చెందిన పనసగుడియ సోనియా బుధవారం చేపలు వేటకు వెళ్లి పడవ మునిగిపోవడంతో మత్స్యగెడ్డలో గల్లంతయినట్టు గ్రామస్తులు సమాచారం అందించారని పంచాయతీ సర్పంచ్ వెంగడ రమేష్ తెలిపారు. ఈ విషయం తెలుసుకొని సంఘటన స్థలానికి చేరుకున్నామని, రోజంతా సాయంత్రం వరకు గాలించిన గల్లంతయిన వ్యక్తి జాడ దొరకలేదన్నారు. గురువారం ఉదయం రెవిన్యూ సిబ్బందితో, గ్రామస్తులతో గాలింపు చర్యలు చేపడతామని ఆయన తెలిపారు. నాటు పడవ మునిగి గల్లంతైన వ్యక్తి కుటుంబ సభ్యులు కన్నీరుగా విలాపిస్తున్నారు. ఈ ఘటనతో గొడుగులుపుట్టు గ్రామంలో విషాదఛాయలు అమ్ముకున్నాయి.

# అజాతశత్రువు, నిరాడంబరుడు..రెడ్డి సత్యనారాయణ మాస్టారు

టిడిపి విశాఖ జిల్లా ఉపాధ్యక్షులు నందవరపు సోములు



**గోపాలపట్నం, పెన్ పవర్, నవంబర్ 6 :** మనదేశ మాజీ ప్రధాని లాల్ బహుదూర్ శాస్త్రిజి లా అజాతశత్రువు

నిరాడంబరలు మన విశాఖ జిల్లా మాడుగుల నియోజకవర్గం మాజీ మంత్రివర్యులు రెడ్డి సత్యనారాయణ మాస్టారు(99) చనిపోవడం చాలా బాధాకరమని విశాఖ జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు నందవరపు సోములు అన్నారు. ఎంత ఎత్తుకు ఎదిగిన ఒదిగి ఉండే మనస్తత్వం ఆయనది, ఆయనతో నాకు ఉన్న అనుబంధం మర్చిపో రానిది, మరువరానిది, గొప్ప వ్యక్తిత్వం గలవారు తెలుగుదేశం పార్టీ సమావేశాల్లో ఆయనను పలుమార్లు కలవడమే కాకుండా ఎన్నికలవేళ ఆయనతో తిరగడం గొప్ప అనుభూతి అంతేకాదు ఆయన చేతుల మీదగా పురస్కారం తోపాటు సత్కారం పొందడం నా అదృష్టంగా భావిస్తున్నాను. స్వర్గీయ రెడ్డి సత్యనారాయణ సాధారణ రైతు కుటుంబంలో జన్మించి, విద్యార్థి దశ నుండే రాజకీయ లక్షణాలు అలవర్చుకొని, తాను చదివిన విద్యకు, ఉపాధ్యాయ వృత్తి చేపట్టి విధులు నిర్వర్తిస్తూనే రాజకీయాల్లోకి వచ్చి ప్రజాసేవ చేయాలన్న సంకల్పం ఆయన మదిలో నాటుకు పోవడం అదే సమయంలో నందమూరి తారక రామారావు స్థాపించిన టిడిపి పార్టీలోకి తన ఉపాధ్యాయ వృత్తిని వదులుకొని, ఎన్టీఆర్ సమక్షంలో పార్టీలోకి చేరిన సత్యనారాయణ అంచెలంచెలగా ఆయన రాజకీయ ప్రస్థానం ప్రారంభించారు. 1983 నుండి 1999 వరకు ఐదు పర్యాయాలు శాసనసభ్యులగా ఎన్నికైన ఘనత రెడ్డికే దక్కుతుంది.

ఎన్టీఆర్ క్యాబినెట్లో పశుసంవర్ధక శాఖ మంత్రిగా, తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్ట్ బోర్డు మెంబర్గా, రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్గా కూడా రెడ్డి సమర్థవంతంగా పనిచేశారు. ఉమ్మడి విశాఖ జిల్లాలో మాడుగుల నియోజకవర్గంలో ఆయన చేసిన అభివృద్ధి ఇప్పటికీ ప్రజలు మరువలేరు. ఆయన పలు రిజర్వాయర్ నిర్మాణానికి ఎనలేని కృషి చేశారు. జూనియర్ కళాశాల, టీటీడీ కళ్యాణ మండపం, ప్రభుత్వ ఆసుపత్రి, ఆర్టీసీ కాంప్లెక్స్ మొదలగు చిరస్థాయిగా నిలిచిపోయే పనులు ఆయన హయాంలోనే జరిగాయి.

# ముంచంగిపుట్టు లో జల ఉత్సవం కార్యక్రమ అవగాహన ర్యాలీ

ముంచంగిపుట్టు ఎంపీడీవో శ్రీ సాయి హర్ష






**ముంచంగిపుట్టు, పెన్ పవర్, నవంబర్ 06.** జల ఉత్సవం కార్యక్రమం లో భాగంగా ముంచంగిపుట్టు మండల ఎంపీడీవో ఎం శ్రీ సాయి హర్ష ఆధ్వర్యంలో మండల అభివృద్ధి కార్యాలయం నుండి నాలుగు రోడ్ల కూడలి మీదుగా జల ఉత్సవ్ అవగాహన ర్యాలీ బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా జల ఉత్సవం కార్యక్రమం పంచాయితీ గ్రామాల పరిధిలో నీటి వనరులపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు. త్రాగునీటి ట్యాంకు లు పరిశుభ్రపరచడం నీటి వనరులపై సర్వే చేపట్టడం క్లోరినేషన్ నీటి లీకేజీల నరికట్టుట పాఠశాలల్లో కాలేజీల్లో నీటి సమస్యలపై గుర్తించటం దీని యొక్క ఉద్దేశం అన్నారు. నీటి స్వచ్ఛత పరీక్ష మరియు చేతులు శుభ్రపరచుట ఉపాధ్యాయులకు శిక్షణ తో పాటు విద్యార్థులకు అవగాహన నీటి నాణ్యత ప్రయోగాలు చేపట్టాలన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మించిన నీటి వనరులను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఈజీఎస్, ఏపీవో నాయుడు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, ఐసిడిఏ సూపర్వైజర్లు, ఆశా కార్యకర్తలు ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది,తోపాటు ఎంజీఎన్ఆర్జిఎస్ సిబ్బంది తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇసుక పై శాంతియుతంగా ధర్నా చేసే నైతిక అర్హత గణేష్ కు లేదు.......

- టిడిపి సీనియర్ నాయకులు,మాజీ జడ్పిటిసి కరక సత్యనారాయణ.......



**నాతవరం, పెన్ పవర్ (నవంబరు 06):** ఇసుకకు సంబంధించి మాజీ శాసనసభ్యులు ఉమా శంకర్ గణేష్ కు శాంతియుతంగా ధర్నా చేసే నైతిక అర్హత లేదని టిడిపి సీనియర్ నాయకులు, మాజీ జడ్పిటిసి కరక సత్యనారాయణ అన్నారు.బుధవారం నాతవరం మండలంలో గల వర్తక సంఘం కళ్యాణ మండపంలో నిర్వహించిన మండల అధికారులు నాయకుల ఆత్మీయ పరిచయ వేదిక సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ ఇసుకకు సంబంధించి గత ప్రభుత్వంలో ఉన్న నాయకులు కాని,గత వైసిపి మాజీ ఎమ్మెల్యే గణేష్ గాని మాట్లాడే అర్హత లేదని, రాష్ట్రవ్యాప్తంగా ఒక సంవత్సరం పాటు ఇసుక దొరకని దుస్థితి తీసుకొచ్చి,సుమారు 40 లక్షల మంది కార్మికులు పస్తులు ఉండి ,400 మంది భవన నిర్మాణ కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్న దుస్థితికి తీసుకొచ్చింది మీరు కాదా అని ప్రశ్నించారు. మాతవరం మండలంలో ఇసుకకు సంబంధించి ఎడ్ల బళ్ళు దగ్గర రెండు కోట్ల రూపాయలు వసూలు చేసింది మీరు మీ నాయకులు కాదా అని ప్రశ్నించారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి వార్వలేక, తమ ఉనికిని చాటుకోవడానికి ఇటువంటి పనికిరాని, చేతకాని ధర్నాలు చేస్తున్నారని విమర్శించారు.కాబట్టి మాజీ ఎమ్మెల్యే గణేష్ తన వైఖరిని మార్చుకొని ప్రస్తుత ప్రభుత్వ అభివృద్ధికి సహకరించండని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ, బిజెపి మాజీ మండల పార్టీ అధ్యక్షులు లాలం వెంకటరమణ, బిజెపి నియోజకవర్గ నాయకులు గవరెడ్డి త్రినాథ్, గుమ్మడి కొండ టిడిపి మాజీ సర్పంచ్ సుర్ల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ ఎడిషనల్ డిజిపి సిఐడి ఏపీ వారి ఆదేశాల మేరకు..

అఘాయిత్యాల నివారణపై చైతన్యం” అనే అంశంపై వర్క్ షాప్

**అనకాపల్లి, పెన్ పవర్, నవంబర్ 6 :** ఎన్ రవిశంకర్ అయ్యనార్ ఐపీఎస్ ఎడిషనల్ డిజిపి సిఐడి ఏపీ వారి ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అన్ని జిల్లాలలో వర్క్ షాప్ అవగాహనపై “షెడ్యూల్ కుల సంఘాల సాధికారత మరియు వారిపై అఘాయిత్యాల నివారణపై చైతన్యం” అనే అంశంపై వర్క్ షాప్స్ కండక్ట్ చేశారు. అందులో భాగంగా అనకాపల్లి జిల్లాలో అనకాపల్లి పట్టణంలో వివేకానంద చారిటబుల్ ట్రస్టు నందు డా. జి. ప్రేమ్ కాజల్, సీఐడీ విశాఖపట్నం ప్రాంతీయ అధికారి వారి ఆధ్వర్యంలో సిఐడి డి.ఎస్.పి ఎం.నాగేంద్ర భూపాల్ పర్యవేక్షణలో ఎం శేషు సిఐ అధ్యక్షతన పై అంశంపై వర్క్ షాప్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి డి.దయానిధి, డిపిఆర్ఓ, అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఎల్ మోహన్ రావు అడిషనల్ ఎస్పీ, క్రైమ్స్, అనకాపల్లి, ఏ.వీర బాబు, సూపరింటెండెంట్, బీసీ వెల్ఫేర్, అనకాపల్లి, ఎంజేవీఎన్ కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, అనకాపల్లి, జి మరియమ్మ, దళిత మహిళ శక్తి జిల్లా ప్రెసిడెంట్ అనకాపల్లి, ఆర్. మధుబాబు మెంబర్ దళిత మహిళ శక్తి, ఎం గణేష్, ఎస్సీ, ఎస్టీ హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు, అనకాపల్లి, సిఐడి డిఎస్పి కే కుమార్ స్వామి, సిఎల్ఎస్, ఎస్ఐఎస్ మరియు స్టాఫ్ సిఐడి తరఫున పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఆదిత్య డిగ్రీ కాలేజ్, హిమ శేఖర్ కాలేజ్, డివిఎన్ కాలేజ్ల విద్యార్థులు, అనకాపల్లి పోలీస్ సిబ్బంది, వివిధ ఎన్జీవోస్ ఆర్గనైజేషన్ సభ్యులు మరియు విశాఖపట్నం సిఐడి సిబ్బంది పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో వక్తలు ఎస్సీ అండ్ ఎస్టీ పిఓఏ యాక్ట్ గూర్చి, కేసుల రిజిస్ట్రేషన్ గూర్చి, ఇన్వెస్టిగేషన్లో, తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి, ఎస్సీ ఎండ్ ఎస్టీ పిఓఏ యాక్ట్ లో బాధితుల పరిహారం, హక్కుల గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమం అనంతరం నిర్వాహకులు-సిఐడి , రీజినల్ ఆఫీసు, విశాఖపట్నం, ఏపీ వారు కార్యక్రమానికి హాజరైన వారికి పరీక్ష నిర్వహించి వారికి బహుమతులు అందజేయడం జరిగింది.

# ఎస్.హెచ్.జి ప్రొఫైల్ యాప్ వినియోగం పై ఆర్.పి.లకు శిక్షణ.






- జీ.వీ.ఎం సీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ .

**విశాఖ దక్షణం, పెన్ పవర్, నవంబర్ 06. :** ఆర్.పి లు ఒక శక్తిగా ఉండాలని స్లమ్ అనే పదం కు మార్పుపలికేలా విధులు నిర్వహించాలని, ప్రజలకు సేవలందించడం లో, పథకాల అమలు లో అవగాహన చేపట్టడం పై ఆర్.పి లు చిత్తశు ద్దితో విధులు నిర్వహించాలని జీ.వీ.ఎం.సీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ పేర్కొన్నా రు బుధవారం ఆయన గురజాడ కళాక్షేత్రంలో ఎస్ హెచ్ జి ప్రొఫైల్ యాప్ వినియోగం, విధి విధానాలపై జీవీఎంసీ స్థాయిలో ఆర్.పి లకు వర్క్ షాప్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా జీ.వీ.ఎం.సీ కమిషనర్ మాట్లాడుతూ ఆర్పీలు ఒక శక్తిగా ఉండాలని స్లమ్ అనే పదానికి మార్పుకు నాంది పలుకుతూ విధులు నిర్వహించాలని, పేదరిక నిర్మూలన పట్ల చిత్తశుద్ధితో పనిచేయాలని ఆ దిశగా ఈ ఎస్.హెచ్.జి ప్రొఫైల్ యాప్ ను నవంబర్ 31 లోగా పూర్తి వివరాలతో నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని కమీషనర్ ఆర్పీ లకు సూచించారు. ప్రధానంగా ఆర్పీలు వారి వారి ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలకు ప్రతి ఇంట రోజు ఉత్పత్తి అయ్యే వ్యర్థాల విభజన, సేకరణ, తరలింపు, రోడ్ల పరిశుభ్రత, కాలువల లో వ్యర్థాలు పేరుకు పోకుండా గమనించి వాటిని నిర్ణీత సమయంలో పరిశుభ్రత దిశగా మార్పుకు సహకరించాలని, అపరిశుభ్రత నిర్మూలనకు ఆర్పీలు నడుం బిగించాలని ఆదేశించారు. ఇప్పటికే ప్రగతిలో ఆర్పీలు చాలామంది వెనుకబడి ఉన్నారని ఆర్పీలు ప్రగతి మార్పుకు నాంది పలకాలని, ముఖ్యంగా కోవిడ్ తర్వాత చాలా కుటుంబాలు పేదరికంలోకి వెళ్లాయని, అటువంటి వారికి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో పథకాలు, విధివిధానాలను, రూపొందించింద న్నారు. ముఖ్యంగా పిల్లల చదువులకు, అక్కరలేని ఆడంబరాలకు ప్రజలు విపరీతమైన ఖర్చులు చేసి పేదరికంలోనికి వెళ్ళిపోతున్నారని అటువంటివారిని గమనించి వారికి పేదరికానికి గురికాకుండా సలహాలు అందించి వారికి అవగాహన కల్పించాలన్నారు.ఈ ఎస్ హెచ్ జి యాప్ లో వాస్తవాలు నమోదు చేయడం ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందేందుకు అర్హులను సులభంగా గుర్తించగలమన్నారు. ముఖ్యంగా ప్రతి కుటుంబ ప్రొఫైల్ ను గమనించి పారదర్శక విధానానికి కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన వారికి అందేలా విధులు నిర్వహించాలన్నారు. జీవన ప్రమా ణాలు మెరుగు పర్చడానికి కావలసిన అవగా హన కార్యక్రమాలు చేపట్టాలని, వివిధ స్వయం సహాయక సంఘముల ( ఎస్.హెచ్.జి) యొక్క వాస్తవ వివరాలు పొందు పరచ వలసినదిగా మరియు పారిశుద్య మెరుగు దలకు ఆర్.పి.లు అందరు సహకరించవలసినదిగా సంఘ సభ్యు లకు కమీషనరు ఆదేశించారు.అనంతరం అదనపు కమీషనరు డి.వి.రమణ మూర్తి, పిడి-యుసిడి పి.ఎమ్.సత్యవేణి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ద్వారా స్వయం సహాయక సంఘాల యొక్క స్థితి గతులు మరియు సంఘ సభ్యుల యొక్క జీవన విధానము విషయ సేకరణలో తేడాలు గాని లోటు పాట్లు ఉంటే సవరణ చేయుటకు నిర్దేశించిన సంఘాల యొక్క డేటా ప్యూరిఫికేష న్ చేసుకొనుటకు అందుకు సంబందించిన కొత్తగా ప్రవేశపెట్టిన ఎస్ హెచ్ డి ప్రొఫైలింగ్ యాప్ ను ప్రవేశ పెట్టడమైనదన్నా రు.ఎన్.యు ఎల్.ఎమ్.2.0 ద్వారా వివిధ రంగాలలో దుర్బ లమైన జీవన ప్రమాణాలు అనుభవిస్తున్న ప్రజలను గుర్తించి అనగా నిర్మాణరంగ కార్మికు లు, రవాణారంగ కార్మిక, రిక్షా పుల్లర్స్, కార్ట్ పుల్లర్స్ మొదలగువారు), గిగ్ వర్కర్స్, డొమెస్టిక్ వర్కర్స్, వేస్ట్ వర్కర్స్, కేర్ వర్కర్స్ లకు సంభందించి జీవన ప్రమాణాలపై స్లమ్ సమాఖ్య రిసోర్స్ పర్సన్స్ కు, కమ్యూనిటీ ఆర్గనైజర్లకు, పట్టణ సమాఖ్య రిసోర్స్ పర్సన్స్ కు, ఏ.పీ.డి లకు శిక్షణ మరియు అవగాహన కార్యక్రమం మెప్మా రాష్ట్ర ప్రధాన కార్యాలయం నుండి వర్చువల్ గా నిర్వహించబడినదన్నారు. ఈ శిక్షణ కార్యక్రమానికి మెప్మా మరియు యు.సి.డి కి సంభందించిన సుమారు 1242 మంది హాజరు కావడం సంతోష దాయకమన్నారు.

ఈ కార్యక్రమం లో ప్రాజెక్ట్ అధికారులు, డిప్యూ టీ ప్రాజెక్ట్ అధికారులు, మెప్మ యుసిడి కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నరు.



# అధికారులు,నాయకులు సమన్వయంతో పనిచేసి మండల అభివృద్ధికి తోడ్పడాలి....





- టిడిపి సీనియర్ నాయకులు,మాజీ జెడ్పిటిసి కరక సత్యనారాయణ....
- నీటి సంఘం ఎన్నికలకు సిద్ధం కావాలి......
- మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ..........

**నాతవరం పెన్ పవర్ (నవంబరు 06):** ఇటు నాయకులు,అటు అధికారులు సమన్వయంతో పనిచేస్తే మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించవచ్చునని టిడిపి సీనియర్ నాయకులు, మాజీ జడ్పిటిసి కరక సత్యనారాయణ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన నాతవరం లో గల వర్తక సంఘం కళ్యాణ మండపంలో అధికార పార్టీ నాయకులు, మండల స్థాయి అధికారుల పరిచయ వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి కరక సత్యనారాయణ మాట్లాడుతూ కోట విప్రోత్తం అధికారంలోకి వచ్చిన తర్వాత శాసనసభ స్పీకర్ నాతవరం మండలానికి సిసి రోడ్లు, డ్రైనేజీలకు సంబంధించి సుమారు 7 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేయడం జరిగిందని,అంతేకాకుండా రానున్న రోజుల్లో మరిన్ని నిధులతో గ్రామాలు అభివృద్ధి చేయడానికి స్పీకర్ ఎంతో చొరవ చూపుతున్నారని, ఈ విధంగా వచ్చినటువంటి నిధులను సద్వినియోగం చేయాలంటే ఒకవైపు అధికారులు,మరొకవైపు అధికార పార్టీ నాయకులు సమన్వయంగా పనిచేసినప్పుడే మండలాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించగలమని ఆయన అన్నారు.శాసనసభ స్పీకర్ అయ్యన్న పాత్రుడు సూచన మేరకు అధికారులను,పార్టీ నాయకులను ఒకరికి ఒకరు పరిచయం చేసుకొని వేదుకును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ మాట్లాడుతూ మండల స్థాయిలో ఏ అధికారైన పని చేయకపోతే నర్సీపట్నం సబ్ డివిజనల్ రెవెన్యూ అధికారి వారికి తెలియపరచాలన్నారు. రాబోయే నీటి సంఘాల ఎన్నికలుకు సిద్ధం కావాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ ఏ వేణుగోపాల్, మాజీ ఎంపీపీలు నేతల విజయ్ కుమార్,సింగంపల్లి సన్యాసి దేముడు,టిడిపి సీనియర్ నాయకులు వనిమిన సూర్యారావు మాజీ ఎంపీటీసీ అప్పిరెడ్డి మాణిక్యం, బిజెపి మాజీ మండల పార్టీ అధ్యక్షులు లాలం వెంకటరమణ , జనసేన మండల పార్టీ అధ్యక్షులు వెలగుల వెంకటరమణ, అధ్యక్షులు లోవరాజు, మండల రైతు సంఘం అధ్యక్షులు పైల సూరిబాబు, మండల బీసీ సంఘం అధ్యక్షులు పారుపల్లి వెంకటరమణ, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు బంగారు సూరిబాబు,బిజెపి నియోజకవర్గ నాయకులు గవరెడ్డి త్రినాథ్,ఇటంశెట్టి సీతారాం, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శెట్టి నానాజీ, టిడిపి సీనియర్ నాయకులు కొంద్రు మరిడియ్య,అప్పన్న దివాణం,ఎస్.బి.పట్నం సర్పంచ్ సతీష్, మండలంలో గల కూటమీ నాయకులు, టిడిపి అనుబంధ కమిటీ అధ్యక్షులు,ఉపాధ్యక్షులు, మండల స్థాయి అధికారులు వివిధ శాఖల గ్రామస్థాయి అధికారులు,టిడిపి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.









## రక్తదాన శిబిరం కార్యక్రమంలో..

పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబు





**ఎన్ఏడి, పెన్ పవర్, నవంబర్ 6 :** జీవీఎంసీ 52వ వార్డు, మర్రిపాలెం ఉడా లేఅవుట్ లో రాపేటి రాము జన్మదిన సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం కార్యక్రమానికి పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే పెథకం శెట్టి గణబాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. రాపేటి రాము పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటుచేసిన రక్తదానం కార్యక్రమలో పాల్గొన్న రక్తదాన దాతలకు ప్రశంస పత్రాలను ఎమ్మెల్యే గణబాబు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రెటరీ వాసుదేవరావు, కమాండర్ మూర్తి, రాజు పాల్గొన్నారు.

# గంజాయి కేసులో ముగ్గురుకి జైలు శిక్ష

- ఒక్కొక్కరికి 10 వేల రూపాయల జరిమానా
- ముంచంగిపుట్టు ఎస్ఐ జే రామకృష్ణ.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, నవంబర్ 06.** అల్లూరి జిల్లా, ముంచంగిపుట్టు పోలీస్ స్టేషన్ లో 2013 సంవత్సరంలో గంజాయి కేసులో ముద్దాయిలుగా ఉన్న ముగ్గురు కి చోడవరం 9వజిల్లా అదనపు జడ్జి ఏడాది జైలు శిక్ష, పదివేల రూపాయలు జరిమానా విధించినట్లు ముంచంగిపుట్టు ఎస్సై జె రామకృష్ణ అన్నారు. బుధవారం ఎస్సై రామకృష్ణ అందించిన వివరాల ప్రకారం.. 2013 సంవత్సరంలో గంజాయి కేసులో ముగ్గురు ముద్దాయిల వివరాలు జోలాపుట్, బరడ పంచాయతీ చెందిన వానిగా, ఒడిస్సా చిత్ర కొండ కు చెందిన వంతాల సురేష్, వంతాల సుక్కు, సీసా సోన్ను లకు ఒక్కొక్క సంవత్సరం కఠిన కారాగార శిక్షతో 10000రూ జరిమాన విదిస్తూ చోడవరం 9వ జిల్లా ఆదనపు జడ్జి కోర్టు బుధవారం తీర్పునిచ్చినట్లు ఎస్ఐ అన్నారు. ఈ నేపథ్యంలో గంజాయి రవాణా నేరస్తులకు శిక్ష పడే విధంగా దర్యాప్తు సమగ్రంగా జరుపుతామన్నారు. చట్టం నుంచి తప్పించుకొనే వెసులుబాటు లేకుండా కఠిన చర్యలు ఉంటుందని ఎస్ఐ రామకృష్ణ అన్నారు.

# హిస్టరీ షీట్లు కలిగిన వ్యక్తులపై నిఘా పెట్టాలి





- విజయనగరం జిల్లా ఎ.స్పీ వకుల్ జిందల్,
- వార్షిక తనిఖీల్లో భాగంగా పెద మానాపురం పోలీసు స్టేషను సందర్శించి
- పోలీసు స్టేషను పరిసరాలు, ప్రాపర్టీ రూం, లాకప్ సెల్స్, సీజ్డ్ వాహనాలను పరిశీలించి
- పోలీసు స్టేషను రికార్డులు తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**క్రైమ్ బ్యూరో రిపోర్టర్,విజయనగరం, నవంబర్ 06:**వార్షిక తనిఖీల్లో భాగంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐ.పి.ఎస్ బుధవారం పెద్దానాపురం పోలీసు స్టేషను సందర్శించి, స్టేషను పరిసరా లు, లాకప్ సెల్స్, ప్రాపర్టీ రూం పరిశీలించారు. స్టేషన్ ప్రాంగణంలో జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మొక్కను నాటారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐ.పి.ఎస్ – పోలీసు స్టేషను ప్రాంగణంలో సీజ్ చేసి ఉన్న ద్విచక్ర మరియు ఇతర వాహనాలను పరిశీలించి, ఏ నేరంలో ఏ తరహా వాహనాలను సీజ్ చేసినది, అధికారుల ను అడిగి తెలుసుకున్నారు. వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలను సాధ్యమైనంత వరకు డిస్పోస్ చేసే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు. పోలీసు సిబ్బందితో మాట్లాడి వారికి దత్తతగా అప్పగించిన గ్రామాలను వారం లో ఒకసారి విధిగా సందర్శించాలని, గ్రామంలో జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలు, భూతగదాలు, గొడవలు, వివిధ రాజకీయ పార్టీల వైరంలు, పాత నేరస్తులు, హిస్టరీ షీట్లు కలిగిన వ్యక్తుల, గంజాయి రవాణా, విక్రయాలు, వినియోగం గురించి సమాచారం సేకరించి, ఉన్నతాధికారులకు అందజేయాలన్నారు. పోలీసు సిబ్బందితో జిల్లా ఎస్పీ మమేకమై, వారి సమస్యలను అడిగి తెలుసుకొని, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టారు. హిస్టరీ షీట్లు కలిగిన వ్యక్తుల ప్రవర్తన, జీవనశైలి, జీవనోపా ధికి వారు చేస్తున్న వృత్తుల గురించి ఆరా తీయాలని, వారిపై నిఘా పెట్టాలని అధికారు లు, ఎమ్మెస్.పిలను, దత్తత కానిస్టేబుళ్లను జిల్లా ఎస్పీ ఆదేశించారు. ప్రతీ శనివారం వారిని స్టేష నుకు పిలిపించి, సత్ప్రవర్తన కొరకు కౌన్సెలింగ్ చేయాలని, వారు జీవనోపాధికి ప్రస్తుతం వారు ఏ పనులు చేస్తున్నది, డబ్బులు ఏవిధంగా ఖ ర్చు చేస్తున్నది అన్న అంశాల గురించి విచారణ చెయ్యాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రీ య రహదారిపై ప్రమాదాల నియంత్రణకు చర్య లు చేపట్టాలన్నారు. బ్లాక్ స్పాట్స్ వద్ద కాషనరి బోర్డులను, స్థాపర్స్, లైటింగ్ ఏర్పాటు చేసేందు కు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అనంత రం, పోలీసు స్టేషనులో నమోదై, దర్యాప్తులో ఉన్న కేసులు, వివిధ న్యాయ స్థానాల్లో ట్రయల్స్ లో ఉన్న గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల సిడీ ఫైల్స్ ను జిల్లా ఎస్పీ పరిశీలించి, కేసుల దర్యాప్తు పూర్తి చేసేందుకు అధికారులకు దిశా నిర్దేశం చేసారు. కేసుల్లో నిందితులు శిక్షింపబడే విధంగా సాక్ష్యాలను, సాంకేతిక ఆధారాలను సేకరించి, దర్యాప్తు పూర్తి చేయాలన్నారు. వివిధ స్టేషన్ రికార్డ్స్, జనరల్ డైరీ, పార్టు 1–5 రికార్డ్స్, హిస్టరీ షీట్స్, ప్రాసెస్ రిజిష్టరు, ఎఫ్.ఐ.ఆర్ ఇండెక్స్, కె .డి చెక్ రిజిష్టరు, క్రైమ్ చార్ట్, క్రైమ్ అబ్స్ ట్రాక్ట్, బీట్ బుక్స్ లను జిల్లా ఎస్పీ తనిఖీ చేసారు. గ్రామ స్థాయిలో గంజాయి విక్రయాలు, వినియోగం, రవాణా చేసున్న వారి సమాచారం సేకరించి, వారిపై కఠినంగా వ్యవహరించాలన్నా రు. గంజాయి రవాణా చేస్తూ పట్టుబడిన నింది తులు శిక్షింపబడే విధంగా సాక్ష్యాలు, సాంకేతిక ఆధారాలు సేకరించి, కోర్టులో ప్రవేశ పెట్టాలన్నా రు. స్టేషను పరిధిలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా చర్యలు చేపట్టా లని అధికారులను ఆదేశించారు. నేరాల నియంత్రణకు ఇన్ఫార్మర్ వ్యవస్థను మెరుగు పర్చుకోవాలని, సమాచార సేకరణకు ఎం.ఎస్ పి. దత్తత గ్రామ పోలీసుల సేవలను సమర్ధవం తంగా వినియోగించు కోవాలన్నారు. సైబరు మోసాలు జరగకుండా చూడాలని, ప్రజలకు సైబరు మోసాలు, డిజిటల్ అరెస్టు, ఏటీఎం మోసాలు గురించి ప్రజలకు అవగాహన కల్పిం చాలని, సైబరు మోసానికి గురైతే 1930 కు లేదా సైబరు క్రైమ్ పోర్టల్ లో ఫిర్యాదు నమో దు అయ్యే విధంగా చూడాలని, బ్యాంకు ఖాతాల్లో ఫ్రీజ్ అయిన నగదు బాధితులకు అందే విధంగా చర్యలు చేపట్టాలని అధికారు లను జిల్లా ఎస్పీ ఆదేశించారు. దొంగతనాలు, రోడ్డు ప్రమాదాలను, మహిళల భద్రతకు, గంజాయి రవాణా నియంత్రణకు పోలీసులు చేపడుతున్న చర్యలను పెద మానాపురం ఎస్సై ఆర్.జయంతి, గజపతినగరం సి.ఐ జి.ఎ.వి. రమణ, బొబ్బిలి డిఎస్పీ పి.శ్రీనివాసరావు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ గార్కి వివరించారు.

అనంతరం, వృద్దులు, మహిళలకు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ పండ్లు, దుప్పట్లు, చీరలు పంపి ణీ చేసారు.

ఈ కార్యక్రమంలో బొబ్బిలి డిఎస్పీ పి.శ్రీనివాస రావు, గజపతినగరం సిఐ జి.ఎ.వి.రమణ, ఎస్బి సిఐ ఎ.వి.లీలారావు, పెద మానాపురం ఎస్సై ఆర్.జయంతి, గజపతినగరం ఎస్.ఐ కే.లక్ష్మణ రావు, బొండపల్లి ఎస్సై యు.మహేష్, బూర్జువ లస ఎస్సై రాజేష్ మరియు ఇతర పోలీసు అధికారులు, ఎం.ఎస్.పి లు, దత్తత పోలీసులు పాల్గొన్నారు.

# తప్పు చేసి తప్పు అనడం తప్పు:

**–భారత్ ఆదివాసి పార్టీరాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు**

**చింతపల్లి పెన్ పవర్ నవంబర్ 6 :–** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండి తప్పు చేసి ఇప్పుడు తప్పు అనడం తప్పని భారత ఆదివాసి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుల తీరుని తప్పుబట్టారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు జిఓ3ని సుప్రీంకోర్టు రద్దు చేయగా అప్పటి ప్రభుత్వంతో మాట్లాడి ప్రత్యామ్నాయ జిఓ తీసుకొనిరావొచ్చు లేదా షెడ్యూల్డ్ ప్రాంత నియమకాల చట్టం తీసుకొనిరావొచ్చని, తీసుకొని రమ్మని అప్పటి గిరిజన శాసన సభ కమిటీ అధ్యక్షుడైనా తెల్లం బాలరాజు గారి ద్వారా అప్పటి ముఖ్యమంత్రికి తెలియపర్చినప్పటికి వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోలేదు. తెదేపా అధినేత చంద్రబాబు అరకు బహిరంగ సభలో జిఓ3 తీసుకొస్తానన్నప్పటికి అరకు పార్లమెంట్, అరకు,
పాడేరు అసెంబ్లీ స్థానాలలో వైయస్సార్ సిపికి ఆదివాసీ ప్రజలు ఓట్లు వేసి గెలిపించారు. మొత్తం ఏడు గిరిజన నియోజకవర్గాలు ఉండగా రెండు తప్పా మిగతా ఐదు నియోజకవర్గాలు కూటమి గెలిచింది. ఒక వైపు జిఓ3 ఇస్తానన్న ఓట్లు వేయకుండా, అవకాశం ఉన్నప్పటికి కొత్త జిఓ కానీ కొత్త చట్టం కానీ ఇవ్వని పార్టీకి ఓటు వేసిన ఆదివాసీల పరిస్థితి పుట్టింటోడు తరిమేసాడు కట్టుకున్నోడు వదిలేసాడు అన్న చందంగా ఉంది. అయితే ఆదివాసీల ఓట్లు వేయించుకొన్న ఆదివాసీ ఎమ్మెల్యేలు, ఎంపీ ఆదివాసీల పక్షాన ముఖ్యమంత్రిని కలిసి ఆదివాసీల వేదన, ఆవేదనను తెలియపర్చి, ప్రాధేయపడి కొత్త జిఓని కానీ చట్టాన్ని కానీ తీసుకొని రావాలి కానీ మీరు జగన్నామస్వరంతో ఉంటే ఆదివాసీలకు తీవ్రనష్టం జరుగుతుంది. ముఖ్యమంత్రి చంద్రబాబుని జగన్మోహన్ రెడ్డి విమర్శించినట్లు ఆదివాసీ ప్రతినిధులుగా మీరు విమర్శిస్తే మీకు జగన్మోహన్ రెడ్డి దగ్గర మంచి మార్కులు రావొచ్చెమో గానీ మీ వల్ల ఆదివాసీలకు తీవ్ర నష్టం జరుగుతుంది. ఎన్నికల్లో రాజకీయం మిగతా సమయంలో లాబియింగ్ చేయకపోతే ప్రమాదమని ఆయన హెచ్చరించారు.



# పీఎం జన్ మన్ గృహాలకు 5 లక్షల రూపాయలు పెంచాలి




- సిపిఎం పార్టీ జిల్లా ప్రథమ మహా సభ జయప్రదం చేయండి
- సిపిఎం జిల్లా కార్యదర్శి అప్పలనర్స, కొర్ర త్రినాథ్.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, నవంబర్ 06.**పివిటిజి తెగ అభివృది పథకం పీఎం జన్ మన్ గృహ నిర్మాణానికి 5 లక్షల రూపాయలు కేటాయించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి పి. అప్పలనర్స కేంద్ర ప్రభుత్వాని డిమాండ్ చేశారు. ముంచంగిపుట్టు సిపిఎం పార్టీ కార్యాలయంలో పార్టీ మండల కమిటీ సమావేశానికి పార్టీ జిల్లా కార్యదర్శి పి. అప్పలనర్స ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. అత్యంత వెనుక బడిన పివిటిజి ల అభివృది కోసం కేంద్ర ప్రభుత్వం పీఎం జన్ మన్ పథకాన్ని ప్రారంభంచారని, దాని ద్వారా 11 శాఖల వారీగా దేశ వ్యాప్తంగా అభివృదికి 24 వేల కోట్లు కేటాయించారని తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో సుమారు 25 వేల పివిటీజి కుటుంబాలకు ఇల్లు నిర్మాణానికి ప్రభుత్వం నిధులు కేటాయించినప్పటికీ నిర్మాణ సామాగ్రి ధరలు పెరిగిందని, నిర్మాణ ఖర్చులు పెరిగిందని, మారుమూల గ్రామాల్లో ఉన్న పివిటిజి లకు నిర్మాణానికి 2 లక్షలు 39 వేలు సరిపోదని, ప్రతి పివిటీజి ఇల్లు నిర్మాణానికి 5 లక్షలు రూపాయలు చొప్పున మంజూరు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు డిమాండ్ చేస్తున్నామన్నారు. పివిటిజి 52 శాతం కన్నా ఎక్కువగా ముంచంగిపుట్టు మండలంలో ఉన్నారని పీఎం జన్ మన్ పథకంలో భాగంగా సంక్షేమ అభివృద్ధి పథకాలు అమలుపై నేటికీ ప్రారంభం చేయలేదని అన్నారు. రోడ్డు, సామాజిక భవనాలు, త్రాగు నీరు, విద్య అభివృద్ధి కార్యక్రమాలు అమలుకు ప్రభుత్వం చిత్తుద్ధితో కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. గంజాయి రవాణాకు ప్రభుత్వ చర్యలను ఆహ్వానిస్తున్నామని, అదే సమయంలో ఉపాధి ఉద్యోగం లేక వలసలు పెరిగిందని, ఈ మండలంలో చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటు చేయాలన్నారు. గంజాయి ప్రభావిత ప్రాంతాలను కరువు మండలలుగా ప్రభుత్వం ప్రకటించి రైతులను ఆదుకోవాలని, గంజాయి పేరుతో అమాయక ఆదివాసులను చిత్ర హింసలు చేయవద్దని విజ్ఞప్తి చేశారు. ఆదివాసీ రిజర్వేషన్ చట్ట బద్దత తరువాతనే ఏజెన్సీ ప్రాంతాల్లో ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని, మెగా డీఎస్సీ ద్వారా ఆదివాసీలకు తీవ్ర నష్టం జరుగుతుందని అన్నారు. ఆదివాసీ రిజర్వేషన్ జిల్లా సమగ్ర అభివృది కై పార్టీ జిల్లా మహా సభ డిసెంబర్ లో 4,5 న పాడేరులో జరుగుతుందని, దానికి జయప్రదం చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇందులో సిపిఎం మండల కార్యదర్శి పి.భీమరాజు, కె.త్రినాథ్, ఎంఎం శ్రీను, నారాయణ, శంకర్,లైకన్ పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రవర్తన నియామవాళి అమలుకు సహకరించాలి

- ఎంపీడీఓ శ్రీనివాస విశ్వనాథ్



**మారేడుమిల్లి, పెన్ పవర్, నవంబర్ 6 :** శాసనమండలి ఎన్నికలు త్వరలో జరగనున్న నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియామవాళి అమలులో ఉన్నదని, నిక్షపక్షపాతంగా ఎన్నికలు జరపాలంటే అందరు ఎన్నికల కోడ్ నియామవాళిని పాటించాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్ అన్నారు. కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాలు మేరకు మండలంలో మోడల్ కోడ్ అఫ్ కాండక్ట్ కఠినంగా అమలుచేయడం జరుగుతుందని, ఇప్పటికే అధికారులకు ఆదిశగా ఆదేశాలు జారీ చేసామన్నారు. గ్రామ పంచాయతీలలో, సచివాలయం పరిధిలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఎన్నికల నియామవాళిని అతిక్రమించిన సిబ్బందిపై చర్యలుంటాయని అన్నారు. రాజకీయ పార్టీ నాయకులు, కార్యకర్తలు అనుభంద సంఘాల వ్యక్తులు ఎన్నికల ప్రవర్తన నియామవాళిని గౌరవించి మండలంలో ఎలక్షన్ కోడ్ అమలుకు సహకరించాలని ఎంపీడీఓ శ్రీనివాస విశ్వనాథ్ కోరారు.

## సెల్ టవర్లు ఫుల్ సర్వీసులు నిల్



**వై రామవరం,పెన్ పవర్ ,నవంబర్ 6 :** మండలంలో బిఎస్ఎన్ఎల్ టవర్లు ఫుల్లుగా ఉన్న సర్వీసులు మాత్రం లేవని వినియోగదారుల ఆరోపిస్తున్నారు.

మండలంలోని ప్రతి మారుమూల గ్రామాలలో బిఎస్ఎన్ఎల్ టవర్లు నిర్మించారని, చాలా టవర్లు నేటికీ వినియోగంలోనికి రాలేదని బిఎస్ఎన్ఎల్ వినియోగదారుల ఆరోపిస్తున్నారు. ప్రతి ప్రభుత్వ ఆఫీసులలో బిఎస్ఎన్ఎల్ నెట్వర్క్ లతోనే కంప్యూటర్ లు పని చేస్తున్నాయని అంటున్నారు. నిత్యం సర్వీస్ లలో అంతరాయం ఏర్పడడంతో బ్యాంకు లావాదేవీలు కూడా స్తంభించిపోతున్నాయని అంటున్నారు. ఏజెన్సీలోని ప్రతి ప్రభుత్వఉద్యోగి ఫేషియల్ అటెండెన్స్ వేయడం కొరకు బిఎస్ఎన్ఎల్ సర్వీసులు ఎంతో అవసరం అని అంటున్నారు. వై రామవరం, చవిటి దిబ్బలలో ఉన్న సెల్ టవర్ లను 4జి గా చేశారని, మిగిలిన టవర్లకు కనెక్టివిటీ ఇవ్వలేదని ఆరోపిస్తున్నారు. ఇకనైనా బిఎస్ఎన్ఎల్ అధికారులు స్పందించి నిర్మాణం పూర్తయిన టవర్లకు కనెక్టివిటీ ఇవ్వాలనివినియోగదారులు కోరుచున్నారు.

## సత్య దీక్ష మాల ధారణ చేసిన 82 మంది భక్తులు.



**ఏలేశ్వరం, పెన్ పవర్, నవంబర్6:** స్థానిక అనంతలక్ష్మి సమేత శ్రీ సత్యనారాయణ స్వామి సన్నిధిలో 82 మంది భక్తులు సత్యదీక్ష మాలధారణ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. నల్లమిల్లి కృష్ణబాబు ఆధ్వర్యంలో మాలాధారణ చేసి సత్య దీక్ష బూనిన భక్తులు 18 రోజులపాటు దీక్షలో ఉంటారు. ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవర దేవస్థానం చైర్మన్ ఐవి రోహిత్, ఈవో రామచంద్ర మోహన్ ఆదేశాల మేరకు ఏలేశ్వరంలో వేంచేసి యున్న అనంతలక్ష్మి సమేత శ్రీ సత్యనారాయణ స్వామి వారి ఆలయం వద్ద 18 రోజులు సత్యదీక్ష మాలధారణ చేయించినట్లు కృష్ణబాబు తెలిపారు. భక్తులకి ఆలయం వద్ద స్వామివారికి అభిషేకం పూజ అనంతరం అర్చకులు పొన్నూరు సత్యనారాయణ ఆచార్య, నరసింహఆచార్య సత్యస్వామి మాలాధారణ చేశారు. ఈ సందర్బంగా సత్య దీక్ష ప్రచార కర్త నల్లమిల్లి కృష్ణబాబు మాట్లాడుతూ 13 తేదీన అన్నవరంలో స్వామి వారి తెప్పోత్సవం, 15వ తేదీన స్వామివారి గిరిప్రదక్షిణలో సత్య స్వాములు, భక్తులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు. సత్య స్వాములు బూరుగుపూడి, చిన్నఏలూరు, లింగంపర్తి, ప్రత్తిపాడు చుట్టుపక్కల గ్రామాల భక్తులు 82 మంది మాలాధారణ చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బదిరెడ్డి గోపి, పొట్ట సత్యనారాయణ, ఉల్లూరి త్రిమూర్తులు, వట్టూరి అమ్మోజి, పసుపులేటిఅర్జునరావు, సూర్యకుమారి, నామాల శీను, దాడిశెట్టి శేషగిరి తదితర భక్తులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఇరువురికి జరిమానా, పదిమందికి జైలు

**జగ్గంపేట, పెన్ పవర్, నవంబర్ 6:** జగ్గంపేట మరియు గండేపల్లి పోలీస్ స్టేషన్ల పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టినట్లు బుధవారం జగ్గంపేట సీఐ వై ఆర్కే శ్రీనివాస్ తెలిపారు. ఈ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుపడిన మొత్తం 12 మంది పై కేసులు నమోదు చేశారు. వారిని పెద్దాపురం కోర్టులో హాజరు పర్చగా మేజిస్ట్రేట్ జి.కృష్ణ శేషచార్య ఇద్దరు వ్యక్తులకు ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున జరిమానా, ఐదుగురికి రెండు రోజులపాటు జైలు శిక్ష, మరో ఐదుగురికి మూడు రోజుల జైలు శిక్ష విధించినట్లు సీఐ వైఆర్కే తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సీఐ హెచ్చరించారు.

# పవన్ గ్రౌండ్ లోకి ఎంటర్ అయినట్టేనా



**అమరావతి, నవంబర్ 6, పెన్ పవర్:** జనసేన అధినేత పవన్ కల్యాణ్ మళ్లీ ఎన్నికలకు ముందు తరహా రాజకీయాలను ప్రారంభించినట్లే కనపడుతుంది. ఫుల్లు ఎఫెన్స్ లో కనపడుతున్నారు. నిన్నటి వరకూ తన పని ఏదో తాను చూసుకుంటూ పవన్ కల్యాణ్ పెద్దగా బయటకు కనిపించలేదు. ఆయన తనకు కేటాయించిన శాఖలపై ప్రత్యేక దృష్టి పెట్టారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, అటవీశాఖలను ఆయన పూర్తిగా అధ్యయనం చేశారు. అధికారులతో సమీక్షలు, ఉత్తర్వులకే పరిమితమైన పవన్ కల్యాణ్ నేడు గ్రౌండ్ లోకి ఎంటర్ అయ్యారు. వచ్చీ రావడంతోనే ఇటు కూటమి ప్రభుత్వంపైనా, అటు విపక్షంపైనా విరుచుకుపడుతూ వెళ్లడం దేనికి సంకేతం అన్న చర్చ జరుగుతుంది. పిఠాపురం నియోజకవర్గంలో కూటమిలో ఉంటున్న టీడీపీ నేత చేతిలో ఉన్న హోంశాఖపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. హోంశాఖను సరిగా నిర్వహించడంలేదంటూ మండిపడ్డారు. వంగలపూడి అనిత నుంచి తాను హోంశాఖను తీసుకుంటే పరిస్థితులు వేరుగా ఉంటాయని హెచ్చరికలు కూడా జారీ చేశారు. పోలీసు ఉన్నతాధికారుల నుంచి కూటమి పార్టీల నేతల వరకూ పిఠాపురంలో పవన్ కల్యాణ్ ఏకిపారేశారు. నిజానికి పవన్ కల్యాణ్ కు రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్యపై అసంతృప్తి ఉంటే అది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో నేరుగా చెప్పవచ్చు. లేదంటే మంత్రివర్గ సమావేశంలో ప్రస్తావించవచ్చు. కానీ పవన్ అలా చేయలేదు. జనం సమక్షంలో హాట్ కామెంట్స్ చేసి అందరినీ ఆశ్చర్యపరిచారు. అసలు కూటమిలో ఏదో జరుగుతుందన్న అనుమానాలను లేవనెత్తారు.ఇక పిఠాపురం నియోజకవర్గంలో రెండు రోజుల పాటు పర్యటించాల్సి ఉన్నప్పటికీ మరుసటి రోజు పల్నాడు ప్రాంతానికి పవన్ కల్యాణ్ చేరుకున్నారు. అక్కడ వైసీపీ అధినేత వైఎస్ జగన్ కు సంబంధించిన సరస్వతీ పవర్ భూములను సందర్శించారు. రైతులతో ముఖాముఖి మాట్లాడారు. అన్యాక్రాంతమైన భూముల విషయాలను పవన్ ప్రస్తావించారు. పేదల భూములను జగన్ బలవంతంగా సొంతం చేసుకున్నారంటూ మండిపడ్డారు. జగన్ సీఎం అయిన తర్వాత ఈ కంపెనీకి భూముల లీజును యాభై ఏళ్ల పాటు పొడిగించుకున్నారన్నారు. కోడెల శివప్రసాద్ ను ఫర్నిచర్ కోసం వేధించి నాటి ప్రభుత్వం చంపేసిందంటూ పల్నాడు పర్యటనలో వ్యాఖ్యానించారు. భూములు లాక్కున్న వారికి సరస్వతీ పవర్స్ లో ఉద్యోగాలు ఇవ్వాల్సిందేనంటూ రైతుల వద్ద ఆయన డిమాండ్ చేశారు. డిప్యూటీ చీఫ్ మినిస్టర్ గా ఉన్న పవన్ కల్యాణ్ ఇలా ఆవేశంగా మాట్లాడటం.. తన, తరతమ బేధల్లేకుండా మాట్లాడుతుండటం రాజకీయంగా చర్చకు దారితీసింది. అసలు పవన్ కల్యాణ్ మనస్సులో ఏముందన్నది ఎవరికీ అర్థం కావడం లేదు. 2027 నాటికి తాను కీలకంగా మారాలని పవన్ భావిస్తున్నారా? అన్న అనుమానం మాత్రం కూటమి పార్టీల్లోనూ బయలుదేరింది. ఢిల్లీ నుంచి ఏదైనా సిగ్నల్స్ అందాయా? అన్న చర్చకూడా ఏపీ పాలిటిక్స్ లో జరుగుతుంది. పవన్ కల్యాణ్ ఇన్నాళు మౌనంగా ఉండి, చంద్రబాబు నాయుడుపై ప్రశంసలు కురిపించి కొంచెం ఇమేజ్ తగ్గడంతో తిరిగి దానిని పొందేందుకు ప్రయత్నిస్తున్నారా? అన్న అనుమానం కూడా లేకపోలేదు. మొత్తం మీద గత రెండు రోజులుగా పవన్ కల్యాణ్ చేస్తున్న కామెంట్స్, పర్యటిస్తున్న తీరు అనేక అంశాలకు చర్చనీయాంశంగా మారింది.

డిఫెన్స్ లో అనిత

హోంమంత్రి పదవి అంటే నిజంగా కత్తిమీద సాము వంటిది. ఎవరికైనా అంతే. ఆపదవిలో ఉన్నవారికి ఏ పార్టీలో అధికారంలో ఉన్నప్పటికీ పెద్దగా పవర్స్ ఉండవు. హోంమంత్రి అంటే కేవలం విమర్శలు చేయించుకోవడానికే ఆ పదవి చేపట్టాల్సి ఉంటుంది. ముఖ్యమంత్రితో పాటు కీలక నేతలు హోంశాఖను హ్యాండిల్ చేస్తారు. గతంలో వైసీపీ అధికారంలో ఉండగా కూడా ఇద్దరు మహిళ హోంమంత్రులు పనిచేశారు. మేకతోటి సుచరిత కొన్నాళ్ల పాటు హోంమంత్రిగా పనిచేయగా, తానేటి వనిత ఇంకొన్నాళ్లు పనిచేశారు. కానీ ఇద్దరు కేవలం సంతకం చేయడానికి మాత్రమే ఆ సీట్లో కూర్చునే వారు. ముఖ్య నిర్ణయాలన్నీ నాటి సీఎంవో నుంచి వచ్చేవంటారు. నిజానికి వంగలపూడి అనిత హోం మంత్రిగా బాధ్యతలను చేపట్టిన తర్వాత కొంత వరకూ యాక్టివ్ గానే ఉన్నారు. అనితకు పూర్తి స్థాయి అధికారాలు ఉండవని అందరికీ తెలుసు. పవన్ కల్యాణ్ కు కూడా తెలియంది కాదు. ప్రధానమైన పోస్టింగ్ ల విషయంలో హోంమంత్రి ప్రమేయం తక్కువగానే ఉంటుంది. సాంకేతికంగానే ఎవరున్నా పదవిలో ఉంటారు తప్పించి..ఆ శాఖలో ముఖ్యమైన నిర్ణయాలన్నీ ముఖ్యమంత్రి తీసుకుంటుంటారు. రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణ ప్రధానమైనది కనుక ముఖ్యమంత్రి నిరంత పర్యవేక్షణలోనే హోంశాఖ ఉంటుంది. డీజీపీ స్థాయి అధికారులు కూడా ఏదైనా నిర్ణయాన్ని ముఖ్యమంత్రి ఆమోదించిన తర్వాతనే తీసుకుంటారన్నది కాదనలేని వాస్తవం.కానీ విమర్శలకు వచ్చేసరికి హోంమంత్రి బలయిపోతుంటారు. ఇప్పుడు వంగలపూడి అనిత కూడా. నిజానికి గత కొద్దిరోజుల నుంచి ఏపీలో శాంతిభద్రతల సమస్యకు ఎలాంటి ఇబ్బంది లేకున్నా, కొన్ని చోట్ల మహిళలపై అత్యాచారాలు జరిగాయి. పిఠాపురంలోనూ ఒక యువతిపై అత్యాచారం జరిగింది. ఆ కేసులో నిందితుడిపై సరైన చర్యలు తీసుకోలేదన్నది పవన్ కల్యాణ్ ఆగ్రహంగా తెలుస్తోంది. దానికి హోంశాఖను బాధ్యులను చేస్తూ ఆయన మాట్లాడారు. హోంమంత్రి పనితీరును తప్పుపట్టే విధంగా ఆయన వ్యాఖ్యానించారు. కానీ హోం మంత్రి ఏ విషయంలోనూ ఏ నిర్ణయంలోనూ పెద్దగా ప్రమేయం ఉండదన్న విషయం పవన్ కల్యాణ్ కు తెలియంది కాదు. . పవన్ కల్యాణ్ వంగలపూడి అనితపై ఆయన నేరుగా వ్యాఖ్యలు చేశారు. అందువల్ల ఆమెకు వెనువెంటనే పదవీ గండం అనేది ఏమీ ఉండదు. ఎందుకంటే టీడీపీ నుంచి ఆమె గెలిచి చంద్రబాబు ఇచ్చిన పదవి కావడంతో ముఖ్యమంత్రికి అన్ని విషయాలు తెలుసు. వంగలపూడి అనిత తప్పు ఏమీ లేదని కూడా తెలుసు. అందుకే అనిత పదవికి వచ్చిన ఢోకా ఏమీ లేకపోయినా.. ఆమె తనపై విపక్షాలు చేస్తున్న విమర్శలకు మాత్రం సమాధానం చెప్పుకోవాల్సి వస్తుంది. విపక్ష నేతలకు కూడా హోం మంత్రిత్వ శాఖపై పూర్తి స్థాయి అవగాహన ఉన్నప్పటికీ చివరకు ప్రభుత్వంపై బురద జల్లాలంటే ఈ శాఖ ఒక్కటే కనిపిస్తుంది. అందుకే హోంశాఖ ఎంత పవర్ ఫుల్ అయినదో.. అంత చికాకు తెప్పించే శాఖ అని అనితకు ఇప్పుడు అర్థమయి ఉండాలి.

# అతిపెద్ద రైల్వేస్టేషన్ గా అమరావతి




**అమరావతి, నవంబర్ 6,పెన్ పవర్:** అమరావతి రైల్వే లైన్‌కు సంబంధించి మరో అప్‌డేట్ వచ్చింది. 160 కిలోమీటర్ల వేగ పరిమితితో కొత్త అమరావతి రైల్వే లైన్ రూపకల్పన జరుగుతోందని అధికారులు చెబుతున్నారు. అలాగే.. అమరావతి రైల్వే స్టేషన్‌లో కోచింగ్ డిపోల వంటి సౌకర్యాలను కూడా అందుబాటులోకి తీసుకురానున్నారు. మెయింటెనెన్స్ కోసం మొదట్లో.. 2-3 పిట్ లైన్లు నిర్మించే అవకాశం ఉంది. ఈ ప్రాజెక్టుకు సంబంధించి ప్రధాన అంశాలు ఇలా ఉన్నాయి.

1.ఎర్రుపాలెం, అమరావతి నుంచి నంబూరు వరకు 57 కిలోమీటర్ల కొత్త సింగిల్ లైన్ వేయనున్నారు.

2.రూ.2,245 కోట్ల అంచనాతో అమరావతి రైలు ప్రాజెక్టుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. దీన్ని నాలుగేళ్లలో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది.

3.ఈ ప్రాజెక్టులో భాగంగా.. కృష్ణా నదిపై 3.2 కిలోమీటర్ల వంతెన నిర్మించనున్నారు. దాములూరు- వైకుంఠపురం మధ్య వంతెనను నిర్మించనున్నారు.

4.అమరావతి రైల్వే లైన్ ప్రాజెక్టు కోసం భూసేకర ప్రక్రియ ప్రారంభం అయ్యింది. తెలంగాణలోని ఖమ్మం, ఏపీలోని ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల్లో భూసేకరణ చేపట్టాలని దక్షిణ మధ్య రైల్వే నిర్ణయించింది. ఈ కొత్త లైన్ ఖమ్మం జిల్లాలోని ఎర్రుపాలెం వద్ద ప్రారంభమై అమరావతి మీదుగా గుంటూరులోని నంబూరు స్టేషన్ వరకు ఉంటుంది.

5.ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల్లోని కొన్ని గ్రామాల రైతులు భూసేకరణకు బదులుగా ల్యాండ్ పూలింగ్‌కు మొగ్గుచూపుతున్నారు. రైల్వే లైను కోసం అవసరమైన భూమిని ఇచ్చేందుకు ముందుకొచ్చారు. ఈ ప్రాజెక్టు ద్వారా భూములకు ధరలు పెరుగుతాయని ఆశిస్తున్నారు.

6.ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం ఎర్రుపాలెం, కేసిరెడ్డిపల్లె గ్రామాల్లో సుమారు 60 ఎకరాల భూమిని సేకరించాలని రైల్వే అధికారులు నిర్ణయించారు. రైతులు తమ అభ్యంతరాలను 30 రోజుల్లోగా తెలియజేయాలని భూసేకరణ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్‌కు నోటిఫికేషన్ విడుదల చేశారు.

7.ఈ ప్రాజెక్టుకు అవసరమైన దాదాపు 80 శాతం భూమి రాజధాని ప్రాంత అభివృద్ధి అథారిటీ (సీఆర్డీఏ) వద్ద అందుబాటులో ఉంది. అలైన్‌మెంట్‌ను ఖరారు చేసిన తర్వాత రైల్వేకు భూమిని ఇచ్చేందుకు ప్రభుత్వం ఇప్పటికే సుముఖత వ్యక్తం చేసింది. ఎన్టీఆర్ జిల్లాలో కొద్దిపాటి భూమి మాత్రమే అవసరమని, దానిని కూడా భూసేకరణ చట్టం ద్వారా సేకరించనున్నట్లు అధికారులు చెబుతున్నారు.

8.ఈ ప్రాజెక్టును నాలుగేళ్లలో పూర్తి చేయాలని కేంద్రం భావిస్తుండగా.. మూడేళ్లలో పూర్తి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్రాన్ని కోరారు.

9.ప్రతిపాదిత రైల్వే లైన్‌లో ఎర్రుపాలెం - నంబూరు జంక్షన్‌ల మధ్య తొమ్మిది స్టేషన్లు ఉంటాయి. ఎన్టీఆర్ జిల్లాలోని పరిటాల వద్ద మల్టీ మోడల్ కార్గో స్టేషన్‌ను అభివృద్ధి చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. విజయవాడ- హైదరాబాద్ మధ్య ఉన్న రైల్వే లైన్‌లో ఎర్రుపాలెం ఉండగా, కొత్త లైన్ చివరి స్టేషన్ నంబూరు.. విజయవాడ- గుంటూరు మధ్య ఉంది.

10.అమరావతి రైల్వే స్టేషన్‌ను దేశంలోనే అతిపెద్ద రైల్వే స్టేషన్‌గా, మోడల్‌గా అభివృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం రైల్వే మంత్రిత్వ శాఖను కోరింది. అమరావతి స్టేషన్ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం దాదాపు 1,500 ఎకరాల భూమిని ఇచ్చేందుకు సిద్ధంగా ఉంది.

# తెలుగు రాజకీయాల్లోకి నటి కస్తూరి...

**తిరుపతి, నవంబర్ 6, పెన్ పవర్:** తమిళనాడులో అధికార డీఎంకే నేతల టార్చర్ భరించలేకపోతున్నానని, తనకు హైదరాబాద్ అభయం ఇచ్చిందన్నారు. ఇప్పటివరకూ తమిళ రాజకీయాలపై మాట్లాడాను, కానీ ఇప్పుడు చెబుతున్నా.. తెలుగు రాజకీయాల్లోకి ఎంట్రీ ఇస్తానని ప్రకటించారు. తనను ఎంతగానో ఆదరించిన తెలుగు వారికి తనను దూరం చేయాలన్న ప్రయత్నం జరుగుతుందన్నారు. తెలుగు ప్రజలకు తాను రుణపడి ఉంటున్నానని, ఇక్కడి రాజకీయాల్లోకి వచ్చి వారి కోసం పాటుపడతా అన్నారు. తమిళంలో తాను చేసిన వ్యాఖ్యలపై వివరణ అడగకుండా తిట్టారని, తెలుగు ప్రజలు మాత్రం మీరు ఇలా అన్నారా, కామెంట్లు చేశారా వివరణ కోరారని.. దటీజ్ తెలుగు ప్రజలు అన్నారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు తాను అభిమానినని, ఆయన దారిలో నడుస్తానని నటి కస్తూర్తి సంచలన ప్రకటన చేశారు. నేను ఈరోజు ట్రెండింగ్ లో ఉన్నాను, కానీ మంచి విషయంలో కాదంటూ నటి కస్తూరి ఆవేదన వ్యక్తం చేశారు. తమిళంలో తాను చేసిన వ్యాఖ్యల్ని తెలుగులో తప్పుగా అనువాదం చేశారని తన ఇంటివద్ద తెలుగు మీడియాతో అన్నారు. సర్వ సామాజిక సమావేశంలో డీఎంకే చేసే అన్యాయాలు, నేరాలను విమర్శించడం, ఎత్తి చూపడంతో వారు తనపై దుష్ప్రచారం చేశారని కస్తూరి పేర్కొన్నారు. డీఎంకే సిద్ధాంతం తెలుగువాళ్లు తెలుసుకోవాలి. దేవుడు లేడని డీఎంకే నేతలు అంటారు. ముఖ్యంగా హిందూ దేవతలు, దేవుళ్ల లేరు. సనాతన ధర్మాన్ని విశ్వసించేవాళ్ల తెలివి తక్కువ వాళ్లు అని డీఎంకే వాళ్లు భావిస్తారు. బ్రాహ్మణులు అనేవారు స్థానికులు కాదు, పరదేశీయులు అని వాళ్లు దుష్ప్రచారం చేస్తున్నారు. సనాతన ధర్మాన్ని నిర్మూలించాలనేది కూడా డీఎంకే సిద్ధాంతం. ఈ విషయాలను ఎత్తిచూపానన్న కారణంగా నాపై ఎన్నో వదంతులు ప్రచారం చేశారు. తాగుబోతు అన్నారు. ఎవరెవరితోనే అక్రమ సంబంధాలు ఉన్నాయని ప్రచారం చేసినా వాటిని అంతగా పట్టించుకోలేదు.తెలుగు ప్రజలను కస్తూరి కించపరిచిందంటూ తనపై డీఎంకే నేతలు దుష్ప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నేను మాట్లాడిన ఆ వేదిక మీద తెలుగువాళ్లు కూడా ఉన్నారు. నా మెట్టినిల్లు తెలుగు ప్రాంతం. నా పిల్లల రక్తంలో తెలుగుదనం ఉంది. ఎవరు వచ్చినా తెలుగువాళ్లు ప్రేమ చూపిస్తారు. వేరే వాళ్లను అయినా ప్రోత్సహించేతత్వం వారిది. ఒక నేత ఫ్యామిలీని ఉద్దేశించి మాట్లాడా. ఓపెన్ గా దీని గురించి నిజాలు చెప్పినా ఇది మరో రగడ, కేసు అవుతుంది. రాజకీయాల్లో నేను లేకుండా చేయాలన్నది డీఎంకే నేతల ఉద్దేశం. అందుకు నన్ను టార్గెట్ చేసుకుని, నా వ్యాఖ్యల్ని దుష్ప్రచారం చేస్తున్నారు. తిరుమల లడ్డూ కల్తీ వివాదం సమయంలో తెలుగు వారు ఎంతో బాధపడ్డారు. ఈ విషయంపై డీఎంకే వాళ్లు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మీరు రోజూ బీఫ్ కొవ్వు తిన్నారు కదా, బాగుందా, రోజూ అలాగే తినండంటూ డీఎంకే నేతలు తెలుగు వారిని అపహాస్యం చేశారు. కేవలం తెలుగు ప్రాంతం నుంచి తమిళనాడుకు వలస వచ్చిన వారిని ఉద్దేశించి మాట్లాడా. ఎక్కడినుంచి వచ్చినా వారి సొంతమని చెప్పలేకపోతున్నారు. తమిళనాడులో 5 మంది తమిళ మంత్రులు ఉన్నారు. రాష్ట్ర ప్రజలకు ఈ విషయం తెలిసి సమస్య అవుతుందని, డీఎంకే నేతలు నా వ్యాఖ్యల్ని వక్రీకరించారు. తెలుగు వారిపై దుష్ప్రచారం చేసిన బాధ పెట్టిన డీఎంకే నేతలు క్షమాపణ చెప్పాలి. తెలుగు వారి మనోభావాలను దెబ్బతీసిన వ్యక్తులు సారీ చెప్పకపోతే వారి తరఫున నేను క్షమాపణ చెబుతాను’ అన్నారు.తాను తమిళంలో చేసిన కామెంట్లను డీఎంకే నేతలు తెలుగు, ఇంగ్లీష్ లో తప్పుగా అనువాదం చేసి ఏపీ, తెలంగాణలోని తెలుగు వారికి వీడియోలు షేర్ చేస్తున్నారని నటి కస్తూరి తెలిపారు. మొన్నటివరకూ ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై దారుణమైన కామెంట్స్ చేసిన డీఎంకే నేతలు, నేడు ప్రేమ కురిపిస్తూ ఆయనకు ఎందుకు ట్యాగ్ చేస్తున్నారని ఆలోచించాలన్నారు. డీఎంకే నేతలు చేస్తున్న అబద్ధపు ప్రచారాన్ని నమ్మకుండా తెలుగు ప్రజలు తిప్పికొట్టాలని, మీ అమ్మాయిని నమ్మాలన్నారు. తమిళనాడులో అధికారంలో ఉన్న డీఎంకే నేతలు నుంచి తాను నటిగా, మహిళగా, నాయకురాలిగా ప్రతిరోజూ వేధింపులు ఎదుర్కొంటున్నానని సంచలన విషయాలు తెలిపారు

## విజయనగరం బరిలో టీడీపీ నిలిచేనా

**విజయనగరం, నవంబర్ 6 పెన్ పవర్:** విజయనగరం స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నిక నోటిఫికేషన్ వచ్చింది. నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమయింది. వైసీపీ ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజుపై అనర్హతా వేటు వేయడంతో ఈ ఉపఎన్నిక వచ్చింది. తనపై అనర్హతా వేటు వేయడాన్ని రఘురాజు హైకోర్టులో సవాల్ చేశారు. కోర్టులో విచారణ జరగాల్సి ఉన్నప్పటికీ ఎన్నికల సంఘం షెడ్యూల్ ఇచ్చేసింది. ఈ కారణంగా కోర్టు జోక్యం చేసుకునే అవకాశాలు కూడా తక్కువేనని భావిస్తున్నారు. నామినేషన్ల ప్రక్రియ కూడా ప్రారంభమైనందున కొనసాగే అవకాశాలు ఎక్కవగా ఉన్నాయి. విజయనగరం జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ స్థానానికి ఉపఎన్నికకు పదకొండో తేదీ వరకూ నామినేషన్ల గడువు ఉంది. 28వ తేదీన పోలింగ్ జరుగుతుంది. విజయనగరం ఎమ్మెల్సీగా ఉన్న ఇందుకూరి రఘురాజు కుటుంబసభ్యులు ఎన్నికల సమయంలో టీడీపీలో చేరారు. ఆయన చేరలేదు. అయితే టీడీపీ ప్రచారంలో పాల్గొంటున్నారని చెప్పిఆయనపై రాత్రికి రాత్రి అనర్హతా వేటు వేశారు. గతంలో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగినప్పుడు టీడీపీ బాయ్ కాట్ చేసింది. దీంతో సహజంగానే వైసీపీకి పార్టీకి మెజార్టీ ఉంది. విశాఖలో ఉపఎన్నిక జరిగితే బొత్సకు బాధ్యత ఇచ్చారు. ఆయననే అభ్యర్థిగా ఖరారు చేశారు. ఇప్పుడు కూడా ఆయన కుటుంబానికే జగన్ టిక్కెట్ ఆఫర్ చేస్తారని గెలిపించుకోవాల్సిన బాధ్యత ఆయన మీదనే పెడతారు. బొత్స కుటుంబంలోని అభ్యర్థి అయితేనే బలమైన అభ్యర్థిగా ఉంటారన్న అంచనాలు ఉన్నాయి. విజయనగరం స్థానిక సంస్థల్లో మొత్తం ఓటర్లు 753 మంది ఉన్నారు. వీరిలో వైసీపీకి 548 మంది, టీడీపీకి 156, జనసేనకు 13 మంది ఉన్నారు. స్వతంత్రులు 14 మంది ఉండగా ఇండిపెండెంట్లుగా గెలిచిన వారు 22 మంది ఉన్నారు. ఎలా చూసినా వైసీపీకి పూర్తి మెజార్టీ ఉంది. కానీ ఎన్నికల ఫలితాల తర్వాత చాలా మంది టీడీపీలో చేరిపోయారు. బొత్స కూడా అంటీ ముట్టనట్లుగా ఉంటున్నారు. ఆయన మేనల్లుడు మజ్జి శ్రీనివాసే అంతా చూసుకుంటున్నారు. ఉత్తరాంధ్ర ఇంచార్జ్ పదవిని మళ్లీ విజయసాయిరెడ్డికి ఇచ్చారు. ఆయన ఇంకా ఉపఎన్నికపై దృష్టి పెట్టలేదు. మరో వైపు బొత్స సత్యనారాయణ అమెరికా పర్యటనలో ఉన్నారు. ఈ ఉపఎన్నిక కోసం ఆయన తిరిగి వస్తారా లేదా అన్నదానిపై స్పష్టత లేదు. వైసీపీ తరఫున ఎవరు పోటీ చేసినా అది బొత్స కు టుంబం నుంచే ఉంటుందని అంటున్నారు. ఇప్పటికీ వైసీపీ కూడా అభ్యర్థిపై ఎలాంటి కసరత్తులు చేయలేకపోయింది. విజయనగరం జిల్లా కాబట్టి బొత్స మాటే నెగ్గుతుంది. టీడీపీ ఎన్నికల్లో పోటీ చేస్తుందా లేదా అన్నదానిపై ఇంకా స్పష్టత లేదు. విశాఖ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీకి దూరంగా టీడీపీ ఉంది. శాఖ స్థానిక సంస్థల విషయంలో టీడీపీ నేతలు మెజార్టీ ఓటర్లు ఉన్నారని భరోసా ఇవ్వలేకపోవడంతో బొత్సకు వాకోవర్ లభించింది. విజయనగరం జిల్లా నేతలు ఏం చేస్తారన్నదానిపై చర్చ నడుస్తోంది. ఒక వేళ పోటీ పెట్టాలనుకుంటే అనర్హతా వేటు పడిన ఇందుకూరి రఘురాజుకే టీడీపీ చాన్స ఇవ్వాలన్న సూచనలు ఉన్నాయి. గత ఎన్నికల తరవాత వైసీపీ క్యాడర్ టీడీపీ, జనసేనల్లో చేరిపోయారు. రఘురాజు వర్గం ఎన్నికలకు ముందు టీడీపీలో చేరిపోయింది. వైసీపీ, టీడీపీ ఇద్దరూ పోటీ చేస్తే స్థానిక సంస్థల ఎన్నికల్లో రసవత్తరమైన పోటీ జరుగుతుంది. ఎవరైనా వెనక్కి తగ్గితే మాత్రం.. ఏకగ్రీవం అవుతుంది.

## అమరావతిలో లగ్జరీ విల్లాలకు డిమాండ్



**గుంటూరు, నవంబర్ 6, పెన్ పవర్:** ఏపీ రాజధాని అమరావతిలో రియల్ ఎస్టేట్ బూమ్ క్రమంగా పెరుగుతోందని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమరావతిపై ఫోకస్ పెట్టడంతో.. భూముల ధరలు పెరుగుతున్నాయని అంటున్నారు. ఎక్కువ మంది లగ్జరీ విల్లాలపై పెట్టుబడి పెడుతున్నారు.ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో రియల్ ఎస్టేట్‌కు మళ్లీ మంచి రోజులు వచ్చాయనే టాక్ వినిపిస్తోంది. అందుకు కారణం.. అమరావతిలో మళ్లీ పనులు ప్రారంభం కావడమేనని చెబుతున్నారు. గతంలో అమరావతి ప్రాంతంలో భూముల ధరలు పడిపోయాయి. ఎక్కువ రియల్ ఎస్టేట్ వ్యాపారం జరగలేదు. కానీ.. గిడిచిన రెండు నెలలుగా భూ క్రయవిక్రయాలు క్రమంగా పెరుగుతున్నాయి.అమరావతి ప్రాంతంలో భూమి లేని వారు కొత్తగా కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపిస్తున్నారు. కేవలం ఏపీ నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి వ్యాపారులు వచ్చి భూమిని కొనుగోలు చేస్తున్నారు. ముఖ్యంగా విజయవాడ- గుంటూరు మధ్యలో భూములు కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపిస్తున్నారు. అలాగే కృష్ణా నది తీరం వెంట భూముల ధరలు అమాంతం పెరిగాయి. గతంలో ఎకరం రూ.30 లక్షలు ఉంటే.. ఇప్పుడు మూడింతలు పెరిగిందని వ్యాపారులు చెబుతున్నారు.ఇక్కడ భూములు ఉన్నవారు ఇప్పుడు ఎక్కువగా లగ్జరీ విల్లాలపై ఫోకస్ పెడుతున్నారు. లగ్జరీ విల్లాలు నిర్మించి విక్రయించాలని ప్లాన్ చేస్తున్నారు. ఇప్పుడు ఎక్కువమంది లగ్జరీ విల్లాలపై పెట్టుబడి పెట్టడానికి ఆసక్తి చూపిస్తున్నారు. రియల్టర్లతో అగ్రిమెంట్ చేసుకొని.. విల్లాల నిర్మాణానికి ప్లాన్ చేస్తున్నారు. భవిష్యత్తులో వీటికి డిమాండ్ ఎక్కువ ఉంటుందని ఆశిస్తున్నారు.అమరావతికి సమీపంలో ఆకర్షణీయమైన ప్రదేశాలు ఉన్నాయి. అలాగే ప్రభుత్వం కూడా అమరావతిపై ఫుల్ ఫోకస్ పెట్టింది. మౌలిక వసతుల కల్పనపై దృష్టి సారించింది. ఇందుకు సంబంధించిన పనులు ప్రారంభం అయ్యాయి. దీంతో ఆయా పరిసరాల్లో ఇళ్ల ప్లాట్ల ధరలు కూడా పెరిగిపోయాయి. 2024 అసెంబ్లీ ఎన్నికలకు ముందు సెంటున్నర స్థలం రూ.13 లక్షలు చెప్పిన వారు.. ఇప్పుడు రూ.20 లక్షల పైనే చెబుతున్నారు.అమరావతి ప్రాంతంలోని 22 మండలాలు, 87 గ్రామాల మీదుగా ఓఆర్ఆర్ నిర్మాణం కానుందని తెలుస్తోంది. దీంతో ఆయా గ్రామాల్లో భూములకు ధరలు భారీగా పెరిగే అవకాశం ఉంది. ముఖ్యంగా ఎన్టీఆర్, కృష్ణా, ఏలూరు, గుంటూరు, పల్నాడు జిల్లాల్లో భూముల ధరలకు రెక్కలు రానున్నాయి. విజయవాడ చుట్టుపక్కల ఉన్న మైలవరం, గన్నవరం, నూజివీడు, గుడివాడ, మంగళగిరి, తాడికొండ, పొన్నూరు, పెడన, మచిలీపట్నం, దెందులూరు నియోజకవర్గాల్లోని భూముల ధరలు పెరిగే అవకాశం ఉంది. దీంతో ఈ ప్రాంతాల్లోనూ కొనుగోళ్లు ఊపందుకున్నాయి.అమరావతి రైల్వే లైన్‌కు కేంద్ర కేబినెట్ ఇటీవలే ఆమోదం తెలిపింది. కృష్ణా నదిపై 3.2 కి.మీ. మేర రైల్వే వంతెన నిర్మాణం జరగనుంది. రూ.2,245 కోట్లతో 57 కి.మీ. రైల్వేలైన్ నిర్మాణం చేపట్టనున్నారు. ఎర్రుపాలెం నుంచి అమరావతి మీదుగా.. నంబూరు వరకు కొత్త రైల్వే లైన్‌కు ఆమోదం లభించింది. దీని కారణంగా కూడా భూములకు ధరలు పెరిగాయి. ఆర్థికంగా ఇబ్బందిలేని రైతులు కాంప్లెక్స్‌లు నిర్మించేందుకు ప్లాన్ చేసుకుంటున్నారు.ఇవే కాకుండా రాజధానిలో వివిధ కేంద్ర ప్రభుత్వ సంస్థలు, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలను నిర్మించే అవకాశం ఉంది. అటు ప్రైవేట్ సంస్థలు కూడా నిర్మాణాలు చేపట్టే అవకాశం ఉంది. దీంతో రైతుల్లో మళ్లీ ఆశలు చిగురిస్తున్నాయి. గతంలో భూములు కొన్న రియల్ ఎస్టేట్ వ్యాపారులు భూములు చదును చేసి.. మళ్లీ వ్యాపారం మొదలుపెట్టారు.

## ఐసీసీ టెస్ట్ ర్యాంకింగ్స్‌లో విరాట్, రోహిత్‌లకు

# షాక్.. అదరగొట్టిన రిషబ్ పంత్

**టాప్-10లోకి ప్రవేశించి 6వ స్థానంలో నిలిచిన పంత్**

**ఒక స్థానం దిగజారి 4వ ర్యాంకుకు పడిపోయిన యశస్వి జైస్వాల్**

**టాప్-20లోకి దిగజారిన విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ**



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐసీసీ టెస్ట్ బ్యాటింగ్ లేటెస్ట్ ర్యాంకులు విడుదలయ్యాయి. ఇటీవల న్యూజిలాండ్‌తో జరిగిన మూడు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో టీమిండియా వైట్ వాష్‌కి గురైనప్పటికీ.. వ్యక్తిగతంగా అద్భుతంగా రాణించిన యువ ఆటగాడు రిషబ్ పంత్ మరోసారి టాప్-10లోకి ప్రవేశించాడు. ఐదు స్థానాలు ఎగబాకి 6వ ర్యాంకులో నిలిచాడు. ఇక ఈ సిరీస్‌లో ఫర్వాలేదనిపించిన ఓపెనర్ యశస్వి జైస్వాల్ ఒక స్థానాన్ని కోల్పోయి 4వ ర్యాంకులో నిలిచాడు.

ఇంగ్లండ్ స్టార్ బ్యాటర్ జో రూట్, న్యూజిలాండ్ దిగ్గజం కేన్ విలియమ్సన్, ఇంగ్లండ్ బ్యాటర్ హ్యారీ బ్రూక్ వరుసగా తొలి మూడు ర్యాంకుల్లో నిలిచారు. భారత్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌లో అదరగొట్టిన కివీస్ బ్యాటర్ డారిల్ మిచెల్ ఏకంగా 8 స్థానాలు ఎగబాకి 7వ స్థానంలో నిలిచాడు. ఆస్ట్రేలియా బ్యాటర్ ఉస్మాన్ ఖవాజా 8వ స్థానంలో, పాకిస్థాన్ బ్యాటర్ షకీల్ 9వ ర్యాంకులో, ఆస్ట్రేలియా టాప్ ఆర్డర్ బ్యాటర్ మార్నస్ లబూషేన్ 10వ ర్యాంకులో నిలిచారు.

**టాప్-20లోకి దిగజారిన విరాట్, రోహిత్ శర్మ...**

న్యూజిలాండ్-భారత్ మధ్య మూడు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌లో దారుణాతిదారుణంగా విఫలమైన టీమిండియా స్టార్ బ్యాటర్లు విరాట్ కోహ్లీ, కెప్టెన్ రోహిత్ శర్మ ఇద్దరి ర్యాంకింగ్స్ భారీగా దిగజారాయి. కోహ్లీ మొత్తం 8 స్థానాలు కోల్పోయి ప్రస్తుతం 22వ ర్యాంక్‌లో నిలిచాడు. మూడు మ్యాచ్‌ల్లో కలిపి 91 పరుగులు మాత్రమే చేసిన రోహిత్ శర్మ 2 స్థానాలు దిగజారి 26వ స్థానానికి పడిపోయాడు.కాగా ఇటీవల స్వదేశంలో న్యూజిలాండ్‌తో జరిగిన మూడు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో వికెట్ కీపర్-బ్యాటర్ రిషబ్ పంత్ చక్కగా రాణించాడు. 43.60 సగటుతో 261 పరుగులు కొట్టి భారత్ తరపున టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఇందులో మూడు అర్ధ సెంచరీలు ఉన్నాయి. మరోవైపు ఓపెనర్ యశస్వి జైస్వాల్ ఈ సిరీస్‌లో కేవలం 31.66 సగటుతో 190 పరుగులే సాధించినప్పటికీ... ఈ క్యాలెండర్ ఏడాదిలో అద్భుతంగా రాణించిన విషయం తెలిసిందే.

## ఆర్‌సీబీతో నా ప్రయాణం ముగిసిపోలేదు... ఫ్రాంచైజీ రిటెన్షన్స్‌పై మ్యాక్స్‌వెల్ రియాక్షన్

**2021 నుంచి ఆర్‌సీబీకి ప్రాతినిధ్యం వహిస్తున్న మ్యాక్స్‌వెల్**

**ఈ స్టార్ ఆటగాడిని ఈసారి వేలంలోకి వదిలేసిన ఆర్‌సీబీ**

**తనను ఫ్రాంచైజీ అట్టిపెట్టుకోకపోవడంపై స్పందించిన మ్యాక్సీ**



**హైదరాబాద్ పెన్ పవర్:** ఆస్ట్రేలియా స్టార్ ఆల్‌రౌండర్ గ్లెన్ మ్యాక్స్‌వెల్‌కు ఐపీఎల్ ఫ్రాంచైజీ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) తో ప్రత్యేక అనుబంధం ఉంది. 2021 నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ స్టార్ ఆటగాడిని ఈసారి ఆర్‌సీబీ వేలంలోకి వదిలేసింది. ఆర్‌సీబీ యాజమాన్యం నిర్ణయం అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. అయితే, తాజాగా తనను ఆర్‌సీబీ అట్టిపెట్టుకోకపోవడంపై మ్యాక్స్‌వెల్ స్పందించాడు. రిటెన్షన్స్ పట్ల ఫ్రాంచైజీ యాజమాన్యం తనతో మాట్లాడి అన్ని వివరించిందన్నాడు. ఈ సందర్భంగా బెంగళూరుతో తన ప్రయాణం ఇంకా ముగిసిపోలేదని ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు."రిటెన్షన్స్ నేపథ్యంలో కోచ్ ఆండీ ఫ్లవర్, జట్టు డైరెక్టర్ మో బొబాట్ నాతో వీడియో కాల్‌లో మాట్లాడారు. వాళ్లు నన్ను రిటైన్ చేసుకోకపోవడంపై వివరణ ఇచ్చారు. రిటెన్షన్స్‌కు వాళ్లకు కూడా ఓ ప్రాసెస్ ఉంటుంది. అది నేను అది అర్థం చేసుకోగలను. ఆర్సీబీతో నా జర్నీ ముగిసిందని నేను అనుకోవడం లేదు. మళ్లీ ఆ జట్టుతో భాగస్వామ్యం కావడానికి ఇష్టపడతాను. దాదాపు అరగంటపాటు నా గేమ్ గురించి, ఆర్‌సీబీ భవిష్యత్ స్ట్రాటజీ గురించి చర్చించాం. దాని పట్ల నేను చాలా సంతోషంగా ఉన్నా. ఆర్‌సీబీ తరఫున ఆడడాన్ని చాలా ఎంజాయ్ చేశాను" అని ఇటీవల ఓ స్పోర్ట్స్ వెబ్‌సైట్‌తో మాట్లాడుతూ మ్యాక్స్‌వెల్ తెలిపాడు.అయితే, బెంగళూరు ఈసారి రూ. 83 కోట్ల భారీ మొత్తంతో వేలంలోకి వెళ్లనుంది. ఆ ఫ్రాంచైజీకి మూడు ఆర్టీఎమ్ కార్డులు సైతం అందుబాటులో ఉన్నాయి. కాబట్టి మ్యాక్సీతో పాటు తమ పాత ఆటగాళ్లను వేలంలో కొనుగోలు చేసే అవకాశం ఉంది. ఇక ఆర్‌సీబీ మ్యాక్స్‌వెల్‌తో పాటు కెప్టెన్ ఫాఫ్ డుప్లెసిస్, కామెరూన్ గ్రీన్, విల్ జాక్స్ వంటి హిట్టర్లను కూడా వదిలేసిన విషయం తెలిసిందే.

## 13 ఏళ్ల తర్వాత ఐపీఎల్ వేలంలోకి జేమ్స్ అండర్సన్.. సర్ఫరాజ్ ఖాన్ కనీస ధర ఎంతంటే..!



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2025 మెగా వేలం తేదీలను బీసీసీఐ మంగళవారం ప్రకటించింది. సౌదీ అరేబియాలోని జెడ్డాలో నవంబర్ 24, 25 తేదీల్లో రెండు రోజుల పాటు ఈ మెగా వేలం జరగనుంది. ఇక ఈ వేలం కోసం మొత్తం 1,574 మంది ఆటగాళ్లు తమ పేర్లు నమోదు చేసుకున్నారు. ఇందులో 1,165 మంది భారత ఆటగాళ్లు ఉంటే.. 409 మంది విదేశీ ప్లేయర్లు ఉన్నారు. అలాగే ఈ జాబితాలో 1,224 మంది అన్‌క్యాప్డ్ ప్లేయర్లు, 320 క్యాప్డ్ ప్లేయర్లు, మరో 30 మంది అసోసియేట్ దేశాల క్రికెటర్లు ఉన్నారు. 1,574 మంది ఆటగాళ్లతో కూడిన సుదీర్ఘ జాబితాలో రాజస్థాన్ రాయల్స్ మాజీ కెప్టెన్ బెన్ స్టోక్స్ తన పేరు నమోదు చేసుకోలేదు. ఇక ఢిల్లీ క్యాపిటల్స్, లక్నో సూపర్ జెయింట్స్, కోల్‌కతా నైట్ రైడర్స్ కెప్టెన్లుగా విడుదలైన రిషబ్ పంత్, కేఎల్ రాహుల్, శ్రేయాస్ అయ్యర్ రూ. 2 కోట్ల కనీస ధరతో జాబితాలో ఉన్నట్లు ఈఎస్‌పీఎన్ క్రిక్‌ఇన్ఫో నివేదిక పేర్కొంది.

**రూ. 2 కోట్ల కనీస ధర కలిగిన ఇతర భారత ఆటగాళ్లు**

రవిచంద్రన్ అశ్విన్, యుజ్వేంద్ర చాహల్, ఖలీల్ అహ్మద్, దీపక్ చాహర్, వెంకటేశ్ అయ్యర్, అవేశ్ ఖాన్, ఇషాన్ కిషన్, ముఖేష్ కుమార్, భువనేశ్వర్ కుమార్, ప్రసిద్ధ్ కృష్ణ, టి నటరాజన్, దేవదత్ పడిక్కల్, కృనాల్ పాండ్యా, హర్షల్ పటేల్, అర్ష్‌దీప్ సింగ్, వాషింగ్టన్ సుందర్, శార్దూల్ ఠాకూర్, మహమ్మద్ సిరాజ్, ఉమేశ్ యాదవ్.

**సర్ఫరాజ్ ఖాన్ కనీస ధర రూ.75 లక్షలు**

ఇక టీమిండియా యువ ఆటగాళ్లు పృథ్వీ షా, సర్ఫరాజ్ ఖాన్ కనీస ధర రూ.75 లక్షలు మాత్రమే. ఇటీవల ముంబయి రంజీ జట్టులోంచి ఉద్వాసనకు గురైన పృథ్వీ షా గత సీజన్ వరకు ఢిల్లీ క్యాపిటల్స్‌కు ప్రాతినిధ్యం వహించాడు. సర్ఫరాజ్ ఖాన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) తరఫున ఆడాడు.

మరోవైపు 2024లో కోల్‌కతా నైట్ రైడర్స్ రికార్డు ధర రూ. 24.50 కోట్లకు కొనుగోలు చేసిన ఆసీస్ స్టార్ పేసర్ మిచెల్ స్టార్క్ కనీస ధర రూ.2 కోట్లు.

**అనూహ్యంగా ఐపీఎల్ వేలంలోకి జేమ్స్ అండర్సన్**

ఇంగ్లండ్ సీనియర్ పేసర్ జేమ్స్ అండర్సన్ అనూహ్యంగా మెగా వేలంలో తన పేరును నమోదు చేసుకున్నాడు. రూ.1.25 కోట్ల బేస్ ప్రైస్‌తో తన పేరును రిజిస్టర్ చేసుకున్నాడు. ఇటీవలే అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన ఈ 42 ఏళ్ల ఆటగాడు చివరిసారి 2011, 2012లో వేలంలో పాల్గొనగా ఎవరూ కొనుగోలు చేయలేదు. దాంతో ఆ తర్వాత అండర్సన్ ఐపీఎల్ వైపు తొంగిచూడలేదు. ఇప్పుడు 13 ఏళ్ల తర్వాత ఐపీఎల్‌లోకి అడుగుపెట్టాలని చూడటం ఆసక్తికరంగా మారింది.

# క్లోజప్ లో లెజెండ్ బ్యూటీ అందాలు చూపు తిప్పుకోనివ్వడం లేదు

రెయిన్ బో అనే తెలుగు సినిమా తో హీరోయిన్ గా పరిచయం అయిన ముద్దుగుమ్మ సోనాల్ చౌహాన్. ఈ అమ్మడు తెలుగు లో బాలకృష్ణకు జోడీగా లెజెండ్ చిత్రంలో నటించి సూపర్ హిట్ ను దక్కించుకుంది. ఆ తర్వాత కూడా పలు తెలుగు సినిమాల్లో నటించి సక్సెస్ లను దక్కించుకుంది. కానీ అదృష్టం కలిసి రాకపోవడంతో స్టార్ స్టేటస్ దక్కలేదు. హీరోయిన్ గా సోనాల్ చౌహాన్ పదిహేను సంవత్సరాలుగా కొనసాగుతూనే ఉంది. సాధారణంగా ఇన్నాళ్లు కెరీర్ లో స్టార్ హీరోయిన్స్ మాత్రమే కొనసాగగలరు. కానీ ఈ అమ్మడు అందాల ఆరబోత తో పాటు వచ్చిన ప్రతి ఒక్క ఆఫర్ ను చేసుకుంటూ ఉండటం వల్ల కెరీర్ కంటిన్యూ అవుతోంది. రెగ్యులర్ గా సోషల్ మీడియా లో ఈ అమ్మడి యొక్క అందాల ఆరబోత ఫోటో షూట్స్ వైరల్ అవుతూనే ఉంటాయి. తాజాగా థైస్ ను ఎక్స్ పోజ్ చేస్తూ క్లీ వేజ్ షో చేసిన ఫోటో షూట్ ను షేర్ చేయడం జరిగింది. క్లోజప్ లో సోనాల్ చౌహాన్ యొక్క అందాలను చూస్తూ ఉంటే చూపు తిప్పుకోవడం కూడా సాధ్యం అవ్వడం లేదు అంటూ కామెంట్స్ వస్తున్నాయి. వయసు పెరిగిన కొద్ది మరింత అందంగా కనిపిస్తున్న ఈ అమ్మడి యొక్క అందాల ఆరబోత ఫోటో షూట్ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఇదే రేంజ్ లో అందాల ఆరబోత చేస్తే ముందు ముందు మళ్లీ హీరోయిన్ గా బిజీ అయ్యే అవకాశాలు ఉన్నాయని కామెంట్స్ వస్తున్నాయి.



**శ్రియ శరణ్ అద్భుతమైన లుక్స్**



## సినిమాతో ప్రేమ.. షూటింగ్స్ తో డేటింగ్..

# బేబమ్మ సూపరమ్మా..?

ఉప్పెన బేబమ్మ ఈ మధ్య కాస్త డల్ అయినట్టు కనిపిస్తుంది. ఒక్క సినిమాతో ఓవర్ నైట్ స్టార్ గా ఎద్గిన అమ్మడు వరుస ఛాన్స్ లు అందుకున్నా కథల ఎంపిక లోపం వల్ల సినిమాలు ఫెయిల్ అవుతూ వచ్చాయి. నిజాన్ని త్వరగానే గుర్తించిన అమ్మడు ఇప్పుడు స్టోరీ సెలక్షన్ మీద ఎక్కువ ఫోకస్ చేస్తుంది. రీసెంట్ గా నాగ చైతన్య కస్టడీ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన కృతి శెట్టి ఆ సినిమాతో హిట్ కొడుతుందని అనుకుంటే అది కాస్త యావరేజ్ గా నిలిచింది. ఇక ఈ సినిమా ప్రమోషన్స్ టైం లో లవ్ డేటింగ్ లాంటి విషయాల మీద ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేసింది అమ్మడు. ప్రేమ స్వచ్ఛమైనది కానీ తను ఇప్పటివరకు అమ్మా నాన్న ప్రేమని తప్ప మరే ప్రేమ చూడలేదని అంటుంది. తనకు కాలేజ్ డేస్ లో బోలెడన్ని లవ్ లెటర్స్ వచ్చాయని కాని తనకు మాత్రం ఎలాంటి ఫీలింగ్ కలగలేదని అంటుంది. ప్రస్తుతం కృతి శెట్టి ఎవరినైనా ప్రేమిస్తుందా అన్న ప్రశ్న అడిగితే నేను అమ్మానాన్నలను ప్రేమిస్తున్నా అంటూ తెలివైన ఆన్సర్ ఇస్తుంది. అంతేకాదు సినిమాలతో ప్రేమ.. షూటింగ్స్ తో డేటింగ్ అంటూ కామెడీ చేస్తుంది. ప్రస్తుతానికి సినిమాలే తనకు ఇంపార్టెంట్ అని మిగతా విషయాన్ని తర్వాత అంటుంది. బేబమ్మ గా తెలుగు ప్రేక్షకులను అలరించిన కృతి శెట్టి వరుస సినిమాలు చేస్తున్నా కమర్షియల్ హిట్లు మాత్రం కొట్టట్లేదు. అందుకే ఇప్పుడు వచ్చిన ప్రతి ఛాన్స్ చేయకుండా కేవలం సెలెక్టెడ్ సినిమాలనే చేస్తూ వస్తుంది.

నాగ చైతన్య కస్టడీ కూడా వచ్చేసింది. ఇక నెక్స్ట్ అమ్మడు శర్వానంద్ సినిమాపై హోప్స్ పెట్టుకుంది.



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com